ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

24-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 205, పేజీలు : 16 వెల : 6.50


ఢిల్లీ ఎయిమ్స్ ఉద్యోగులపై మనీలాండరింగ్ కేసు 5లో

సకాలంలో నిర్ణయాలు తీసుకోని ప్రభుత్వం: గడ్కరీ

# రాష్ట్ర వృద్ధిరేటు అత్యధికం

## 21-22లో స్థూలవృద్ధిరేటు 11.43%

## స్పందన కార్యక్రమాలపై సిఎం జగన్ సమీక్ష

## ఉపాధిహామీ పనుల సగటు వేతనం రూ.240 ఉండేలా చర్యలు

## 25న నేతన్న నేస్తం అమలు

## సెప్టెంబర్ 22న వైఎస్సార్ చేయూత



**విజయవాడ,ఆగస్టు23ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో ఏపీ స్థూల వృద్ధి రేటు అత్యధికంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇది ఎంతగానో సంతోషించదగిన విషయంగా సీఎం జగన్ అభివర్ణించారు.2021-22లో ఏపీ స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు 11.43శాతంగా నిలిచిందన్నారు.ఇది దేశ వృద్ధిరేటు కంటే అధికంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పారదర్శక విధానాలే ఈ వృద్ధికి కారణమన్నారు. అక్టోబరు 2నాటికి సుమారు రెండు వేలగ్రామాల్లో జగనన్న భూహక్కు,భూరక్షణ సర్వే పూర్తి కావాలన్నారు.ఆ తరువాత ప్రతి ప్రతి నెలల్లో వేయి గ్రామాల్లో సర్వే పూర్తి చేసి పత్రాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అక్టోబరు నెలాఖరు నాటికి రైతు భరోసా కేంద్రాలు,విలేజి హెల్త్ క్లినిక్స్‌ను పూర్తి చేయాలన్నారు.తన వ్యక్తిగత కార్యాలయం నుంచి మంగళవారం సీఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రంలోని అన్ని జల్లాల కలెక్టరులు,ఎస్పీలు,ఇతర ఉన్నతాధికారులతో వర్చువల్ విధానంలో స్పందన కార్యక్రమాలు,దాఖలైన అర్జీలపై సమీక్షను నిర్వహిం చారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ఒక క్యాలెండరును ప్రకటించి అమలు చేస్తుందన్నారు.ఈ నెల 22న నేతన్న నేస్తం కార్యక్రమాన్ని, సెప్టెంబరు 22న వైఎస్సార్ చేయూత నిధుల జమ చేస్తామన్నారు,రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు నడుమ స్పందన కార్యక్రమం వారధిగా ప్రభుత్వం రూపొందించింది. గ్రామ,వార్డు సచివాలయాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం అయిదుగంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్పందన కార్యక్రమం కచ్చితంగా నిర్వహించాలన్నారు.ప్రతి సోమవారం జిల్లా ,డివిజన్, సబ్‌డివిజన్, మండల స్థాయిలో కచ్చితంగా స్పందన జరగాలన్నారు. సంబంధిత అధికారులంతా మ్యాండెంట్‌గా భావించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.ప్రతి బుధవారం స్పందన వినతులపై తప్పనిసరిగా సమీక్ష చేయాలన్నారు. అదే సమయంలో ఎస్‌డిజి లక్ష్యాలపై సమీక్షను నిర్వహించాలన్నారు.ఇందుకు ఆయా సమస్య పరిష్కారం ప్రయోజనాల కల్పన కోసం నిర్దిష్ట వ్యవధి తీసుకుంటుంది,ఈ కార్యక్రమాన్ని సీఎం జగన్మోహనరెడ్డి నేరుగా తన కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖలతో సీఎం జగన్మోహనరెడ్డి ఇంటరాక్ట్ అవుతారు.రాష్ట్రంలో యుద్ధప్రతిపాదికన గ్రామ సచివాలయాల నిర్మాణాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.మే నాటికి ఈ నిర్మాణాలను పూర్తయి భవనాలు అందుబాటులోకి రావాల న్నారు.పేదలకు ఇంకా అందచేయకుండా మిగిలిన ఇళ్ళపట్టాల పంపిణీని పూర్తి చేయాలన్నారు.తొలిదశలో 15.60లక్షల ఇళ్ళను నిర్మించబోతున్నట్లు స్పష్టం చేసారు. ఆయా స్పందన కార్యక్రమాలో దాఖలైన అర్జీలు,వాటి పరిష్కారం. అభివృద్ధి పథకాలు, కొవిడ్ వ్యాప్తి నివారణ, నియంత్రణ, ఉపాధి హామీ అమలు, రైతు భరోసా కేంద్రాలు, మల్టీ పర్పస్ కేంద్రాలు, వైద్యకళాశాలలు, వైఎస్సాఆర్ చేయూత, ఆసరా ≫2

# సిసోడియాపై ఇడి కేసు



## ఢిల్లీ ఎక్సైజ్ అవినీతి కేసులో బిగిస్తున్న ఉచ్చు

## మిగిలిన 14మందిపైనా కేసులు నమోదు

## సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో అవకతవకలు చోటుచేసుకున్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కూడా మనీలాండరింగ్ కేసులు నమోదు చేసింది. డిప్యూటి ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఇతరులుపై కేసు నమోదు చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇడి మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. అలాగే ఇందుకు ఆధా రాలుగా సిబిఐ ఎఫ్ఐఆర్‌ను పరిగణనలోనికి తీసుకుని సిసోడియా మరో 14 మందిపై కేసు నమోదుచేసింది. గతవారంలోనే అంటే ఈనెల 19వ తేదీ సిబిఐ ఢిల్లీ సిసోడియా నివాసం, ఢిల్లీ ఎక్సైజ్ కమిషనర్ అరవ గోపీకృష్ణ ఇతరులపై 19చోట్ల దాడులు, సోదాలు నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో ఈ తనిఖీలు నిర్వహించింది. ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ప్రభుత్వంలో అనేక శాఖలునిర్వహించిన సిసోడియా విద్యాశాఖతోపాటే ఎక్సైజ్ శాఖను కూడా నిర్వహించారు. ఎక్సైజ్ కొత్తపాలసీ రూపకల్పనలో లోపాలు, అవకతవకలు ఉన్నట్లు రుజువయితే వాటిపైనా ఇడి అధికారులు దర్యాప్తు చేస్తారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా గత నెలలోనే ఈ పాలసీపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించారు. అంతేకాకుండా 11 మంది ఎక్సైజ్‌సిబ్బందినిసైతం సస్పెండ్ చేసారు. అలాగే కేంద్రం కూడా కమిషనర్ ఆరవ గోపీకృష్ణను కూడా సస్పెండ్ చేసింది. మనీష్ సిసోడియా కూడా గవర్నర్‌చెపుతున్న లోపాలపై సిబిఐ దర్యాప్తుచేయాలని డిమాండ్‌చేసారు. ఇడి తన దర్యాప్తులో వ్యక్తులు, కంపెనీల ప్రమేయంపై ఆరాతీస్తుంది. ఈ కుట్రలోభాగంగా అందిన సొమ్ములు, నగదు పిఎంఎల్ఎ కిందకు వస్తాయని, ఈ సొమ్ముద్వారానే అక్రమంగాను, లేదా బినామీ ఆస్తులు కూడబెట్టారా అన్న అంశంపై దర్యాప్తు చేస్తుంది. అంతేకాకుండా ఇడికి ఆస్తులు జప్తుచేయడం, వ్యక్తులను ప్రశ్నించడం, అరెస్టుచేసి ప్రాసిక్యూట్ చేసే అధికారాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నివేదిక ప్రకారం ఎక్సైజ్‌పాలసీలో ప్రాథమిక ఉల్లంఘనలున్నాయి. మద్యంలైసెన్సులకు సంబంధించి అనుచిత లబ్ధిని చేకూర్చారని తెలుస్తోంది. టెండర్లు కేటాయించిన తర్వాతకూడా కొన్ని అనుచిత లబ్ధిని లైసెన్సీలకు అందించారన్నది సమాచారం. ఎక్సైజ్ శాఖ 144.36 కోట్లరూపాయలు ఈ లైసెన్సుదారులకు రద్దుచేసింది. టెండర్‌లైసెన్స్ ఫీజురూపంలో కొవిడ్19 కారణంగా లైసెన్సుఫీజులను రద్దుచేసింది. అంతేకాకుండా 30 కోట్లమేర దాఖలయిన ధరావతు సొమ్మును కూడా రీఫండ్‌చేసింది. ఎయిర్‌పోర్టుజోన్‌లో ఇచ్చిన లైసెన్సుఅతితక్కువ మొత్తానికి దాఖలయినా ఎయిర్‌పోర్టు అధికారులనుంచి ఎన్ఒసి రాకపోవడంతో రీఫండ్‌చేసింది. ఢిల్లీలోని 32 జోటన్లకుగాను ప్రైవేటు బిడ్డర్లు 849 చోట్ల లైసెన్సులు పొందారు. ఈ పాలసీ అమలులో అనేక అవకతవకలు అవినీతిచోటు చేసుకున్నదని లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదులు అందడంతో అటు సిబిఐ ఇటు ఇడి ముమ్మర దర్యాప్తును ప్రారంభించాయి.

# డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పరిమిత సంఖ్యలో ఉపాధ్యాయుల పోస్టు భర్తీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎం జగన్ అనుమతితో రాష్ట్రపాఠశాల విద్యాశాఖ లిమిటెడ్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ జీవోను అనుసరించి 502 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తారు.జిల్లా,మండల పరిషత్ పాఠశాలల్లో 199 పోస్టులు, మోడల్ స్కూళ్ళలో 207 పోస్టులు, మున్సిపల్ స్కూళ్ళలో 15 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో 81 పోస్టులు ఈ పరిమితి డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తారు. నేటి నుంచే ఈ డీఎస్సీకి ఫీజు చెల్లింపులు ప్రారంభమవుతాయి.ఇవి వచ్చే నెల 17 వరకు కొనసాగుతుంది.ఆ తరువాత ఈ నెల 25 నుంచి సెప్టెంబరు 18 వరకు దరఖాస్తుల కు అనుమతి ఉంది. అక్టోబరు 23న రాత పరీక్ష నిర్వహిస్తారు. నవంబరు 4న పాఠశాల విద్యాశాఖ ఫలితాలు వెల్లడిస్తుంది. ఈ డీఎస్సీలో టెట్ అభ్యర్దులకు 20శాతం వెయిటేజీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# ఫీనిక్స్ 'రియల్' ఆఫీసుల్లో ఐటి సోదాలు

## 30 పైగా ఐటీ బృందాలు ఏకకాలంలో దాడులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు23:** హైదరాబాద్‌లోని ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ గ్రూపు సంస్థ కార్యాలయాలపై ఆదాయ పన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. ఆదాయపు పన్ను చెల్లింపుల్లో తేడా ఉందన్న ఆరోపణలపై జూబ్లీహిల్స్ రోడ్ నెం.45లోని సంస్థ ప్రధాన కార్యాలయాల్లో సోదాలు చేపట్టారు. మాదాపూర్‌లోని ఫీనిక్స్ ఐటీ సెజ్‌లోనూ,మూసాపేటలోనూ సోదాలు కొనసాగాయి. దీంతో పాటు నగరంలోని గ్రూపు కార్యాలయాలు,డైరెక్టర్ ఇళ్లలోనూ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ముంబాయికి చెందిన ఐటీ అధికారులు 30కి పైగా బృందాలుగా ఏర్పడి సోదాల్లో పాల్గొన్నట్లు సమాచారం. దాదాపు 20 చోట్ల సోదాలు చేసిట్లు సమాచారం. సంస్థ ఆదాయం,పన్ను చెల్లింపుల్లో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. కాగా,ఫీనిక్స్ సంస్థ హైదరాబాద్ కేంద్రంగా వెంచర్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. హైదరాబాద్‌లో పలు చోట్ల ఏకకాలంలో ఐటీ అధికారులు సోదాలు చేశారు. దాదాపుగా రూ.150కోట్లు అక్కౌంట్స్‌లో తేడా వచ్చినట్లు సమాచారం.



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

# 'ఆంధ్రకేసరి'భావి తరాలకు స్ఫూర్తి

## ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు23, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి ఆయనకు నివాళులర్పించారు. తన కార్యాలయ ఆవరణలో ఆంధ్రకేసరి చిత్రపటానికి సీఎం జగన్మోహనరెడ్డి పూలమాల వేసారు. పూలలను చల్లిఘన నివాళిని సమర్పించారు. ప్రకాశంపంతులు భావితరాలకు స్ఫూర్తి అని కొనియాడారు. చిత్తశుద్ధి, విశ్వాసం, శౌర్యం, ధైర్యం, వారసత్వం టంగుటూరి స్వంతం అని ప్రశం సించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలు చేసారని, తరతరాలకు ఆయన స్ఫూర్తిదాయకమన్నారు,టంగుటూరి ప్రకాశం ఆశించిన రీతిలోనే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగులు వేస్తుందన్నారు.విద్యా,వైద్యరంగాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.వ్యవస్థీకృతంగా అనేకమార్పులు తీసుకుని రావడంతో ≫2

# రాజధాని పిటిషన్లపై త్రిసభ్య ధర్మాసనం విచారణ

## తదుపరి విచారణ అక్టోబరు 17కు వాయిదా

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని కేసులపై దాఖలైన పిటిషన్లుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు త్రి సభ్య ధర్మాసనం మంగళవారం విచారణ నిర్వహించింది.ఈ సందర్బంగా హైకోర్టు పిటిషన్‌దారులను ఉద్దేశించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. రాజధానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం స్టేటస్ రిపోర్టును కోర్టుకు దాఖలు చేసింది.ం ాజధానిలో ఎటువంటి పనులు చేపట్టలేదని,పురోగతి కూడా లేదని న్యాయవాదులు రైతుల తరపున అభ్యంతరం వ్యక్తం చేసారు.సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పీ వేశారా? అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు తీర్పులో రైతుల పరిహారానికి సంబంధించి తిరస్కరించినట్లు తెలిపింది. దానిపై మాత్రమే ఎస్ఎల్‌పీ వేశామన్నారు.హైకోర్టు తీర్పును మాత్రం వ్యతిరేకించలేదని న్యాయవాది మురళీధర్ తెలిపారు.ప్రభుత్వం నుంచి ఎస్ఎల్‌పీ వేశారా?అని అడ్వకేట్ జనరల్‌ను త్రిసభ్య ధర్మాసనం ప్రశ్నించింది. తీర్పును సమీక్షించాలని రివ్యూ పిటిషన్ హైకోర్టులో వేయబోతున్నామని ఏజీ తెలిపారు. సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పీ పెండింగ్‌లో ఉన్న సమయంల హైకోర్టు విచారణ సబబా? అని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.హైకోర్టు తీర్పులో తాము కోరిన అంశాలు తిరస్కరించడంతో వాటిపై మాత్రమే సుప్రీం కోర్టు వెళ్ళామని రైతుల తరపు న్యాయవాది మురళీధర్ కోర్టుకు తెలిపారు.ప్రభుత్వం సకాలంలో తీర్పును అమలు చేయకపోవడంతోనే,హైకోర్టులోనే కోర్టు ధిక్కార పిటిషన్‌కుడా వేశామన్నారు. అయితే ప్రభుత్వం స్టేటస్ రిపోర్టు ఇచ్చిందని,ఆ నివేదికపై కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. రాజధాని కేసులపై తిరిగి విచా




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (MT Petrol- V & V+ variants only). ^Gold coin offer up to ₹5000 is Applicable on select Models/ variants of S.Presso and value of coin may vary depending on variant. Gold coin offer is valid on Invoicing till 31st August 2022. ***Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. ^^Up to 100% on-road funding is provided by select financiers only. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. (CMVR is an Acronym for Central Motor Vehicles rules, 1989). Mileage Mentioned is for VXI(O) AGS & VXI+(O) AGS. *For details on functioning of safety features, including airbags, kindly refer to the owner's manual. Creative Visualization. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st August 2022.



మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

# ఎస్సీ కార్పొరేషన్ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

## అధికారులకు మంత్రి మేరుగు నాగార్జున ఆదేశం

**సచివాలయం ఆగస్టు23 ప్రభాతవార్త:** ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించిన భూముల పరిరక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పోరేషన్ భూములను సర్వే చేయించి వాటికి కంచెలు వేయించాలని కూడా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన ఎస్సీ కార్పోరేషన్ అధికారుల సమావేశంలో మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించిన భూములు ఉన్నాయని చెప్పారు. ఈ పథకంలో భాగంగానే ఎస్సీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఇన్‌కం జనరేషన్ కార్యక్రమాలను చేపడతామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగానే పలు వృత్తి విద్యలలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలిస్తామన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించి 17 ఎకరాల భూములు ఖాళీగా ఉన్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ఎస్సీ కార్పోరేషన్ భూములు ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా వాటిని సర్వే చేసి సరిహద్దులు గుర్తించి, కంచె వేయడంతో పాటు అవి ఎస్సీ కార్పోరేషన్ భూములనే విషయాన్ని తెలియజేసే విధంగా వాటిలో బోర్డులను కూడా ఏర్పాటు చేయాలన్నారు.

గతంలో కోళ్ల పెంపకం కోసం లబ్ధిదారులకు లీజు కింద ఇచ్చిన భూములను వినియోగంలోకి తీసుకురావడానికి ఉన్న అవకావశాలను పరిశీలిస్తున్నామన్నారు.

# మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పోస్టుల భర్తీకి హైకోర్టు తాత్కాలిక బ్రేక్

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్సు పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ హైకోర్టు తాత్కాలికంగా రద్దు చేసింది.1681 మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్సు పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అయితే నోటిపికేషన్‌ను అనుసరించి ఆయుర్వేదంలో పట్టభద్రత సాధించిన వారిని ఈ పోస్టుల్లో తీసుకునే అవకాశం ఏపీ ప్రభుత్వం కల్పించలేదు.దీంతో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య విధానం, ఆయుష్మాన్ భారత్ గైడ్‌లైన్స్ ప్రకారం ఆయుర్వేదిక్ పట్టభద్రులను పక్కన పెట్టడం సరికాదంటూ ప్రకాశం జిల్లాకు చెందిన డాక్టర్ శివకృష్ణ పిటిషన్ దాఖలు చేసారు.కేంద్ర ప్రభుత్వ రూల్స్‌కు విరుద్ధంగా పోస్టుల భర్తీ ప్రారంభించడం చట్టవిరుద్ధమని పిటిషనర్ తరుపు న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు.

ఆయన వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. ఉద్యోగ నియామక ప్రక్రియను తాత్కాలికంగా కోర్టు సస్పెండ్ చేసింది.కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# రాష్ట్ర వృద్ధిరేటు అత్యధికం

≫ప్రగతి, పంటల కొనుగోళ్ళు.జగన్న విద్యాకానుక, దీవెన,వసతి దీవెన, వాలంటీర్లకు సత్కారం. వైఎస్సార్ రైతులకు సున్నా వడ్డీరుణాలు, స్వయం సహాయక సంఘాలు జీరోవడ్డీ తదితరంశాలపై అధికారులు యుద్ధప్రాతిపదిక స్పందించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే స్పందన కార్యక్రమాల్లో స్వీకరించే ప్రతి అర్జీ నిర్దిష్ట వ్యవధిలో పరిష్కారం కావాలన్నారు.పరిష్కరించడానికి అవకాశం ఉన్న ప్రతి అర్జీ పదే,పదే స్పందన కార్యక్రమంలో తిరిగి దాఖలైందంటే అందుకు అధికారులు బాధ్యత వహించాలన్నారు.కచ్చితంగా ప్రతిరోజు గ్రామ సచివాలయాల్లో స్పందన కార్యక్రమం జరగాలన్నారు. ప్రతి సమస్య పరిష్కారం కావాలన్నారు.రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు.ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేయాలన్నారు.గ్రామీణ వికాసానికి రైతు భరోసా కేంద్రాలు పట్టుగొమ్మలు కావాలన్నారు. వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణం నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు.గ్రామీణ వైద్యసేవల్లో ఈ క్లినిక్కులు కీలకం కానున్నాయన్నారు.రైతు భరోసా కేంద్రాలు,మల్టీపర్పస్ సెంటర్ల్లలుపై జిల్లా కలెక్టర్లు, వ్యవసాయాధికారులు దృష్టిని కేంద్రీకరించాలన్నారు.అమూల్ సంస్థతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు.పాలరైతులకు మంచి ధర వచ్చేలా కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఇప్పటికే జగనన్న పాలవెల్లువ ద్వారా అమూల్ విక్రయదారులకు భారీగా డబ్బు చెల్లిస్తోందన్నారు. ఈ పథకంగ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.బీఎంసీ,ఏంఎసీల నిర్మాణాలపైనా దృష్టి పెట్టా లన్నారు.వాటి నిర్మాణాన్ని ప్రారంభించి ఆగస్టు కల్లా పూర్తి చేయా లన్నారు.ఉపాధిహామీ కింద మొదలు పెట్టిన సీసీ రోడ్లు,డ్రైన్స్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు.అక్కడక్కడా మిగిలిపోయిన ఇళ్ళపట్టాల పంపిణీ పూర్తి చేయాలన్నారు.అదే విధంగా కొత్తగా దరఖాస్తు పెట్టు కున్న వారికి 90 రోజుల్లోగా పట్టాలు ఇవ్వాలన్నారు.కచ్చితంగా నిర్ణీత సమయంలోగా అర్హులైన వారికి ఇంటి స్థలం పట్టా అందాలన్నారు.ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి సన్నాహక పనులను ముమ్మరం చేయాలన్నారు.లే అవుట్లో నీళ్ళు, కరెంటును వెంటనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు చర్యలు తీసుకోవాలన్నారు. నాడు,నేడు రెండవ విడుత పనులు వేగవంతంగా ఉండాలన్నారు.నూతన విద్యాసంవత్సరం ఆరంభం నాటికి .వైఎస్సార్ ప్రీప్రైమరీ స్కూల్స్ కింద అంగన్‌వాడీల్లో అమలు చేస్తున్న నాడు,నేడు పనులు వేగవంతంగా జరగాలన్నారు.ఆరు ఏళ్ళలోపు వయస్సులో 80శాతం వరకు మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు.అందకనే ఈ వయస్సులో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం ప్రీమైరీ స్కూల్స్‌పై పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను గమనించి నాడు,నేడు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మల్టీపర్పస్ సెంటర్ల కోసం 50 సెంట్లు నుంచి ఎకరం స్థలం వరకు కావాలన్నారు.వీలైనంత త్వరగా భూములను గుర్తించి సంబంధిత శాఖకు అప్పగించాలన్నారు. గిడ్డంగులు,శీతలగిడ్డంగులు,డ్రైయింగ్ ప్లాట్ ఫారాల వంటి సదుపాయాలు గ్రామాల స్థాయి వరకు రావాలన్నారు. రైతులకు మంచి ధరలు రావాలంటే,ఈ సదుపాయాలు రావాలన్నారు. రెండోస్థాయిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 10-15 ఎకరాల భూమిని గుర్తించాలన్నారు.వాటిలో ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ఈభూమిని వినియోగిస్తామనా న్నరు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజీ తీసుకుని వస్తున్నామన్నారు.బోధ నాపత్రితో పాటు నర్సింగ్ కాలేజీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పులివెందుల,పిడుగురాళ్ళ, అమలాపురం, పాలకొల్లు,ఆదోని,మచిలీపట్టణంలో ఆరు చోట్లు నిర్మాణాలు పనులు వేగవంతం కావాలన్నారు,నూతన నిర్మించే మిగిలిన వైద్యకళాశాలల పనులు మొదలు పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూములు సేకరించాలన్నారు.

రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. మనబడి.,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యారు ్ధలకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాక్విట్లును ఇస్తున్నామన్నారు.రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజే యడంతో పాటుగా,ఈ వసతిని కౌలు రైతులకు అం దుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు ఉపాధి హామీ పనులు సగటు వేతనం రూ.240లు ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవా లన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు అజయ్ కల్లం, డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి, పాఠశాల విద్యాకమిటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్,రవాణా,వైద్యఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి. గృహనిర్మాణ, వార్డు,గ్రామ సచివాలయాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్,పంచాయతీ.గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ప్రణాళికశాఖ కార్యదర్శి విజయకుమార్,ఏపీ టిడ్కో ఎండీ



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకున్న కాంగ్రెస్ చైర్‌పర్సన్ సోనియా గాంధీ

# రాష్ట్రపతిని కలిసిన సోనియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** భారత నూతన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్రపతిభవన్‌కువెళ్లిన సోనియా రాష్ట్రపతితో భేటీ అయ్యారు. వీరు భేటీ అయిన అంశాన్ని రాష్ట్రపతిభవన్ తన అధికారిక ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. రాష్ట్రపతితో సోనియా సమావేశం అయినట్లు వెల్లడించింది. అంతర్గత విభేదాలతో పార్టీ అట్టుడుకుతున్నవేళ రాష్ట్రపతిని సోనియా కలవడం చర్చనీయాంశం అయింది. ఇటీవలే హిమాచల్ స్టీరింగ్‌కమిటీ అధ్యక్షపదవికి ఆనంద్‌శర్మ రాజీనామాచేసారు. ఆయనకు నచ్చచెప్పేందుకు సీనియర్‌నాయకుడు రాజీవ్‌శుక్లాను కాంగ్రెస్ హైకమాండ్‌పంపించింది. ఆనంద్‌శర్మతో భేటీ అనంతరం సోనియాను కలిసేందుకు శుక్లా ఢిల్లీకి వెళ్లారు.

# 'ఆంధ్రకేసరి' భావితరాలకు స్ఫూర్తి

≫ పాటుగా గ్రామీణస్వరాజ్యమన్న గాంధీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు ముందుకు వేసిన ఆంధ్రకేసరి వంటి నేతలు ఆశించిన రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు,పరిపాలనను ప్రజల ముందుకు తీసుకుని వెళ్ళే దిశలో గ్రామ స్వరాజ్య వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చింద్‌న్నారు. దాదాపు 700 పౌరసేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేసో ్తందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.గ్రామాల్లో ఆధునీక సాంకేతితను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఆ ఉద్దేశంతోనే గ్రామాల్లో అనేక సంస్కరణలను చేపట్టినట్లు వెల్లడించారు.ప్రతి పల్లెను ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నామన్నారు.ఇంటి ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చిన ఘనత తమదన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.అవినీతి,వివక్షలేకుండా పరిపాలన అందిస్తున్నామన్నారు.ఎన్ని ఇబ్బందులు అడ్డంకులు కలిగించినా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామన్నారు. ఏ ఒక్క పేద వాడు ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.ప్రతి ఇంటికి ఏదోక ప్రయోజనం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటింటి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.సమస్యలు,సవాళ్ళు ఉన్నా కర్తవ్యం పవిత్రమైందన్నారు.సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు., చదువు,వైద్యం,ఆరోగ్యం, వ్యవసాయం కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. మహనీయుల ఆశయాలకనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విలువలు కలిగిన నేత టంగుటూరి జీవితం అందరికి ఆదర్శం కావాలన్నారు.ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యక్రమాల నిర్వాహకులు,ఎంఎల్‌సీ తలశిల రఘురామ్,ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రాజాసింగ్‌ను అరెస్టు చేస్తున్న దృశ్యం

# తెలంగాణ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టు, విడుదల

## వివాదాస్పదమైన, మహమ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలపై నగరంలోని గోషామహల్ బిజెపి ఎంఎల్ఎ రాజాసింగ్‌ను పోలీ సులు మంగళవారం ఉదయం నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేయగా అనంతరం నాంపల్లి కోర్టులో అంతకుమించి చోటుచేసుకున్న పరిణామాల తరువాత బె యిలుపై విడుదలయ్యారు. మహమ్మద్ ప్రవక్తపై రాజాసింగ్ చేసినట్లుగా వున్న వ్యాఖ్యలు సోమవారం రాత్రి యూట్యూబ్‌లో ప్రసారం కావడం, వెనువెంటనే మజ్లిస్ శ్రే ణులు ఆందోళనకు దిగడం, దీని తరువాత ఆయనపై పోలీసులు వేగంగా పలుచోట్ల కేసులు నమోదు చేసి అరెస్టు చేసినా ఎంఎల్ఎగా వున్న వ్యక్తిని సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారన్న డిఫెన్స్ న్యాయవాదుల వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి రాత్రి ఏడు గంటల సమయంలో రిమాండు రిపో ర్టును తిరస్కరిస్తూ ఎంఎల్ఎకు బెయిలు మంజూరు చేశారు. కాగా నేపథ్యంలో హైదరాబాద్‌లోని పాతబస్తీ సహా పలుచోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనగా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు కీలక ప్రాంతాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిత్యం వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో వుండే హైదరాబాద్‌లోని గోషామహల్ నియోజకవర్గం బిజెపి ఎంఎల్ఎ రాజాసింగ్ ఈసారి మహమ్మద్ ప్రవక్తపై అను చిత వ్యాఖ్యలు చేసినట్లు యూట్యూబ్‌లో వచ్చిన వీడియో దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఇప్పటికే అనేకసార్లు అనేక అంశాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి పోలీసు కేసుల్లో ఇరుక్కున రాజాసింగ్ ఇటీవల శిల్పారామంలో జరిగిన మునవర్ పారుఖీ కామెడి షోను రద్దు చేయాలని కోరడం తెలిసిందే. అయితే దీనికి పోలీసులు అనుమ తించడంతో పాటు రాజాసింగ్‌ను ముందస్తు అరెస్టు చేయడం విదితమే. దీని తరువాత మునవర్ పారుఖీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ తాను మరింత పదు నైన వ్యాఖ్యలు చేస్తానని ప్రకటించారు. అయితే ఈ వ్యాఖ్యలు సాదాసీదాగా వుంటాయని పోలీసులు భావించారు. అయితే రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తను కించపరుస్తూ అనుచితంగా వ్యాఖ్యలు చేసినట్లుగా సోమవారం రాత్రి యూట్యూబ్‌లో ప్రసారం కావడంతో హైదరాబాద్‌లో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. యూట్యూబ్‌లో వచ్చిన వీడియో వైరల్‌గా మారడంతో పాతబస్తీలో సోమవారం రాత్రి నుంచి ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం ఉదయం దీనిపై మజ్లిస్ శ్రేణులు ఆ ందోళనకు దిగాయి, బషీర్‌బాగ్‌లోని సిటీ పోలీసు కమిషనరేట్ కార్యాలయం ఎదుట కొద్దిసేపు బైఠాయించగా ఇదే సమయంలో ఆ పార్టీ నేతలు నగరంలోని పలు పోలీ సు స్టేషన్లలో రాజాసింగ్‌పై ఫిర్యాదు చేశాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో రాజాసింగ్‌పై ఐపిసి 153 (ఎ), 295, 505, 506 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీ ని తరువాత రాజాసింగ్‌ను మంగల్‌హాట్‌లోని ఆయన ఇంట్లో పోలీసులు అరెస్టు చేశారు. ఇదే సమయంలో రాజాసింగ్ అరెస్టును అడ్డుకునేందుకు ఆయన అనుచరులు ప్ర యత్నించగా పోలీసులు వారిని చెదరగొట్టి నేరుగా బొల్లారం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఓవైపు రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేసిన పోలీసు స్టేషన్‌కు తరలించిన సమయంలోనే మరోవైపు మజ్లిస్ పార్టీ పాతబస్తీతో పాటు పశ్చిమ మండల పరిధిలోని కొన్నిచోట్ల ఆందోళనకు దిగి దుకాణాలు, వ్యాపార సంస్థలను మూయించాయి. దీ ంతో ఆ ప్రాంతమంతా బంద్ వాతావరణం నెలకొంది. పలుచోట్ల రాజాసింగ్‌కు వ్యతిరేకంగా మజ్లిస్ శ్రేణులు ఆందోళనకు దిగడంతో పరిస్థితులు అదుపుతప్పకుండా పో లీసులు బందోబస్తు చేబట్టారు.

**భారీ భద్రత మధ్య నాంపల్లి కోర్టుకు తరలింపు...రాజాసింగ్‌కు బెయిలు మంజూరు, కోర్టు ప్రాంగణంలో పోలీసుల లాఠీఛార్జీ:** ఇదిలావుండగా ఓవైపు రాజాసింగ్‌కు వ్యతిరేకంగా మజ్లిస్ శ్రేణులు ఆందోళన చేస్తుండగానే పోలీసులు భారీ భద్రత మధ్య ఎంఎల్ఎను సాయంత్రం ఐదు గంటల స మయంలో నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. రాజాసింగ్‌ను కోర్టుకు తరలించే క్రమంలో, కోర్టు హాల్‌లో ప్రవేశ పెట్టిన సమయంలో కోర్టు ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఒక దశలో కోర్టు ప్రాంగణంలో రాజాసింగ్ అనుచరులు, మజ్లిస్ శ్రేణులు పోటాపోటీ నినాదాలు చేయడంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు పలుమార్లు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. అనంతరం భారీ భద్రత మధ్య రాజాసింగ్‌ను పోలీసులు కోర్టు హాల్‌లో ప్రవేశపెట్టగా ఈ కేసుపై పబ్లిక్ ప్రాసిక్యూ టర్‌తో పాటు రాజాసింగ్ తరపు న్యాయవాదుల మధ్య తీవ్రంగా వాదోపవాదాలు జరిగాయి. రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల ఇరు వర్గాల మధ్య గొడవలు జరిగే వీలుండడంతో కేసులు నమోదు చేయాల్సి వచ్చిందని ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయమూర్తిని కోరారు. అయితే ఈ వాదనలపై రాజాసింగ్ తరపు న్యాయవాదులు ఏకీభవించలేదు. తమ క్లయింట్ ఎలాంటి తప్పిదాలకు పాల్పడలేదని, ఇదంతా పోలీసుల కట్టుకథగా వారు అభివర్ణించారు. ఎంఎల్ఎగా వున్న వ్యక్తికి కనీసం సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని రాజాసింగ్ తరపు న్యాయవాదులు ప్రశ్నించారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.19 కోట్లు

మరణాలు-64.74 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 8,586

మరణాలు - 48

**తెలంగాణలో**

తాజా కేసులు- 376

మృతులు -0

## వారం - వర్జ్యం

24-8-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె మఖ

ద్వాదశి ఉ.7-27; పునర్వసు మ.1-50

వర్జ్యం రా.10-40 ల 12-26

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్య నిర్ణయాలు తీసుకునేటప్పుడు అనుభవజ్ఞులను సంప్రదించటం మంచిది.

**వృషభం:** ఖర్చులు అధికమవుతాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** అనాథాశ్రమాలకు ఇతోధికంగా సహాయం చేస్తారు. ఉద్యోగం లభిస్తుంది.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆలోచనలు అస్థిరం.

**సింహం:** చిరు వ్యాపారులకు లాభాలుంటాయి. శత్రువులు మిత్రులవుతారు.

**కన్య:** దేవాలయాలు సందర్శిస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**ధనుస్సు:** బాల్య మిత్రులను కలుస్తారు. వ్యవసాయదారులకు బాగుంటుంది.

**మకరం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మీనం:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:23/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 272846
2nd Prize Rs.7000/- 16037
3rd Prize Rs.3500/-
43281 45784 45910 45919 46105
47554 51154 72070 79540 96581
4th Prize Rs.200/-
0231 1560 1780 3311 3856 4538 7894
8168 9571 9867
5th Prize Rs.100/-
1468 4795 5429 5458 5876 6380 6795
7337 8823 9616
6th Prize Rs.50/-
0091 1260 2961 4385 5648 7190 8973
0146 1269 3045 4680 5656 7217 9037
0201 1403 3078 4705 5719 7268 9136
0202 1434 3275 4748 5976 7697 9440
0422 1437 3588 4890 6008 7860 9451
0506 1446 3620 4895 6110 7869 9487
0582 1557 3644 4930 6159 7926 9744
0586 1786 3726 4935 6259 7983 9810
0594 1921 3793 4948 6397 8063 9965
0634 1989 3946 5075 6463 8164 9996
0715 2175 3996 5099 6484 8370
0746 2367 4068 5178 6666 8463
0947 2446 4099 5446 6944 8686
0962 2472 4163 5578 7020 8711
1009 2532 4323 5615 7027 8840

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 958431
2nd Prize Rs.7000/- 73566
3rd Prize Rs.3500/-
01021 11686 39993 55455 67791
71922 76097 81047 85983 96836
4th Prize Rs.200/-
0966 1187 1479 2171 2346 2842 2874
6443 8007 8320
5th Prize Rs.100/-
0007 0234 0618 1004 3151 3504 4169
5847 6435 9018
6th Prize Rs.50/-
0009 1208 2932 5076 6574 7805 9212
0037 1433 3168 5155 6577 7938 9240
0057 1434 3424 5410 6581 8165 9385
0064 1543 3528 5446 6865 8193 9617
0094 1631 3582 5456 6914 8246 9635
0124 1841 3635 5521 6936 8377 9687
0150 1894 3678 5634 7061 8653 9783
0160 2031 3853 5825 7114 8659 9795
0177 2354 4229 6172 7277 8688 9917
0398 2499 4329 6189 7293 8797 9995
0452 2532 4470 6204 7333 8827
0529 2646 4655 6291 7409 8839
0880 2673 4745 6396 7471 8855
1011 2735 4811 6399 7683 8888
1055 2785 5060 6541 7736 9157

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:23/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 423909
2nd Prize Rs.7000/- 64540
3rd Prize Rs.3500/-
16997 29623 30786 46076 68307
69778 76476 82987 83663 84275
4th Prize Rs.200/-
0645 1105 2787 2866 5006 6545 6857
7661 9390 9481
5th Prize Rs.100/-
0455 2769 3125 3285 4782 6474 6502
8072 8266 8519
6th Prize Rs.50/-
0184 1831 3190 4521 6433 7573 9138
0210 1948 3239 4525 6564 7611 9238
0220 2043 3268 4529 6833 7749 9270
0432 2112 3504 4614 6840 7752 9341
0511 2126 3687 4771 6842 7798 9368
0604 2204 3708 4838 6845 7819 9425
0654 2232 4016 4917 6987 7899 9672
0661 2310 4034 4923 6988 7975 9684
0677 2350 4057 4945 7063 8069 9945
1147 2490 4099 5110 7207 8183 9961
1314 2513 4101 5267 7221 8579
1370 2695 4301 5326 7239 8646
1492 2962 4343 5642 7269 8926
1533 3045 4428 5644 7552 9046
1740 3176 4432 6365 7562 9108

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 334657
2nd Prize Rs.7000/- 11890
3rd Prize Rs.3500/-
11974 26964 39593 50898 52084
74300 77276 77622 77916 95245
4th Prize Rs.200/-
0218 0442 0528 1213 1335 2602 5681
5821 8973 9790
5th Prize Rs.100/-
2827 4136 4445 4801 6027 6395 6430
6815 7532 8355
6th Prize Rs.50/-
0052 1598 2815 4312 5639 7764 9272
0202 1621 3167 4384 5771 7770 9323
0451 1677 3195 4394 6015 7867 9331
0474 1768 3235 4417 6332 8081 9406
0485 1865 3260 4483 6434 8098 9489
0529 1918 3304 4662 6464 8203 9644
0669 2052 3486 4902 6544 8330 9647
0753 2058 3731 5077 6768 8611 9778
0801 2098 3850 5127 6959 8654 9797
0862 2099 4073 5262 7039 8710 9959
0872 2344 4086 5430 7310 9117
1382 2579 4169 5517 7351 9131
1504 2660 4173 5522 7371 9142
1551 2732 4204 5525 7402 9218
1593 2755 4280 5548 7465 9222

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:23/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 574568
2nd Prize Rs.7000/- 24825
3rd Prize Rs.3500/-
15887 26128 36838 42623 45631
51188 53151 57768 61179 98112
4th Prize Rs.200/-
2360 3794 5527 5652 5681 8219 8473
8669 8676 9569
5th Prize Rs.100/-
3162 3908 4151 4305 5116 8381 8481
8736 9537 9603
6th Prize Rs.50/-
0197 1489 3262 4997 6376 7924 9392
0277 1556 3395 5012 6408 7947 9680
0354 1563 3546 5105 6461 7952 9785
0400 1580 3734 5288 6524 7953 9805
0426 1597 3869 5371 6585 7963 9810
0601 1888 3920 5594 6821 8180 9832
0777 1962 4150 5611 6901 8302 9898
0873 2017 4179 5630 7148 8312 9917
0985 2033 4354 5706 7361 8363 9923
1259 2519 4414 5845 7417 8602 9935
1270 2594 4621 5941 7423 8638
1280 2760 4690 6102 7450 8966
1308 2810 4700 6125 7599 9142
1461 3085 4732 6323 7648 9151
1477 3251 4838 6340 7859 9296

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 152753
2nd Prize Rs.7000/- 64728
3rd Prize Rs.3500/-
09742 24027 25815 30641 36808
64207 73755 76341 81802 94311
4th Prize Rs.200/-
0756 1246 1951 2475 3366 3388 5335
5646 5737 5906
5th Prize Rs.100/-
0035 1276 3002 3044 4137 4417 4746
5211 7993 8971
6th Prize Rs.50/-
0146 1785 3581 4642 6637 7519 9069
0269 1940 3678 4680 6726 7532 9117
0326 2015 3872 4715 6945 7553 9218
0494 2247 3873 4914 7020 8099 9260
0563 2250 4054 4970 7069 8267 9362
0564 2517 4140 5200 7138 8278 9415
0647 2548 4157 5679 7156 8307 9442
0808 2604 4165 5959 7168 8433 9582
1045 2787 4178 6084 7172 8483 9698
1232 2872 4263 6189 7188 8604 9704
1505 2885 4299 6239 7211 8694
1564 2981 4304 6317 7244 8744
1585 3082 4515 6327 7366 8786
1628 3469 4586 6550 7423 8896
1671 3566 4615 6585 7452 8942

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:23/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 368432
2nd Prize Rs.7000/- 01231
3rd Prize Rs.3500/-
16279 27973 40042 48691 54377
55320 63211 67954 77304 94100
4th Prize Rs.200/-
0178 0460 6747 7097 7348 7750 9529
9542 9882 9900
5th Prize Rs.100/-
0403 0592 0806 4343 5045 5642 7395
8931 9564 9980
6th Prize Rs.50/-
0011 2068 3384 4643 6195 7805 9197
0129 2092 3397 4729 6200 7853 9329
0760 2146 3407 4821 6209 7874 9526
0797 2302 3933 4892 6268 7929 9692
1105 2451 3945 4924 6638 7960 9723
1196 2627 4134 5132 6702 8140 9769
1248 2675 4234 5180 6773 8378 9808
1360 2765 4273 5492 6809 8394 9923
1754 2981 4282 5684 6902 8455 9939
1810 3017 4290 5748 6906 8468 9981
1851 3027 4336 5890 6920 8698
1899 3028 4375 5907 7057 8763
1981 3099 4535 6016 7339 8767
2017 3281 4582 6061 7480 9172
2057 3327 4638 6121 7629 9179

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 277994
2nd Prize Rs.7000/- 74158
3rd Prize Rs.3500/-
02808 09213 31524 41700 45919
58692 63036 80120 82134 93728
4th Prize Rs.200/-
0265 1096 2646 4085 5482 6280 7246
7247 8205 9466
5th Prize Rs.100/-
0026 1225 1936 2392 3792 4496 4587
5013 7209 9010
6th Prize Rs.50/-
0151 1349 2615 3956 6474 7624 9141
0230 1418 2768 3968 6508 8084 9256
0293 1516 2919 4089 6574 8131 9369
0454 1642 3031 4318 6625 8213 9381
0585 1738 3089 4665 6689 8228 9483
0627 1755 3219 4710 6750 8435 9640
0719 1759 3307 4931 6882 8490 9817
0723 1800 3351 4954 7063 8521 9821
0818 1946 3361 5641 7130 8592 9843
0836 1969 3429 5785 7202 8595 9881
0918 2138 3482 5874 7321 8667
0987 2252 3484 5990 7429 8701
1150 2354 3485 6100 7484 8903
1208 2410 3537 6217 7502 9005
1243 2452 3581 6458 7513 9104

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:23/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 844274
2nd Prize Rs.7000/- 22362
3rd Prize Rs.3500/-
11732 23450 33872 62524 64795
71446 71914 72115 77246 88931
4th Prize Rs.200/-
0569 2083 3763 4337 4388 5118 5146
8603 8741 9108
5th Prize Rs.100/-
0674 1875 2442 5054 7787 7963 9355
9480 9899 9966
6th Prize Rs.50/-
0052 1157 3371 4406 6364 7544 9196
0057 1214 3377 4514 6628 7594 9207
0072 1345 3473 4672 6730 7793 9269
0205 1426 3499 4991 6737 7950 9298
0375 1509 3500 5343 6739 8042 9515
0521 1995 3665 5610 6800 8175 9521
0553 2243 3755 5778 6827 8276 9664
0644 2424 3949 5906 6873 8369 9699
0824 2658 4005 6022 6952 8486 9718
0855 2693 4080 6177 6967 8550 9810
0968 2771 4155 6196 7157 8566
0993 3043 4180 6200 7224 8799
1067 3292 4225 6205 7351 8974
1081 3309 4333 6305 7455 9076
1153 3344 4361 6360 7539 9181

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 136898
2nd Prize Rs.7000/- 56539
3rd Prize Rs.3500/-
03681 24157 24511 30705 38189
50107 51606 76691 78815 96416
4th Prize Rs.200/-
0274 2086 2584 4388 6035 7943 8032
8034 8939 9605
5th Prize Rs.100/-
0248 1709 2102 2168 4513 5428 5525
6219 9462 9996
6th Prize Rs.50/-
0267 1618 2700 4078 5492 6494 7855
0390 1630 2772 4154 5553 6562 7997
0444 1687 2953 4170 5585 6767 8139
0466 1725 3216 4219 5655 6773 8241
0514 1818 3269 4301 5701 6930 8347
0653 1823 3337 4369 5728 7103 8540
0682 1864 3395 4401 5729 7121 8690
0807 2090 3409 4436 5802 7153 9258
0925 2091 3417 4467 5846 7161 9527
1019 2265 3587 4535 5944 7167 9861
1298 2269 3690 4904 6036 7413
1448 2393 3693 5010 6042 7450
1475 2612 3759 5027 6113 7505
1561 2629 3774 5175 6166 7511
1580 2684 3899 5380 6334 7780

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:23/08/22

SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 527321
2nd Prize Rs.7000/- 38865
3rd Prize Rs.3500/-
16614 27478 38254 49458 51387
62221 73746 84401 84973 95435
4th Prize Rs.200/-
1444 3319 4215 4420 5742 7677 7690
9224 9712 9814
5th Prize Rs.100/-
0345 0886 2253 2909 3206 3808 5329
6147 6828 7822
6th Prize Rs.50/-
0055 1985 3733 4771 6434 7738 8917
0142 1995 3818 4976 6500 7781 8925
0282 2227 3846 5216 6593 7933 9197
0404 2237 3899 5341 6623 7964 9292
0456 2434 3907 5462 6858 8051 9384
0587 2534 4057 5474 6989 8130 9534
0707 2544 4287 5577 7067 8186 9556
1135 2904 4305 5868 7269 8297 9612
1193 3081 4319 5938 7329 8305 9692
1388 3235 4449 5975 7427 8358 9928
1666 3353 4524 5983 7518 8383
1668 3466 4543 6098 7540 8453
1940 3629 4616 6199 7563 8553
1962 3681 4720 6276 7582 8581
1965 3715 4734 6333 7663 8860

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 859373
2nd Prize Rs.7000/- 72980
3rd Prize Rs.3500/-
15434 26522 37639 48600 59491
61817 72498 83734 83919 94819
4th Prize Rs.200/-
0358 0745 0859 1013 1438 3528 4766
7091 8844 8881
5th Prize Rs.100/-
0520 1643 2709 4871 4912 4947 5649
6401 7630 8281
6th Prize Rs.50/-
0069 1159 3314 4667 5653 7775 9226
0092 1253 3470 4671 5661 7832 9228
0376 1293 3535 4696 5809 7875 9239
0377 1295 3650 4754 5854 7878 9271
0462 1602 3722 4948 5941 8004 9288
0463 2011 3913 5050 6427 8174 9467
0577 2099 3917 5108 6662 8327 9655
0609 2142 3956 5187 6888 8438 9840
0632 2145 4049 5189 7057 8472 9900
0807 2299 4244 5194 7226 8490 9926
0880 2671 4320 5262 7257 8500
0934 2680 4321 5307 7262 8712
0987 2708 4338 5327 7472 8727
1044 3016 4348 5365 7663 8781
1104 3154 4524 5405 7730 9032



నిరసన తెలుపుతున్న వైఎస్సార్సీ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించించిన దృశ్యం

## రాజధాని అధికారపార్టీలో అంతర్గత కుమ్ములాట

### ఎమ్మెల్యే శ్రీదేవి అనుచరుల మీడియా సమావేశంపై పోలీసుల ఆంక్షలు

### అధికార పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించిన వైనం

**సచివాలయం, ఆగస్టు23 ప్రభాతవార్త:** తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్తగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను నియమించిన నేపథ్యంలో నియోజకవర్గంలో గత కొన్నిరోజులుగా నిరసనలు తెలుపుతున్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే శ్రీదేవి అనుచరుల మీడియా సమావేశానికి పోలీసులు ఆంక్షలు విధించారు. మీడియా సమావేశం పెట్టడానికి అనుమతి లేదంటూ వైఎస్సార్ సీపీ నేతలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నేతలు మాట్లాడుతూ పార్టీ కోసం ఎంతో కష్టబడి వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్యేగా ఉండవల్లి శ్రీదేవిని గెలిపించుకున్నామన్నారు. రెండు మూడు పార్టీలలో పనిచేసిన వ్యక్తికి అదనపు సమన్వయకర్త పదవి ఇవ్వడం తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అధికారంలో ఉండి కూడా పార్టీ ఎంపీపీ, ఎంపీటీసీ, స్థానిక ప్రజాప్రతినిధులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం తొలిసారన్నారు. ఈ విషయంలో ఇప్పటికే ఎమ్మెలే ఆగ్రహం వ్యక్త చేయడంతో పాటు జిల్లా అధ్యక్షురాలు సుచరిత ఇంటి వద్ద నిరసనలు తెలిపిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే అదిష్టానం తీసుకున్న నిర్ణయంపై జిల్లా, రాష్టస్థాయిలో చర్చనీయాంశమైంది. అయితే అదిష్టానం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా అందరినీ కలుపుకుని పార్టీ బలోపేతం చేస్తానని సమన్వయకర్తగా నియమింపబడిన వరప్రసాద్ చెబుతున్నప్పటికీ ఈ విషయాన్ని ఎమ్మెల్యే, ఆమె అనుకూల వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఏకపక్షంగా మంచి ఫలితాలు సాధించిన తాడికొండ ఎమ్మెల్యేపై వివక్ష విడనాడాలని అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

## దేశం గర్వించదగ్గ నేత టంగుటూరి ప్రకాశం పంతులు

### వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా టంగుటూరి జయంతి

### పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

**సచివాలయం, ఆగస్టు 23 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. మంచి న్యాయవాదిగా పనిచేసి తాను సంపాదించిన యావదాస్తిని స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహానీయుడు ప్రకాశం పంతులన్నారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న సమయంలో తెల్లదొరల తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచి, తన గుండెను చూపిన నాయకుడు ఆంధ్రకేసరి టంగుటూరి అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలోనే కృష్ణా డెల్టా ఆయకట్టును స్థిరీకరించే రీతిలో ప్రకాశం బ్యారేజి నిర్మాణానికి బీజం వేసిన రైతు శ్రేయోభిలాషి టంగుటూరి ప్రకాశం పంతులన్నారు. ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఆదర్శంగా తీసుకొని సీఎం జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నేత టంగుటూరి ప్రకాశం పంతులన్నారు. కష్టపడి ఉన్నత చదువులు చదివి, తను సంపాదించిన యావదాస్తిని దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం నిస్వార్థంగా ధారపోసిన దేశభక్తుడు ప్రకాశం పంతులన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఆనాడే అనేక మంచి సంస్కరణలు ప్రవేశపెట్టి నేటి ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలిచిన మార్గదర్శకుడు టంగుటూరి అన్నారు. ప్రకాశం పంతులు ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని పేదరిక నిర్మూలన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ నారాయణమూర్తి, పార్టీ కార్యకర్తల సమన్వయకర్త పుత్తా ప్రతాప్‌రెడ్డి, పలు కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 23 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకునిరైల్వే శాఖ ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

**సికింద్రాబాద్-యశ్వంతపూర్-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు :** సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07193 ప్రత్యేకెక్స్‌ప్రెస్ రైలు ఈనెల 29 సోమవారం సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరి మంగళవారం తెల్లవారు జామున 4:00 యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07194 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30న మంగళవారం సాయంత్రం 5:20 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 6:45 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాలా, కర్నూలు, ద్రోణాచలం (డోన్), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**ఎస్ఎంవిటి బెంగుళూరు-షాలిమార్-కలకత్త ప్రత్యేక రైలు సర్వీసులు :** ఎస్ఎంవిటి బెంగుళూరు షాలిమార్ కలకత్తా వెళ్లే నెంబర్ 06597 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 24న బుధవారం ఎస్ఎంవిటి బెంగుళూరు నుంచి ఉదయం 10:15 గంటలకు బయల్దేరి, గురువారం సాయంత్రం 6:15 గటలకు షాలిమార్ కలకత్తా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షాలిమార్ కలకత్తా నుంచి ఎస్ఎంవిటి బెంగళూరు వెళ్లే నెంబర్ 06598 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26 శుక్రవారం మధ్యాహ్నం 12:40 గంటలకు షాలిమార్ కలకత్తా నుంచి బయల్దేరి, శనివారం రాత్రి 8:00 గంటలకు ఎస్ఎంవిటి బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లుమార్గ మధ్యంలో కృష్ణరాజాపురం, కాట్పాడి, రేణిగుంట, రాజమండ్రి, విశాఖపట్నం, విజయగనరం, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర, కటక్, భద్రక్, ఖరగ్ పూర్, శాంత్రగచ్చి రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**పలు రైళ్ల సర్వీసులు పొడిగింపు :** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే వివిధ ప్రాంతాలకు నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ ఆఖరు వరకు పొడిగిస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. హైదరాబాద్ డెక్కన్ నుంచి జైపూర్ వెళ్లే నెంబర్07115 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు, సెప్టెంబర్ 2, 8, 16, 23, 30 తేదీలలో ప్రతి శుక్రవారం రాత్రి 8:20 గంటలకు హైదరాబాద్ డెక్కన్ నుంచి బయల్దేరి, ఆదివారం తెల్లవారుజామున 5:25 గంటలకు జైపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో జైపూర్ నుంచి హైదరాబాద్ డెక్కన్ వెళ్లే నెంబర్ 07116 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సెప్టెంబర్ 04, 11, 18, 25 అక్టోబర్2 తేదీలలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:20 గంటలకు జైపూర్ నుంచి బయల్దేరి, హైదరాబాద్ డెక్కన్‌కు మంగళవారం తెల్లవారుజామున 3 : 00 గంటలక చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ముధ్ఖేడ్, నాందేడ్, పూర్ణా, బస్మత్, పింగోళి, డెక్కన్, వాశీం, అకోల, మల్కాపూర్, ఖండ్వా, ఇంటార్సి, భోపాల్, ఉజ్జయిన్, రత్లాం, మందోసర్, నిమచ్, చిత్తోడ్ ఘర్, భిల్వారా, విజయనగర్, అజ్మీర్, ఫులేరా రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# కోనేటిరాయుడు కోటీశ్వరుడే!

### వరుసగా రికార్డుస్థాయిలో రూ.వందకోట్లకు పైగానే హుండీ ఆదాయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం 3,100కోట్లరూపాయలు పైగానే చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కోటీశ్వరుడుగానే గణాంకాలు చెబుతున్నాయి. కరోనా వైరస్ తగ్గుముఖం తరువాత వరుసగా వడ్డీకాసుల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం 130-140కోట్లరూపాయలవరకు చేకూరుతున్న విషయం విదితమే. తాజాగా ఆగస్టునెలకు సంబంధించి గత 22రోజుల హుండీ ఆదాయం ఇప్పటికే 100.1కోట్లరూపాయలు లభించింది. వరుసగా గత ఐదునెలలుగా నెలవారీ హుండీ ఆదాయం పరిశీలిస్తే మార్చినెలలో హుండీ ద్వారానే 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌నెలలో 127.05కోట్లు రూపాయలు, మేమాసంలో 130.5కోట్లు రూపాయలు హుండీ కానుకల ద్వారానే వడ్డీకాసులవాడికి ఆదాయం చేకూరింది. ఇక జూన్‌నెలకు సంబంధించి 123.76కోట్లు రూపాయలు, జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం విశేషం. దేశవిదేశాల్లోని భక్తులు చాలాకాలం తరువాత తమతమ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు భారీగా తరలివస్తుండటం, కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం జరుగుతుంది. తాజా



గా ఆగస్టునెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే ఈనెలలో 3వతేదీ హుండీ ద్వారా 5కోట్లు రూపాయలు, 9వతేదీ 5.15కోట్లు రూపాయలు, 15న 5.30కోట్లు, 17న 5.86కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 5కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరడంతో 22రోజులకు సంబంధించి 100.1కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. మరో తొమ్మిదిరోజులు హుండీ ఆదాయం గమనిస్తే దాదాపు 140కోట్లు రూపాయలు వరకు చేకూరే అవకాశం కనిపిస్తోంది. ఇప్పుడు ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. మరోనెలరోజుల్లో మొదలుకా నున్న వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల రోజు ల్లోనూ హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉండవచ్చనేది టిటిడి వర్గాల అభిప్రా యం. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బడ్జెట్‌లో కూడా అధికంగా హుండీ ఆదాయంపైనే ఆధారపడి రూపొందిస్తారు. ఏటా 3వేల కోట్లరూపాయల పైగానే అంచనా వేసే వార్షికబడ్జెట్ లో 1200-1300కోట్లరూపాయలు హుండీ ఆదాయం రాబడిగా నమోదవుతుంది. అందుకు భిన్నంగా ఈ ఏడాది వార్షిక బడ్జెట్ అంచనాలకు మించి భక్తుల మొక్కుబడుల రూపంలో కానుకల ద్వారానే దాదాపు 1500కోట్ల రూపాయలు ఆదాయం దాటే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదిలా వుండగా ఈనెలలో గత 22రోజులుగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 16.50లక్షల మంది వరకు చేరింది. ఈనెల 13వతేదీ 92,328 మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 14న 87,692మందికి, 16న 83,880మందికి, 6వతేదీ 81,903మంది భక్తులకు, 5వతేదీ 79,525మందికి, 21న 81,523మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు.

## రేపు, ఎల్లుండి తిరుపతిలో రెండు శాఖల సదస్సులు

- దేశవాళీ గోవుల సంరక్షణపై సదస్సు
- తిరుమలలో గదులు ముందుగానే రిజర్వు

**తిరుమల, ఆగస్టు 23ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్ సిటీ తిరుపతి నగరంలో గురు, శుక్రవారాల్లో రెండురోజులు పాటు రెండు శాఖల జాతీయ, రాష్ట్ర స్థాయి సదస్సులు జరగనున్నాయి. తిరుపతి-తిరుచానూరు బైపాస్‌మార్గంలో హోటల్ తాజ్‌లో తొలిసారిగా కార్మికశాఖ జాతీయ సదస్సు ఏర్పాటు చేస్తోంది. ఈ సదస్సుకు కేంద్రంలోని కార్మిక శాఖ మంత్రితోబాటు ఆశాఖ ఉన్నతా ధికారులు, దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన కార్మికశాఖ మంత్రులు, విభాగాల అధికారులు, సంబందిత అధికారులు విచ్చేస్తున్నారు. ఈ సంఖ్య సుమారుగా మూడువందలమంది పైగా ఉండే అవకాశం ఉంది. అలాగే దేశవ్యాప్తంగా గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం, దేశవాళీ గోవుల సంరక్షణ అంశాలపై నోడల్ గోశాలల నిర్వాహకులకు రెండురోజుల అవగాహన సదస్సును తిరుపతిలో టిటిడి నిర్వహిస్తోంది. ఈనెల 25,26తేదీల్లో తిరుపతిలోని శ్వేతభవనంలో జరగనున్న ఈ శిక్షణలో రాష్ట్రంలోని 300మంది గోశాలల నిర్వాహకులకు, ఔత్సాహిక ప్రకృతి వ్యవసాయ రైతులకు శిక్షణ ఉంటుంది. ఇందుకు టిటిడి అన్ని



ఏర్పాట్లు చేపట్టింది. ఈ రెండు కార్యక్రమాలకు విచ్చేస్తున్న ప్రముఖులు తిరుమలకు చేరుకుని దేవదేవుని దర్శనం చేసుకోనున్నారు. సుమారుగా 40మంది వరకు మంత్రులు, కార్మికశాఖ ఉన్నతాధికారులు, వారి అనుచరగణం, సిబ్బంది తదితర మొత్తం తిరుమలకు రానున్నందున పద్మావతి అతిథి గృహాల ప్రాంతంలో గదులను ముందుగానే రిజర్వుచేశారు. ఎక్కడా చిన్నపాటి ఇబ్బందులు తలెత్తకుండా టిటిడి అధికారులు అన్ని చర్యలు తీసుకుం టున్నారు. ఇదిలా వుండగా ఏడుకొండల వెంకన్నకు నివేదించే నైవేద్యఅన్నప్రసాదాలకు ప్రకృతి వ్యవసాయంతో పండించి ఉత్పత్తిచేసిన ఆహారపదార్థాలతో తయారుచేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రైతుసాధికార సంస్థ, మార్క్‌ఫెడ్‌లతో ఒప్పందం కుదుర్చుకుంది. గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో తిరుమలేశునికి నిత్యనైవేద్యం, ఇతర ప్రసాదాలు తయారీకి వీలుగా 12 రకాల ఆహారపదార్థాల ఉత్పత్తులు సేకరించేందుకు కార్యాచరణ రూపొందించింది. రానున్న రోజుల్లో బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధనియాలు, ఆవాలు, చింతపండు, ఉద్దిపప్పు ప్రకృతి వ్యవసాయంతో పండించిన రైతుల నుంచి సేకరించేందుకు నిర్ణయించింది. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగంచని పంట ఉత్పత్తులను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటామని, భక్తులకు ఆరోగ్యకరమైన అన్నప్రసాదాలు పంపిణీచేయడంపై టిటిడి దృష్టి సారించింది. రైతులు కూడా భక్తిశ్రద్ధలతో పంటలు పండించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. తిరుమలలో ఇప్పటికే దేశవాళీ గోవుల నుంచి రోజువారీగా సేకరించిన 4వేల లీటర్ల పాలు, దానినుంచి సేకరించిన వెన్న, నెయ్యిని నైవేద్యంగా సమర్పిస్తున్నారు.

## చంద్రబాబుకు పట్టిసీమపై ఉన్న శ్రద్ధ పోలవరంపై లేదని టిడిపికి తెలుసుకదా?

### ఎంపి విజయసాయి రెడ్డి ఎద్దేవా

**విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలుగుదేశం నేత నారా చంద్రబాబు నాయుడు చివరి సారిగా సీఎం అయిన ఏడాదికే 2015లో హడావుడిగా చేపట్టిన పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై ఉన్న శ్రద్ధ పోలవరంపై ఉండి ఉంటే నేడు ఇంత జాప్యం అయ్యేదికాదని రాజ్యసభసభ్యుడు వి.విజయసాయి రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో మిత్రపక్షం అధికారంలో ఉన్నాగానీ ఆయనకు పోలవరం పూర్తి చేయాలనే పట్టుదల లేదన్నారు. కేవలం కాసులు పండించుకోవడానికి పట్టిసీమను రికార్డు సమయంలో బాబు ప్రభుత్వం పూర్తి చేయించిందన్నారు. ఇప్పుడమో పోలవరం జాప్యానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే తప్పన్నట్లు టీడీపీ భజన బృందం చిందులు తొక్కుతోం దన్నారు. 2015లో పట్టిసీమ ఎత్తిపోతల నిర్మాణం మొదలుపెట్టించి మరుసటి ఏడాదికే పూర్తి చేయించారన్నారు. దీని కోసం భారీ మొత్తంలో చంద్రబాబు ప్రభుత్వం పెట్టుబడులు పెట్టిందన్నారు. అంతే మొత్తంలో లబ్ధి పొందిం దన్నారు. ఇంతటీ ఘన చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వాన్ని నిందించడం వింతగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం పేరుతోనైనా టీడీపీ నేత చంద్రబాబు వీధుల్లోకి వచ్చి ప్రజాస్వామ్యం పద్ధతిలో పోరాటానికి దిగేస్థితిలో లేరన్నారు. ఆయన ఆస్థిపాస్తులకే కాక రాజకీయాలకు వారుసుడిగా హఠాత్తుగా 8ఏళ్ల క్రితం ఊడిపడిన నారా లోకేష్ పై ఆశలు పెట్టుకుంటున్నారన్నారు. చినబాబేమా ప్రభుత్వ(పోలీసు) వాహనాల్లో తిరుగుతూ వీధిపోరాటాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. మరి యువనేతలతో సమరశీలత, చలనశీలత లేకపోవడం మాత్రం తెలుగుయువతలో కలవరం సృష్టిస్తోందన్నారు. మరో పక్క 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ధైర్యంగా పోటీ చేయడానికి బలమైన ప్రతిపక్షం ఏదీ ముందుకు రావడం లేదన్నారు. గతంలో టీడీపీకి బలమైన సామాజిక, రాజకీయ పునాదిగా ఉన్న బీసీలు గత మూడేళ్ల వైఎస్ జగన్‌పాలనలో వైఎస్సార్ కాంగ్రెస్ వైపుకు దాదాపు పూర్తిగా వచ్చేయడం కూడా పచ్చ చొక్కాల పార్టీలో అలజడి సృష్టిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రజాతంత్ర పోరాటం ఎలా చేయాలో చంద్రబాబు, లోకేష్‌కు నేర్పించలేక పోయారని పచ్చచొక్కాలు వాపోతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. సమరశీల ప్రతిపక్ష నాయకుడు కావడానికి తన పుత్రరత్నానికి శిక్షణఇవ్వడానికి ఇంకా రెండు దశాబ్దాలకు పైగా సమయం ఉందని రాజనీయ నిపుణులు టీడీపీకి సలహా ఇస్తున్నారని ఆయన వెల్లడించారు.

## లేపాక్షి సెజ్ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి!

### 10వేలకోట్ల విలువ చేసే భూములను.. 500 కోట్లకు కట్టబెట్టే యత్నం

### పిఎసి చైర్మన్‌గా లేఖ రాసినా ఇంతవరకు సమాధానం రాని వైనం

### విలేకర్ల సమావేశంలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో:** లేపాక్షి సెజ్ భూములు ప్రైవేట్ శక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని, ప్రభుత్వ పెద్దలు తెరవెనుక ఉన్నాయని, ఈ విషయంలో టీడీపీ చూస్తూ ఊరుకోదని పిఎసి చైర్మన్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. లేపాక్షి హబ్ పేరుతో ప్రభుత్వం సేకరించిన భూముల విలువ 10 వేల కోట్లు చేస్తాయని, అయితే 500 కోట్లకు దారాదత్తం చేయడానికి యత్నిస్తున్నారని మండి పడ్డారు. మంగళవారం అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పిఎసి చైర్మన్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. వేల కోట్ల ఆస్తులను ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడానికి శక్తికిమించి పనిచేస్తోందన్నారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో 10వేలెకరాలు వైఎస్ హయాంలో సేకరించారన్నారు. 9600ఎకరాలను రూ.2 లక్షలతో స్వాధీనం చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు వాటిని కాపాడటానికి ప్రబుత్వం ప్రయత్నిస్తే కేవలం 500 కోట్ల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కియా పరిశ్రమ బెంగుళూరు విమానాశ్రయానికి 130 కిలోమీటర్లు ఉందని, అక్కడ భూముల ధర కోటి నుంచి కోటిన్నర వుంది. లేపాక్షి భూములు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, లేపాక్షి వద్ద తక్కువలో తక్కువ



అంటూ రూ.కోట్కిఇపైగా ధర ఉందన్నారు. ఆ భూముల విలువ కనీసం 10వేల కోట్లు ఉంటే కేవలం 500 కోట్లకు ప్రైవేట్ కంపెనీలు దక్కించుకుంటూ ఉంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. పిఏసి చైర్మన్‌గా ప్రభుత్వానికి లేఖ రాస్తే 2014 నుంచి ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పి ఏజికి లేఖ రాశామనిచెప్పారన్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో లేఖ రాస్తే ఏడాది నుంచి సమాధానం లేదన్నారు. సలహా కోసం ఏజికి రాశాం అన్నారు. ఇప్పటి వరకు రిప్లై రాలేదన్నారు. భూములు వేలంలో పాల్గొన్న కంపెనీలు ప్రభుత్వ పెద్దలకు కావాల్సినవారే అన్నారు. ఏర్తిన్ కంపెనీలో డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి కొడుకు పిఏసి చైర్మన్‌గా నేను ఎన్‌సిఎన్‌టి నుంచి సమాచార తీసుకునే ప్రయత్నం చేశానన్నారు. ఎన్‌సిఎన్‌టి మొదటి తిరస్కరిస్తే నెల రోజులపై నుంచి ఆర్డర్ తెచ్చుకున్నారు. ఎన్‌సిఎన్‌టికి ప్రబుత్వం వెళ్లారు. అరబిందో, రాంకీ, ఎర్తిన్ కంపెనీలు వేలంలో పాల్గొంటే.. ప్రభుత్వం ఎందుకు భూములు కాపాడే ప్రయత్నం చేయలేదన్నారు. టెండర్లు ఎందుకు ఆపడానికి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రత్యక్షంగా..పరోక్షంగా ప్రభుత్వ సహకారంతో లేపాక్షి భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళుతున్నాయి. ప్రభుత్వ చర్యలను చూస్తూ టీడీపీ ఊరుకోదన్నారు. ప్రత్యక్ష కార్యచరణకు దిగుతుందన్నారు. ముఖ్యమంత్రి బంధువులవైపు ఉంటారా.. ప్రజల భూములు కాపాడతారా సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు.

### రేపు బాలకాండ అఖండపారాయణం

**తిరుమల, ఆగస్టు 23 ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలోని నాదనీరాజనం వేదికపై చేపట్టిన బాలకాండ పారాయణంలో గురువారం అఖండపారాయణం చేపట్టనున్నారు. బాలకాండలోని 50వ సర్గ నుంచి 55వ సర్గ వరకు ఉన్న మొత్తం 153 శ్లోకాలను వేదపండితులు ఉదయం 7 గంటల నుంచి 9వరకు నిరంతరాయంగా పారాయణం చేయనున్నారు. బాలకాండలోని శ్లోకాలను, విషూచికా మహమ్మారి నివారణ మంత్రమును ఒక్కసారి పారాయణం చేస్తే ఫలితం అనంతంగా వుంటుందని పండితులు సూచనలతో ఎస్వీబిసిలో ప్రత్యక్ష ప్రసారం జరగనుంది.

### ఎపిపిసిసి కార్యాలయంలో టంగుటూరి 151వ జయంతి

**విజయవాడ.ఆగస్టు23,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, పార్టీ నగర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరహరశెట్టి మాట్లాడుతూ టంగూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర తొలిముఖ్యమంత్రిగా పని చేసారన్నారు. ఆయనను నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహాత్మాగాంధీతో పాలసీల విషయంలో చర్చలు జరిపిన వ్యక్తిగా ప్రకాశం పంతులుని గుర్తుపెట్టుకోవాలన్నారు. స్వరాజ్య పత్రికను మూడు భాషల్లో నడిపిన యోధుడన్నారు. టంగుటూరి పేదరికంలో పుట్టినా, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి, విలువలకు కట్టుబడిన నేత అని కొనియాడారు. టంగుటూరి 151వ జయంతిని పురస్కరించుకుని పీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు నివాళిని అర్పించారు.



## ప్రజా సంక్షేమానికి సిఎం జగన్ అకుంఠితదీక్ష

### సంపూర్ణ అనుగ్రహం ప్రసాదించాలని వేడుకున్నా: మంత్రి వేణుగోపాలకృష్ణ

**తిరుమల,ఆగస్టు 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాసంక్షేమం కోసం అకుంఠితదీక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, ఈ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న జగన్‌మీద సంపూర్ణఅనుగ్రహం ప్రసా దించాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. రాష్ట్రంలో పేదవారు పేదరికం నుంచి బయటపడాలని తపనతో అనేక సంక్షేమ పతకాలను తీసుకువచ్చి, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న మనసున్న ముఖ్యమంత్రి అని కొనియాడారు. వీటి ఫలితంగా ప్రజలు సుస్థిరమైన జీవనాన్ని సాగిందే దిశగా పాలన అందిస్తున్నారన్నారు. దుష్టశక్తుల నుంచి జగన్‌ను రక్షించమని కోరుకున్నట్లు తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో పాలకుడైన జగన్‌మోహన్‌రెడ్డిని మరింతగా అనుగ్రహించమని, రాష్ట్రంలో ఉన్నటువంటి కష్టాలను తొలగించమని, ఇప్పటికే సకాలంలో వర్షాలు కురిసి నదులు, చెరువులు నిండి రైతులు పంటలు పండించుకుంటున్నారన్నారు. ఈ తరుణంలో విపరీతమైన విపత్తులు రాకుండా రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం రాష్ట్రసమాచార పౌరసంబంధాలు, సినిమాఫోటోగ్రఫీ, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తిరుమలలో ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన మంత్రి సన్నిధిలో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులం దుకున్నారు. టిటిడి ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం ముందు ఉన్న అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ రోజు ఉదయం పెరుమాళ్ని ప్రాతఃకాలంలో దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.



## భరద్వాజేశ్వరునికి వెండి నాగాభరణం బహూకరణ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరునికి అనుబంధ ఆలయాల కు సంబందించి ఆభరణాల సమర్పణలో భక్తులు ముందుకు వస్తున్నారు. ఈనేపథ్యంలో మంగళవారం ఆలయానికి అనుబంధంగా ఉన్న భరద్వాజ తీర్థంలో వెలసిన భరద్వాజేశ్వరునికి ఓభక్తుడు నాగాభరణాన్ని బహూకరించారు. ఈ స్వామి మహిమాన్విదుతు భరద్వాజమహర్షి ఇక్కడ తపస్సు చేసుకొనుటకుచలమును ఏర్పాటు చేసుకున్నారు. దానినే భరద్వాజ తీర్థం అంటారు. ఇక్కడ తపస్సుకు ఏర్పాటు చేసుకున్న లింగాన్నే భరద్వాజేశ్వరుడు అంటారు. ఈ లింగం మహిమ తెలుసుకున్న తెలంగాణలోని ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన ఒగ్గ రామిరెడ్డి వారి కుటుంబసభ్యులతో కలసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తరువాత 3కిలోల 800 గ్రాముల బరువు కల్గిన సుమారు రూ.3లక్షల విలువ కల్గినో నాగాభరణాన్ని' వితరణగా అందించారు. దీనిని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా ఆలయానికి అందజేశారు. వారికి చైర్మెన్ ఆలయంలో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, పాలకమండలి సభ్యులు మున్నారాయల్, జయశ్యాం, ప్రకాశం పంతులు పాలకమండలి ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, ఆలయ పూజారి శ్రీకాంత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రూ.30లక్షలు విలువైన ఎర్రచందనం స్వాధీనం

**తిరుమల,ఆగస్టు 23ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతంలోని తిరుమలకు సమీపంలో అన్నదమ్ములబండ వద్ద ఎర్రచదనం దుంగలు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. 20 ఎర్రచందనం దుంగలు వదలి స్మగ్లర్లు పరారయ్యారు. టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి మేడా సుందర రావు, డిఎస్పీ మల్లికార్జున, ఆర్ఐ సురేష్‌కుమార్‌రఎడ్డి సిబ్బందితో కలసి సోమవారంఅర్థరాత్రి శేషాచలంలో కూంబింగ్ చేపట్టారు. రైల్వేకోడూరు మండలం అన్నదమ్ములబండ ప్రాంతంలో బాలపల్లిరేంజి మొగిలిపంటవద్ద కొందరు స్మగ్లర్ల కదలికలను గుర్తించారు. కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకు వస్తుండటాన్ని గమనించి వెంబడించారు. దుంగలను వదలి స్మగ్లర్లు పరారయ్యారు. ఈ 20దుంగలు 415కిలోలు బరువు, 30లక్షలు రూపాయలు విలువ వుంటుందని టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి తెలిపారు. అడవిలో కూంబింగ్ కొనసాగుతోందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.45 నుండి 47/DB/EE/R&B/SKL/2022-23 తేది: 18.08.2022
రహదారులు మరియు భవనముల శాఖ, శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం పరిధిలో గల శ్రీకాకుళం ఉపకార్యాలయము పరిధిలో "వార్షిక మరియు అత్యవసర మరమ్మత్తుల కొరకు" సుమారు రూ. 11.50 లక్షల విలువ గల 3 పనులకు టెండర్లు tender.apeprocurement.gov.in ద్వారా కోరడమైనది. ఫోన్ నెం. 08942-240681.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.
DIPR.No.5650/CL/Advt/1/1/2022-23 తేదీ: 23.08.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
చిట్ టెండరు నోటీసు
నెం. 49/2022-23, తేది: 18.08.2022
రహదారులు మరియు భవనముల శాఖ, శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం పరిధిలో గల శ్రీకాకుళం ఉపకార్యాయము పరిధిలో "అత్యవసర మరమ్మత్తుల మరియు వార్షిక మరమ్మత్తుల కొరకు" సుమారు రూ. 5.89 లక్షల విలువ గల 6 పనులకు అర్హత గల సివిల్ కాంట్రాక్టర్స్ నుండి బాక్స్ టెండర్లు కోరడమైనది. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు. ఫోన్ నెం. 08942-240681.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.
DIPR.No. 5651/CL/Advt/1/1/2022-23 తేదీ: 23.08.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.48/DB/EE/R&B/SKL/2022-23, తేది: 18.08.2022
రహదారులు మరియు భవనముల శాఖ, శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం పరిధిలో గల శ్రీకాకుళం ఉపకార్యాలయము పరిధిలో "అత్యవసర మరమ్మత్తుల కొరకు" సుమారు రూ.2.00 లక్షల విలువ గల 1 పనికి టెండర్లు tender.apeprocurement.gov.in ద్వారా కోరడమైనది. ఫోన్ నెం. 08942-240681.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.
DIPR.No. 5649/CL/Advt/1/1/2022-23 తేదీ: 23.08.2022

KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT NOTIFICATION
Roc No.E-20509/2022/E2 Dated: 23.08.2022
Tenders invited through ap e procurement platform for 43 works with an estimated contract value of Rs.3,88,69,404/- from the eligible contractors in the following manner.
Six Work for an amount of Rs. 37,54,961/-
Last date and time for downloading bid documents: 29.08.2022 upto 10-00AM
Last date and time for submission of bids: 29.08.2022 upto 10-30 AM
Eleven Works for an amount of Rs. 50,90,510/-
Last date and time for downloading bid documents: 03.09.2022 upto 10-00 AM
Last date and time for submission of bids: 03.09.2022 upto 10-30 AM
Twenty Five Works for an amount of Rs.1,95,57,567/-
Last date and time for downloading bid documents: 12.09.2022 upto 10-00 AM
Last date and time for submission of bids: 12:09.2022 upto10-30 AM
One Work for an amount of Rs.1,04,66,366/-
Last date and time for downloading bid documents: 08.09.2022 upto 10-00 AM
Last date and time for submission of bids: 08.09.2022 upto 10-30 AM
Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada
Mail: kkd_mplcorp@yahoo.com Call Centre Phone:0884-2357722
Further details can be seen at e' procurement market place @ www.apeprocurement.gov.in
Your's faithfully,
Sd. Kommi Ramesh,
Commissioner,
Municipal Corporation, Kakinada

వార్త

నిలబడిగడగా మాట్లాడేందుకు కాదు,
కూర్చొని వినేందుకు కూడా
ధైర్యం కావాలి.
-క్వింటన్

# విశృంఖల విద్యావ్యాపారం!

ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ఈ రాష్ట్రం, ఆ రాష్ట్రం అనికాదు. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే తంతు కొనసాగుతున్నది. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఎన్నో రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో విద్యావ్యాపారం అదుపు తప్పిపోతున్నదేమోననిపిస్తున్నది. ప్రభుత్వ ఆదేశాలను కానీ, నిబంధనలను కానీ ఏమాత్రం పట్టించుకోకుండా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రెట్టింపు చేస్తే, మరికొన్ని చోట్ల మూడునాలుగు రెట్లు పెంచిన యాజమాన్యాలు కూడా ఉన్నాయి. తెలంగాణలో కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టి అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఎబీవీపి ఎమ్మార్పిఎస్ వాటి అనుబంధ సంఘాలు మంగళవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించాయి. కార్పొరేట్ కళాశాలలు అధిక ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయని, అనుమతిలేకుండా కాలేజీలు నిర్వహిస్తున్నాయని, ఆసంఘాలు ఆరోపించాయి. విద్యాసంవత్సరం పూర్తి అయినా సర్టిఫికేట్లు ఇవ్వకుండా అధికఫీజుల కోసం వేధింపులకు గురిచేస్తుండడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని వివరించాయి. వాస్తవంగా ప్రభుత్వరంగంలో విద్యానాణ్యత తగ్గేకొద్దీ ప్రైవేట్ రంగంలో దోపిడీకి అదుపు లేకుండాపోతున్నది. ఈ దోపిడీ ఎల్‌కేజి నుంచి ఆరంభమవుతున్నది. ఎల్‌కెజికి లక్షలాదిరూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు ఇస్తున్నట్లు నామమాత్రపు రసీదులు ఇస్తున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు ఆడిగిన ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు కూడా చేస్తున్నారు. ఏయే యాజమాన్యాలు ఇలా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయో కొన్ని నిర్దిష్టమైన ఆరోపణలతో ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. తల్లిదండ్రులతో అధికారులు, మంత్రులు చర్చలు కూడా గతంలో జరిపారు. కానీ యాజమాన్యాలు మాత్రం ఈ ఫీజుల దోపిడీని తగ్గించడం లేదు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులను రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీనితో ప్రభుత్వం రూపొందించిన చట్టం కానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుండో ఉన్నా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ, ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిల్లో కూడా ఆనాడు వ్యాపార ధోరణి కన్పించేదికాదు. లాభనష్టాలతో సంబంధం లేకుండాకేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు, సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాడు లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపారధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోనీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అది కూడాలేదు. తనిఖీలు కరవైపోయాయి. సైన్స్‌లాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా, లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇదంతా ఒక ఎత్తుఅయితే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీకాదు. వాటిలో చదివే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుంది. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బాహాటంగా, పెద్దపెద్ద బోర్డులు పెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి మెప్పించి తమ పాఠశాల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. ఇక ఇంటర్ విద్య పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు పది, పన్నెండు లక్షలరూపాయలు వసూలు చేసుకుంటున్నారు. ఇక ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఎన్నోకాలేజీలు విద్యార్థులు లేక మూతపడుతున్నాయి. మరోకపక్క కొత్త కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. ఇంకొకపక్క పదిలక్షలవరకు డొనేషన్లు వసూలు చేసే కాలేజీలున్నాయి. ఇక మెడికల్ విద్య అనేది సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు దాదాపు కోటిరూపాయలకు పైనే పలుకుతున్నది. ఈ విద్యావ్యాపారం గూర్చి పాలకులకు తెలియందికాదు. అంతా బహిరంగమే. చదివినవారు, చదువుకుంటున్న వారిని ఎవరిని అడిగినా కథలుకథలుగా చెప్తారు. బాల బాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థ ను ఇంతటి దారుణపరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలను రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చూసేవారిపై ఉక్కుపాదం మోపాలి.

జ్ఞానం వంశపారంపర్య హక్కుకాదు,
ఎవరికి వారు కష్టపడి
ఆర్జించుకోవల్సిందే.



స్వామి వివేకానంద

జీవితం అంటే ఒక సమస్య
నుంచి మరొక సమస్యకు
ప్రయాణం మాత్రమే. ఏ
సమస్యలూ లేని జీవితం
ఉండదు.



వాల్టర్ స్కాట్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న నిరుద్యోగం

**దేశంలో,** రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతూ ప్రస్తుతం గత 40 ఏళ్లలో కెల్లా గరిష్టస్థాయికి చేరుకుందన్న సెంటర్ ఫర్ మానిటరింగ్ ఫర్ మానిటరింగ్ ఎకనమీ వారి వార్షిక నివేదిక ఆందోళన కలిగిస్తోంది. దేశంలో 2022 జులై 25 నాటికి 6.56 శాతమున్న నిరుద్యోగ రేటు ఆగస్టు 10 నాటికి 7.7 శాతానికి పెరిగింది. ఇది పట్టణాల్లో జులై నాటికి 8.03 నుంచి ఆగస్టు నాటికి 9.4 శాతానికి, గ్రామీణ ప్రాంతంలో5.9నుండి ఏడుశాతానికి పెరిగింది. అలాగే కరోనా సమయంలో మూతబడిన అయిదు లక్షల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఇంతవరకు తెరుచుకోకపోవడం కూడా నిరుద్యోగం పెరిగిపోవడానికి ఒక కారణం. పట్టణాలు, నగరాల్లో నిరుద్యోగ శాతంలో పెరుగుదల కనిపించింది. ఈ తరహా పరిణామాలు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, తక్షణమే నివారణ చర్యలను తీసుకోవాల్సి ఉంటుందన్న నిపుణుల హెచ్చరికలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ధరల పెరుగుదల కూడా నిరుద్యోగం పెరగడానికి కారణమని నివేదికల్లో హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ప్రజలపై ఆర్థికభారం తగ్గించడానికి, ఉపాధి అవకాశాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేయడం ఎంతో అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అనుత్పాదక ఖర్చు తగ్గించాలి!

**రాష్ట్ర ప్రభుత్వ** వివిధ శాఖలు చెల్లించవలసిన బిల్లుల బకాయిలలో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్వయంగా మంత్రులే రహదారుల మరమ్మతులకే డబ్బు లేదంటున్నారు. మరోవైపు అప్పు తీసుకురావడానికి కూడా అవకాశాలు తగ్గిపోతున్నాయి. అటు వ్యవసాయానికి, ఇంటి ఖర్చులకు కూడా రైతాంగం దగ్గర చిల్లిగవ్వ లేక గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఆదాయం పెరిగే అవకాశమే లేదు. ఈ నేపథ్యంలోప్రభుత్వం ఖర్చు గణనీయంగా తగ్గించుకోకతప్పదు. వలంటీర్ల వ్యవస్థ రద్దు, పత్రికలకుభారీప్రకటనలువంటి అనుత్పాదకఖర్చులపై దృష్టి పెట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గుంతలను పూడ్చాలి

**గ్రామాల్లో,** పట్టణాల్లో ఎక్కడ చూసినా రహదారులు గుంతలమయంగా ఉంటున్నాయి. గుంతలను పూడ్చేందుకు చాలా తగిన చర్యలు తీసుకోవడంలేదు. గుంతలమయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గుంతలను పూడ్చేలా చర్యలు చేపట్టాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రత్యేక నిధులు విడుదల చేయాలి

**ఇటీవలి** వర్షాల కారణంగా గోదావరి పరివాహక ప్రాంతం పొడవునా కొన్నివందల బడులు మునిగిపోయాయి. వాటి మరమ్మతులకు ప్రత్యేక నిధులు విడుదల చేయడం లేదు. ఆ గోడలన్నీ నానిపోయి ఉన్నాయి. రేపు బడులు తెరిచాక పిల్లల మీద ఇటుకలు పడే అవకాశం ఉంది. అన్ని పాఠశాలల్లో పెను పాములు చుట్టుకుపోయి ఉన్నాయి. ఈప్రాంతాల్లో పాఠశాలల్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల క్రమబద్ధీకరణ పేరిట వేల పాఠశాలలను మూసివేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందువలన మూతబడిన గ్రామాలలోని విద్యార్థులు మైళ్ల కొలదీ నడిచి వెళ్లి ఇతర పాఠశాలలో చదువుకునే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. కాబట్టి గ్రామాల్లోని పాఠశాలలు రద్దు చేయడంవిస్మరించాలి. ఉపాధ్యాయ నియామకాలను విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా పూర్తి చేయాలి.

- ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

### తూకాల్లో మోసాలు అరికట్టాలి

**వ్యాపారస్తులు** చేస్తున్న తూకపురాళ్ల మోసాలతో వినియోగదారులునిత్యంనష్టపోతున్నారు. ఏవ్యాపారస్తులైనా తూనికలు, కొలతల శాఖ అధికారులు ముద్రించిన రాళ్లు, ఎలక్ట్రికల్ త్రాసులలోనే విక్రయాలుజరపాలి. కానీ క్షేత్రస్థాయిలో పలుచోట్ల తూకపురాళ్లకు బదులుగా బండరాళ్లు, డబ్బాపాత్రలు తూకానికి వినియోగిస్తున్నారు. ప్రశ్నిస్తే నికరమైనతూకం రాళ్లతో సమానంగా ఉన్నాయని నమ్మబలికి మోసం చేస్తున్నారు. గత్యంతరం లేక వినియోగ దారులు తక్కువ తూకం వేసిన వాటినే తీసుకెళ్తున్నారు. ఇలా కిలోకు 200 గ్రాముల వరకు నష్టపోతున్నారు. కూరగాయలు, పండ్ల దుకాణాల వద్ద ఈ రకమైన మోసాలు ఎక్కువగాజరుగుతున్నాయి. రైతులుపండించిన ధాన్యాన్ని పొలాల్లోనే విక్రయించేటప్పుడు కూడా దళారులు బస్తాకు మూడు నుంచి ఐదు కిలోల వరకు మోసం చేస్తున్నారు. ఈ రకమైన మోసాలను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయాలి

**ఆంధ్రప్రదేశ్** ప్రభుత్వం డిజిటల్‌లైబ్రరీలు ఏర్పాటుచేసే ముందు రాష్ట్రంలో ఖాళీగాఉన్న లైబ్రేరియన్ పోస్టులు భర్తీచేయాలి. అలాగే రాష్ట్రంలో లైబ్రరీలను ఆధునీకరించి సౌకర్యా లు కల్పించాలి. విద్యార్థులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు తెచ్చేలా లైబ్రరీలను ప్రభుత్వంతీర్చిదిద్దాలి. విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అన్ని పుస్తకాలు ఒకే చోట దొరకుతాయి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మద్యం మత్తులో యువత చిత్తు!

**దేశవ్యాప్తంగా 15ఏళ్లకు పైబడిన స్త్రీ,పురుషుల్లో 20శాతం దాకా మద్యానికి బానిసలైనట్లు నిర్ధారిస్తున్న అయిదో జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఫలితాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాగుడుతో కుటుంబాల వైద్యవ్యయ భారం ఇబ్బడిముబ్బడై, ఉత్పాదకత కోల్పోయి 2011-50 మధ్య ఇండియా రూ.97.89 లక్షల కోట్లను కోల్పోనుందని అంతర్జాతీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. సరదాగా అలవాటై వ్యసనంగా పరిణమిస్తున్న మద్యపానం యువశక్తులను నిర్వీర్యంచేస్తోంది. మద్యంమత్తులో నేరాలకు పాల్పడుతున్నవారిసంఖ్య దేశీయంగా ఇంతలంతలవుతోంది. బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలు మద్యనిషేధాన్ని తలకెత్తుకున్నా అమలులో ప్రణాళికారాహిత్యంతో అసలు లక్ష్యం నీరుగారిపోతోంది. నాటుసారా, కల్తీ మద్యం పరవళ్లతో పలురాష్ట్రాల్లో పేదల ప్రాణదీపాలు కొడిగడుతున్నాయి.**



మన్నారం నాగరాజు

భారతదేశం సర్వసత్తాక సార్వభౌమ దేశంగా ఆవిర్భవించి 75ఏళ్లు అవుతున్న సందర్భం. ఆ నేపథ్యంలో ఆజాదీకా అమృతోత్సవాలు జరుపుకున్నాం. జాతి చరిత్రలో 75 సంవత్సరాలు తక్కువేమికాదు. మరి ఈ 75ఏళ్లలో మనం ఏమి సాధించాం అన్నది సమీక్షించుకొంటే మిగిలేది నిరాశ, నిర్వేదమే. తెల్లదొరలను తరిమికొట్టి స్వయం పరిపాలన తెచ్చుకొన్న దేశప్రజల ఆకాంక్షలు ఈ 75 ఏళ్లలో నెరవేరాయా? భారత జాతి సమున్నత జాతిగా ప్రపంచంలో తలెత్తుకొని నిలబడే పరిస్థితులు భారతదేశంలో ఉన్నాయా? విలువల పతనం, అవినీతి, అక్రమాలు, కుల,మత, ప్రాంత వైషమ్యాలు ఈ 75ఏళ్లలో ఎందుకింతగా పెరిగిపోయాయి? ఇందుకు కారణం ఎవ్వరు? ప్రధాన లోపం ప్రజల్లోనే ఉంది. సమాజంలో ఏమి జరిగినా, మనకెందుకులే, మనం బాగుంటే చాలు, నాలుగు రాళ్లు వెనకేసుకోగలిగితే, ఎవరెటుపోయినా, దేశం, రాష్ట్రం ఏమైనా పర్వాలేదనే ధోరణి ప్రజల్లో ప్రబలడం వల్లనే దేశానికి, జాతికి ఈ దుస్థితి పట్టింది. ఒకప్పుడు అవినీతిపరుల ముఖం కూడా చూడటానికి సమాజం ఇష్టపడేది కాదు. నేడు నిజాయితీగా ఉండేవారిని అసమర్థుడు, చేతకానివాడిలా చూసే పరిస్థితి ఏర్పడింది. లక్షల కోట్లు దోచుకొన్నా అడిగేవారు, ప్రశ్నించేవారు లేరు. విద్యావంతులు, మేధావులు కూడా అవినీతిని సాధారణ విషయంగా తేల్చేయడం విషాదకరం. ఇంటిపెద్దల తాగుడు వ్యసనం దేశవ్యాప్తంగా లక్షల కుటుంబాలను పేదరికం ఊబిలోకి నెట్టివేస్తోంది. తండ్రుల హఠాన్మరణంతో కుటుంబ పోషణ భారాన్ని తలకెత్తుకుంటున్న పిల్లలు అనివార్యంగా దూరమవుతున్నారు. వారిలో అత్యధికులు క్రమేణా మత్తుకు బానిసలుగా మారి, చదువులకు దూరమవుతున్నారు. పరిధులు దాటిన సురాసేవనంతో తీవ్ర అనారోగ్యం పాలై కట్టుకున్న భార్యలు, కడుపున పుట్టిన బిడ్డలను అనాథలుగా మిగిల్చి యుక్తవయసులోనే కన్నుమూస్తున్నారు. మద్యంకారణంగా ఇండియాలో సంవత్సరానికి 2.60లక్షల ప్రాణాలు అర్థాంతరంగా కడతేరిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ 2018లో ప్రకటించింది. ఆ మహమ్మారితో వచ్చేరోగాలు, దాని మూలంగా చోటుచేసుకునే రహదారి ప్రమాదాలు, ఆత్మహత్యలు, వంటివాటితో భారతదేశంలో యేటా అయిదు లక్షల మందికిపైగా అసువులు బాస్తున్నారని అంతర్జాతీయ వ్యాధిబార (జిబిడిఆర్) నివేదిక లోగడ లెక్కకట్టింది. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న లిక్కర్లో 45శాతం వాటా ఎపి, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళలదేనని పలు అధ్యయనాలు స్పష్టీకరిస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని పణంగాపెట్టి మరీ ప్రభుత్వాలు మద్యాదాయమత్తులో జోగుతున్నాయి. 2018-19లో ఎక్సైజ్ రాబడులు రూపేణా జనావళి నుంచి రూ.1.50 లక్షల కోట్లను పిండుకున్న రాష్ట్రాలు 2019-20లో అంతకు 16 శాతానికిపైగా ఆర్జించాయి. ఉభయ తెలుగురాష్ట్రాల్లో నిరుడు సుమారు యాభై వేల కోట్ల రూపాయల మేరకు మద్యం అమ్మకాలు పోటెత్తాయి. తెలంగాణలో గడచిన ఆరేళ్లలో మద్యపానప్రియులు వెచ్చించిన మొత్తం అక్షరాలా రూ.1.24లక్షల కోట్లు. నిరుడు మొదటి ఎనిమిది నెలల్లోనే ఎపిసర్కారు మద్యం ద్వారా రూ.14వేల కోట్ల ఆదాయాన్ని రాబట్టుకొన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. లిక్కర్‌వినియోగం, అక్రమ రవాణాలను అరికట్టేందుకంటూ రాష్ట్రప్రభుత్వం ఇటీవలధరలను తగ్గించిన దరిమిలా విక్రయాలు ఇరవై శాతం ఎగబాకినట్లు కథనాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా 15ఏళ్లకు పైబడిన



స్త్రీ,పురుషుల్లో 20 శాతం దాకా మద్యానికి బానిసలైనట్లు నిర్ధారిస్తున్న అయిదో జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఫలితాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాగుడుతో కుటుంబాల వైద్యవ్యయ భారం ఇబ్బడిముబ్బడి అయి, ఉత్పాదకత కోల్పోయి 2011-50 మధ్య ఇండియా రూ.97.89 లక్షల కోట్లను కోల్పోనుందని అంతర్జాతీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. సరదాగా అలవాటై వ్యసనంగా పరిణమిస్తున్న మద్యపానం యువశక్తులను నిర్వీర్యం చేస్తోంది. మద్యంమత్తులో నేరాలకు పాల్పడుతున్నవారి సంఖ్య దేశీయంగా ఇంతలంతలవుతోంది. బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలు మద్యనిషేధాన్ని తలకెత్తుకున్నా అమలులో ప్రణాళికారాహిత్యంతో అసలు లక్ష్యం నీరుగారిపోతోంది. నాటుసారా, కల్తీ మద్యం పరవళ్లతో పలురాష్ట్రాల్లో పేదల ప్రాణదీపాలు కొడిగడుతున్నాయి. దేశ భవిష్యత్ బాగుండాలంటే ఆదేశంలో యువత జనాభాఎక్కువగా ఉండడంతోపాటు వారు ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతోఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో యువత మద్యంమత్తులో చిత్తు అవుతోంది. మద్యంతోపాటు ధూమపానం, గంజాయి సేవించడం వంటి ఇతర వ్యసనాల ఊబిలో కూరుకుపోయింది. తాజాగా 15-24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతపై చెడు మద్యం, డ్రగ్స్, ధూమపానం తదితరవ్యసనాల ప్రభావం ఏమేరకు ఉందో వివరిస్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజాగా గణాంకాలను విడుదల చేసింది. డబ్ల్యూహెచ్‌వి లెక్కల ప్రకారం 15-19 మధ్య వయసులో ఉన్న యువత ప్రతి నలుగురిలో ఒకరు మద్యం సేవిస్తున్నారు. ఇదే వయసు గ్రూపులో ప్రతి ఏడుగురిలో ఒకరు అధికంగా మద్యం తాగుతున్నారు. 15-19 ఏళ్ల మధ్య వయస్సుల్లో డ్రగ్స్ తీసుకునేవారిలో ఎక్కువగా గంజాయిని సేవిస్తున్నారు. 15-16వయస్సులో ప్రతి 20 మందిలో ఒకరు అంటే ఐదు శాతం మేర గంజాయి సేవిస్తున్నారు. 13-15 ఏళ్ల వయసు వారిలో 10 మందిలో ఒకరు ధూమపానం చేస్తున్నారు. అనేక ఆరోగ్యసమస్యల బారినపడి 14-19 మధ్యఅమ్మాయిల్లో ప్రతి వెయ్యి మందిలో 41 మంది గర్భం దాలుస్తున్నారు. ఆ వయసులో గర్భం దాల్చడంతో అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చిన్న వయసులో పిల్లలకు జన్మనివ్వడంతో పుట్టిన పిల్లల పెంపకం సరిగా ఉండడం లేదు. ఇక యువతలో ఎక్కువ మంది ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, ఈతరాక నీటిలో పడిచనిపోతున్నారని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది. ఇక అబ్కారీ ఆదాయమే లక్ష్యంగా సర్కారు ముందుకుపోతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఏడేళ్లలో నాలుగుసార్లు మద్యం రేట్లను పెంచింది. 2015లో ఎనిమిది శాతం, 2017లో 10 శాతం వరకు పెంచింది. 2019 డిసెంబర్‌లో 20 శాతం, ఆ తర్వాత 2021 మేలో కరోనా సమయంలో మరో 22 శాతం దాకా పెంచింది. కరోనా సమయంలో అన్ని రాష్ట్రాల్లో పెంచిన సెస్సు ఆ తర్వాత తీసేసినా మన రాష్ట్రంలో మాత్రం కంటిన్యూ చేస్తున్నారు. దీన్ని కరోనా సెస్ అని చూపకుండా ఇతర పన్నుల్లో కలిపేశారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మద్యంపై మన రాష్ట్రంలో ఎక్కువగా వసూలు చేస్తున్నారు. చీప్ లిక్కర్ ధర విషయంలో మన రాష్ట్రానికి, కర్ణాటక రాష్ట్రానికి నలభై, యాభై రూపాయల తేడా ఉంది. లిక్కర్ టాక్స్‌లు, లైసెన్స్‌ఫీజులు, అప్లికేషన్ ఫీజులు, డిస్టలరీస్ లైసెన్స్ ఫీజులు కూడా మనదగ్గర ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణ వచ్చాక లైసెన్స్, అప్లికేషన్ ఫీజు డబుల్, ట్రిపుల్ చేశారు. దాంతోపాటు అర్ధరాత్రి దాకా అమ్ముతున్నారు. ఖజానాకు మద్యంతో మస్తు ఆమ్దానీ వస్తున్నా ఇంకా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్లు పెడుతున్నది. వైన్ షాపులకు అర్ధరాత్రివరకు అనుమతి ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి రెండేళ్లకోసారి ఎక్సైజ్ పాలసీ మారుతుంది. 2019 నవంబర్ నుంచి 2021 అక్టోబర్ వరకు ఉన్న పాలసీని కరోనా, ఇతర కారణాలతో నవంబర్ ఆఖరి వరకు పొడిగించారు. ప్రస్తుత రాష్ట్రవ్యాప్తంగా 2,216వైన్ షాపులు నడుస్తున్నాయి. ఈ రెండేళ్లల్లో రూ.54,583 కోట్ల విలువైన లిక్కర్ సేల్ అయింది. రెండేళ్లలో లిక్కర్‌పై ట్యాక్సుల రూపంలో ప్రభుత్వానికి ఇంచుమించుగా రూ.38,200 కోట్ల రెవెన్యూ సమకూరింది. ఇది కాకుండా వైన్‌షాపుల లైసెన్స్‌ఫీజు, అప్లికేషన్ల ఫీజుతో మరోమూడువేల కోట్ల దాకా వచ్చింది. స్వరాష్ట్రంలో విద్యా, వైద్యంపై ఖర్చు పెరగాల్సిన నేపథ్యంలో ఈ విధంగా లిక్కర్ను ప్రోత్సహించడం దురదృష్టకరం. ●

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగనభట్ల

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతేఅవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టిగడ్డలా ఉంటుంది భూమి. భూమి మీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. నీరు మూడు రూపాలలో ఉంటుంది. ఘనరూపం అంటే మంచుగడ్డల రూపంలోను, ద్రవ రూపం సముద్రాలు, నదులు, తాటకములు మొదలగునవి. వాయు రూపంలో భూమండలంపై 71శాతానికిపైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థాలతోను, విషపూరిత రసాయన పదార్థాలతోను నీరు కలుషితమవుతున్నది. అలా కలుషితమైన జలము, జలచక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థాలను, అనగా రసాయన పదార్థాలను కూడా కలుపుకొని వాయురూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్షరూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినప్పుడు రంగులలో వర్షం కురవడం, ఆమ్లవర్షాలు కురవడం సర్వసాధారణం. దాంతో ప్రకృతికి అపార నష్టం జరుగుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి. ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త ద్రావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవరసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్ల నడిచిపోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచినీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగునీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహుదూరం కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లి తాగునీటిని తెచ్చు



కునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటివనరులలో 99 శాతం ఉన్నది ఉప్పునీరే. ఇది 97శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి పనికొచ్చే నీరు ఒకశాతం మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86 శాతం, నదుల్లో 0.02 శాతం ఉండగా మిగిలినవి భూగర్భజలాలు. ప్రపంచవ్యాప్తంగా తాగడానికి ఉపయోగపడే నీరు 0.3శాతం మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా నీటిని వృథా చేస్తున్నాం. నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ (కెమికల్ బాత్), వాటితోనే స్నానాలు చేస్తారనీ, దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని, తలంటుకోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడిగుండుతో జీవిస్తారనీ, స్త్రీ,పురుషులందరూ రోజూ తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు. భారత్‌లో సింధునాగరికత, ఈజిప్టు లో నైలునది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీతీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. భారత చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించుకోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి నిలువ తెలుసుకునుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతలిస్తారు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యం ఇవ్వాలి. ●

# ఆ 11 మంది ఖైదీల విడుదల అమానవీయం

మామిండ్ల రమేష్‌రాజా

ఇది నాది అన్న చోట నమ్మకం, విశ్వాసం కోల్పోవాల్సి వస్తుంది. న్యాయం జరిగింది అనుకొని మనసు కుదుటపడేలోపే అన్యాయం జరుగుతూపోతుంది. దోషులు నిర్దోషులవుతున్నారు. బాధితురాలికేమో తాను దోషిగా మారటం, భయం, అభద్రతా, మనోవ్యధతో కూడిన జీవిత కాలం శిక్ష కానుకగా అందుతుంది. ఆమెకు అండగా నిలబడినోళ్లు ఊచలు లెక్కించాల్సి వస్తుంది. ఇది 75ఏళ్ల స్వతంత్ర భారతంలో ఘనంగా జరుపుకుంటున్న ఆజాదీకా అమృత్ ఉత్సవాల వేళ అమలైన శాసనం. గుజరాత్‌కు చెందిన బిల్కిస్ బానో సామూహిక లైంగికదాడి, హత్యలు, హత్యాచారం కేసుల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్న 11 మందిని ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న క్షమాభిక్ష పెట్టి విడుదల చేసింది. 2002లో దేశవ్యాప్తంగా గుజరాత్‌లో జరిగిన మారణహోమం గురించి తెలియనివారుండరు. ఒకే కుటుంబంలో ఏడుగురిని క్రూరంగా చంపేశారు. తల్లిని, బిడ్డని లైంగిక దాడి చేసి హత్య చేశారు. అదే ఘటనలో లైంగిక దాడికి గురైన ఐదు నెలల గర్భవతి బిల్కిస్ బానో చనిపోయింది అనుకుని వదిలేసి వెళ్లారు. ఆమె మూడేళ్ల పాప తలను రాళ్లతో పగులకొట్టిచంపారు. ఈ అమానవీయ ఘటన ఆనాడు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కేసు విషయంలో జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించింది. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా గుజరాత్ నుంచి మహారాష్ట్రకు కేసు బదిలీచేయబడింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కోర్టు ఆరేళ్ల విచారణ తర్వాత నేరనిర్ధారణ చేసి జనవరి 21, 2008న 11 మందికి జీవిత ఖైదు విధించింది. దీనిని ముంబై హైకోర్టు, సుప్రీంకోర్టు సమర్థించాయి. గోద్రా ఘటన సమయంలో నరేంద్రమోడీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు వారిని విడుదల చేసే సమయంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా ఉండటం గమనార్హం. వచ్చే ఏడాది ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వీరిని విడుదల చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. 1992 యాక్ట్ ప్రకారం విడుదల చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం 2012 సుప్రీంకోర్టు సూచనలు పట్టించుకోలేదు. సిబిఐని సంప్రదించలేదు. సలహాలు తీసుకోలేదు. సిబిఐ విచారణ జరిగిన నేరస్తుల విషయంలో ఖైదీలను విడుదల చేయరు. కానీ ఆ రాష్ట్ర



కాషాయ పాలకుల సత్ప్రవర్తన పేరుతో ఖైదీలకు రెమిషన్ను కల్పించారు. దానిని తక్షణమే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మూకదాడులు చేసే విచ్ఛిన్నకర, ఉన్మాదశక్తులకు బలాన్ని, భరోసా కల్పించే చర్యల్లో భాగంగా దీనిని చూడొచ్చు. వచ్చే ఎన్నికల్లో మైనార్టీలుగా ఉన్న ప్రజానీకానికి వీరి విడుదల హెచ్చరిక లాంటిదే. నయానోభయానో లొంగదీసి అధికారాన్ని చేజిక్కించుకునే కుట్రలు ప్రారంభమయ్యాయి. జైలు నుంచి విడుదలైన ఉన్మాద మూకను విశ్వహిందూ పరిషత్, మనువాదులు పూలమాలలతో స్వాగతించారు. సన్మానాలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలతో రాఖీలు కట్టించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవం అంటూ నవ్విపోదురు కాగా నాకేటి సిగ్గు అన్నట్లు వారి ప్రవర్తన వికాట్టహాసం చేస్తోంది. సభ్య సమాజం తలదించుకునేలా ఈ మృగాల విడుదల చేసే సమయంలో ఎర్రకోట నుంచి ఏలికలు నారీశక్తి గురించి ప్రగల్భాలు పలికారు. ఇప్పటికే ఆరువేల మంది పౌరులు, మహిళా సంఘాలు, హక్కుల కార్యకర్తలు సుప్రీం కోర్టుకు లేఖరాశారు. న్యాయంపట్ల మహిళల విశ్వాసాన్ని పెంపొందించాలని, 11 మంది దోషులకు రెమిషన్ రద్దుచేయాలని, వారిని శిక్ష అనుభవించేందుకు తిరిగి జైలుకు పంపాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఇలాంటి రోజు వస్తుందని బిల్కిస్‌బానో కలలో కూడా ఊహించి ఉండరు. ఇప్పుడు ఆమె భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. ఆమె కండ్లముందు ఖైదీలు తమ అధికారాన్ని, కండకావరాన్ని ప్రదర్శించక ఉండరు. అందుకే మనువాదులొస్తున్నారు జాగ్రత్త! వారి నుంచి తప్పించుకోండి. ఒక్కో ఊరు ఉన్నావో అవుతుంది. మరో ఊరు కథువాగా మారుతుంది. హత్రాస్ లాంటి ఘటనలు మనల్ని చుట్టుమేట్టేస్తాయి. మనువాదుల వికృత రాక్షసక్రీడలు నవ భారతంలో నిత్యం నాట్యం చేస్తాయి. అధికారానికి ధర్మం కొత్త భాష్యం చెబుతుంది. బిల్కిస్ బానో నోట జవాబు దొరకని మిలియన్ డాలర్ల ప్రశ్న? 'నా ఒక్క దాని కోసమే కాదు, న్యాయస్థానాల్లో న్యాయం కోసం పోరాడుతున్న మహిళలందరికోసం. ప్రశాంతంగా, నిర్భయంగా జీవించే నా హక్కును తిరిగి ఇవ్వాలి అంటుంది ఆమె. ప్రశ్నించే గొంతుకలపై ఉపా లాంటి నల్లచట్టాలు ప్రయోగించి వ్యవస్థీకృత హత్యలకు పాల్పడుతున్న వారి నుంచి బిల్కిస్ బానో అడుగుతున్న న్యాయాన్ని తిరిగి ఆశించడం అత్యాశ అవుతుందేమో! ●

(రచయిత: రాష్ట్రకార్యదర్శి, సీపీఐ(యం.యల్) లిబరేషన్ తెలంగాణ)

# ఢిల్లీ ఎయిమ్స్ ఉద్యోగులపై మనీలాండరింగ్ కేసు

## 2.9 కోట్ల బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు జప్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మంగళవారం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆప్తమాలజి విభాగంలో జరిగిన అవకతవకలపై ఇద్దరు ఉద్యోగులకు చెందినరూ.3.68 కోట్ల రూపాయల బ్యాంకు డిపాజిట్లు, ఇతర స్థిరాస్తులను జప్తుచేసింది. కొవిడ్ వ్యాప్తిసందర్భంగా ఎయిమ్స్ లోని అప్తమాలజీ కేంద్రంలో పలు లోపాలు వెలుగులోకి వచ్చాయని ఇడి నిగ్గుతేల్చింది. మహమ్మారి వ్యాప్తి సమయంలో ఒక కంపెనీకి చెల్లింపులు విడుదలయ్యాయని అయితే ఆ కంపెనీ లినెన్ ఇతర నిల్వ ఉత్పత్తులేవీకూడా సరఫరా చేయకుండానే చెల్లింపులు జరిపారని గుర్తించింది. ఎయిమ్స్‌లోని డా.రాజేంద్రప్రసాద్ సెంటర్ ఫర్ ఆప్తాల్మిక్ సైన్సెస్‌లో ఈ లోపాలు కనిపించాయి. ఢిల్లీపోలీసులు దాఖలుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి అధికారులు మనీలాండరింగ్‌కేసులు దాఖలుచేసారు. ఇందుకు సంబంధించి ఎయిమ్స్ ఉద్యోగి బిజేందర్‌కుమార్ మరికొందరిపై కేసులునమోదుచేసారు. కరోనాకాలంలో స్నేహ ఎంటర్‌ప్రైజెస్‌కు ఎలాంటి ఉత్పత్తులు సరఫరాలేకుండానే చెల్లింపులుజరిపారని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. బిజేంద్రకుమార్ ఈ విభాగంలో అడ్మిన్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆర్‌పిసి చీఫ్ డా.అతుల్‌కుమార్‌కు అసిస్టెంట్‌గాపనిచేస్తున్న వ్యక్తి సాయంతో బోగస్ ఇండెంట్లు సృష్టించారు. అలాగే బోగస్ సరఫరా ఉత్తర్వులు కూడా సృష్టించి స్నేహ ఎంటర్‌ప్రైజెస్‌కు చెల్లింపులు జరిపినట్లు తేలింది.



ఈ వ్యవహారంలో కుమార్ నకిలీ డెలివరీ చలాన్లు సృష్టించాడు. వాటిలో తనిఖీ నోట్లు కూడా ఉన్నాయి. తద్వారా 13.43 కోట్లు సంస్థకు విడుదలయ్యే విధంగా కృషిచేసాడు. ఇందులో కొంతమొత్తం వెచ్చించి 70 లక్షలతో రెండు స్థిరాస్తులను కూడా కొనుగోలుచేసాడు. స్నేహ ఎంటర్‌ప్రైజెస్ యజమాని స్నేహారాణి ఈ మొత్తా లను తన సొంతఖాతాలకు మళ్లించి ఈ వ్యవహారంలో కుమ్మక్కయిన వారికి చెల్లింపులు జరిపినట్లు ఇడి వెల్లడించింది. స్థిరాస్తులతోపాటు 2.98 కోట్లవరకూ ఉన్న స్నేహ ఎంటర్‌ప్రైజెస్ బ్యాంకు డిపాజిట్లుకూడా జప్తుచేసిన ఇడి మనీలాండరింగ్ కింద కేసునమోదుచేసి దర్యాప్తులుజరుపుతోంది.

## రాజ్యాంగ ధర్మాసనానికి శివసేన వైరివర్గాల పిటిషన్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** మహారాష్ట్రలో సంభవించిన రాజకీయ పరిణామాలు తదనంతరం రెండుగ్రూపులు సుప్రీంకోర్టులో పలు పిటిషన్లను దాఖలుచేయడంతో సుప్రీంకోర్టు మంగళవారం రెండువర్గాల వాదనలను విచారించేందుకు పూర్తిస్థాయి రాజ్యాంగధర్మాసనానికి నివేదించింది. ఐదుగురుసభ్యులున్న రాజ్యాంగ ధర్మాసనం శివసేన వైరివర్గాలపిటిషన్లను విచారించాల్సి ఉంది. పార్టీ ఫిరాయింపు, విలీనం, అనర్హతలపై పిటిషన్లు దాఖలయిన సంగతి తెలిసిందే. రాజ్యాంగధర్మాసనం విచారణకు గురువారం ఈ పిటిషన్లను జాబితాచేయాలని, అలాగే ఎన్నికల సంఘం కూడా ఈలోపు ఎలాంటి ఉత్తర్వుల జారీచేయవద్దని ఆదేశాలు జారీచేసింది. వైరి వర్గం ఏక్‌నాథ్‌షిండే తమదే అసలైన శివసేన అని పార్టీ గుర్తు తమకే కేటాయించాలని కోరుతూ పిటిషన్ దాఖలుచేసింది.



చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ పిటిషన్లను అన్నీ రాజ్యాంగపరమైన అంశాలతో ముడి పడి ఉందని, రాజ్యాంగంలోని పదో అధికరణానికి సంబంధించినవి కావడంతో స్పీకర్, గవర్నర్, న్యాయవ్యవస్థ సమీక్షకు అవసరమవు తున్నందున రాజ్యాంగ ధర్మాసనం విచారణ అనివార్యమని వెల్లడించారు. నబామ్ రెబియా కేసుకు సంబంధించి రాజ్యాంగంలోని పదో అధికరణం వివాదాస్పదం అయిందని, అందువల్లనే పూర్తిస్థాయి విచారణకు సంబంధించి రాజ్యాంగధర్మాసనం విచారణ అవసరం అవుతున్నదని పేర్కొన్నారు. ఎన్వీరమణ అధ్యక్షతన ఉన్న బెంచ్‌లో కృష్ణ మురారి, హిమాకోహ్లిలు కూడా ఉన్నారు. రాజ్యాంగదర్మాసనానికి నివేదించిన తర్వాతనేఎన్నికల సంఘం పార్టీ గుర్తుకేటాయింపు, ఎవరికి పార్టీ చెందుతుందన్న అంశాలపై బెంచ్‌నిర్ణయిస్తుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. స్పీకర్ తొలగించడంవల్ల అనర్హత పిటిషన్ల విచారణకు అడ్డంకులు కల్పించినట్లవుతుందా అనే అంవంపై విచారణచేయాల్సి ఉందనిసూచించారు. రాజ్యాంగ అధికరణం 32, 226 ప్రకారం చూస్తే అనర్హత విచారణలక్రమంలో ఒక వ్యక్తి లేదా ఎన్నికైన ప్రజాప్రతినిధి చర్యల కారణంగా కోర్టు ఆతడిపై అనర్హత వేటు వేస్తుందా అనేది పరిశీలనచేయాలిసన ఉందని బెంచ్ వెల్లడించింది. అలాగే సభలో ప్రస్తుతం అనర్హత పిటిషన్లు ఏదశలో ఉన్నాయన్న అంశంకూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. మహారాష్ట్రలోని ఇటీవల తలెత్తిన రాజకీయ సంక్షోభానికి సంబంధించి దాఖలయిన పెండింగ్ పిటిషన్లను కూడా విచారిస్తుందని సుప్రీం బెంచ్ వెల్లడించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 8586, మృతులు 48

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,57,546

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ఆగస్టు23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8586కేసులు నమోదయ్యాయి.48మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,57,546కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,33,624మంది కోలుకోగా 96,506మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,416కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 80,85,566కి చేరగా,79,25,645మంది వరకు కోలుకున్నారు.1,48,196మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 67,45,310కి చేరింది.అందులో 66,66,731మంది కోలుకున్నారు.70,719మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,42,099కి చేరింది.అందులో 39,91,342మంది కోలుకున్నారు.40,216మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,63,913కి చేరింది.అందులో 35,20,038మంది కోలుకున్నారు.38,033మంది మరణించారు.

## భారీ కుట్ర విఫలం!



### ప్రధాని మోడీ పర్యటనకు ముందు

### పంజాబ్‌లో భారీగా ఆయుధాలు లభ్యం

**ఛండీగఢ్, ఆగస్టు 23:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పంజాబ్ పర్యటన ఏర్పాట్లను అధికారులు శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా భద్రతాదళాలు భారత్-పాక్ పరిహద్దుల వద్దచేపట్టిన తనిఖీల్లో భారీ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స (బిఎస్ఎఫ్) పంజాబ్ పోలీస్ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం మంగళవారం అత్యాధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ పాకిస్థాన్ నుంచి భారత్‌లోకి అక్ర మంగా తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దు భద్రతా దళం పంజాబ్ లోని భారత్-పాకిస్థాన్ సరిహద్దులో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో సరిహద్దు నుంచి అక్ర మంగా తరలిస్తున్న ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది తెల్లవారుజామున, సీమా బాల్ సిబ్బంది ఫిరోజ్ పూర్ సెక్టార్ నుంచి ఆరు మ్యాగజైన్‌లతో కూడిన మూడు ఎకె సిరీస్ రైఫిల్స్, నాలుగు మ్యాగ జైన్‌లతో కూడిన రెండు ఎం3 సబ్-మెషిన్ గన్ లు, రెండు మ్యాగజైన్‌లతో రెండు మ్యాగ జైన్ లను తెల్లవారుజామున స్వాధీనం చేసు కున్నారు. ఈ ఆయుధాలు పాకిస్థానన నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ పంజాబ్ పర్య టన సందర్భంగా రాష్ట్రంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాని మోడీ మొహాలీ పర్యటన పంజాబ్ పోలీసులు ఆదివారం భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు వాహనాల తనిఖీలు చేశారు. ఆగస్టు 24న మొహాలీలోని ముల్లన్‌పూర్‌లో హోమీ భాభా కేన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌ను ప్రధాని ప్రారంభించనున్నారు.

## యాసిన్‌మాలిక్ హాజరుకు జమ్ముకోర్టు నో!

**శ్రీనగర్,ఆగస్టు 23:** కేంద్ర మాజీ మంత్రి కుమార్తె కిడ్నాప్‌కేసులో సాక్షులందరినీ క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు తనను కోర్టుకు వ్యక్తిగతంగా హాజర య్యేందుకు అనుమతించాలని కాశ్మీర్ వేర్పాటువాద నాయకుడు యాసిన్ మాలిక్ చేసిన అభ్యర్థనను జమ్ముకోర్టు తోసిపుచ్చింది. కేంద్ర మాజీ మంత్రి ముఫ్తీ మహ్మద్‌సయీద్ కుమార్తె రుబైయా సయీ ద్‌ను 1989లో కిడ్నాప్‌చేసిన సంగతి తెలిసిందే. ఈ కిడ్నాప్‌చేసిన నిందితుల్లో యాసిన్ మాలిక్ కూడా



ఉన్నారని రుబైయా సయీద్ కోర్టుకు తెలిపింది. ఈమేరకు ఆమె కోర్టులో వాంగ్మూలం ఇచ్చింది. అయితే ఆమెను క్రాస్ ఎగ్జామినేషన్‌చేసేందుకు కోర్టుకు హాజరయ్యేందుకు తనను అనుమతించాలన్న యాసిన్ విజ్ఞప్తిని కోర్టు అంగీకరించలేదు. అంతేకాకుండా సయీద్‌కు కోర్టుకు హాజరుకావాలని బెయిలబుల్ వారంట్ జారీచేసింది. గత నెలలో జరిగిన విచారణలోనే మాలిక్‌ను తనను కిడ్నాప్‌చేసిన వారిలో ఉన్నారని గుర్తించింది. సిబిఐ కౌన్సెల్ వివరాలప్రకారం జమ్ముకోర్టు మాలిక్ అభ్యర్థనను తోసిపుచ్చింది. ఇందుకు సంబంధించి హైకోర్టు ఈ కేసులో ఉన్న నిందితులందరినీ వర్చువల్ విధానంలోనే విచారణచేయాలంది. ఈ ఆదేశాలకు యాసిన్‌కు అనుమతివ్వలేమని జమ్ము కోర్టు వెల్లడించింది. వచ్చే వాయిదా సెప్టెంబరు 21వ తేదీన హాజరుకావాలని రుంబైయ్యా సయీద్‌కు వారంట్ జారీచేసింది.

# సకాలంలో నిర్ణయాలు తీసుకోని ప్రభుత్వం



## నాట్కాన్ సదస్సులో కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** దేశంలో మౌలికవసరులన్నీ ఉన్నాయని, అందుకు తగిన టెక్నాలజీ కూడా అందుబాటులో ఉందని, భారత్‌లో భవిష్యత్తు మౌలికవసరులరంగం అత్యంత పటిష్టంగా ఉందని, ప్రభుత్వం సకాలంలో నిర్ణయం తీసుకుంటే అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రభుత్వం సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడమే ఒక సమస్య అని గడ్కరీ పేర్కొన్నారు. ఇటీవలికాలంలో గడ్కరీ కేంద్ర ప్రభుత్వంపై పరోక్షంగా చురకలు అంటిస్తున్న సంగతి తెలిసిందే. తాను పాల్గొనే ప్రతి వేదికపైనా ప్రభుత్వ యంత్రాంగంపై చురకలు వేస్తూనే ఉన్నారు. నితిన్ గడ్కరీకి, ప్రధానిమోడీమధ్య అంతరాలు పెరుగుతున్నట్లు ఈ వ్యాఖ్యలు స్పష్టంచేస్తున్నాయి. రెండు రోజుల క్రితమే ప్రధానిమోడీ దేశంలో ఇపుడు అన్నింటా విజయవంతం అవుతున్నామని, అనేక మైలురాళ్లు దాటుకుని వస్తున్నామని, ఇపుడు అమృతకాలం నడుస్తోందని అంటే స్వర్ణయుగం కొన సాగుతోందని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందుకు భిన్నంగా కేంద్ర మంత్రి గడ్కరీ నాట్కాన్2022 సదస్సులో పాల్గొనిచేసిన వ్యాఖ్యలు ఇపుడు ఇద్దరిమధ్య అంతరాలను స్పష్టంచేస్తున్నాయి. కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్ల సంఘం నిర్వహించిన సదస్సులో గడ్కరీ పాల్గొని చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఎన్‌డిఎ నేతల్లో ఆలోచనలను పెంచాయి. బిజెపి నేతలు మాత్రం ఏ ఒక్కప్రభుత్వంపైనా గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేయలేదని, సహజధోరణిలో ప్రభుత్వాలపై చేసారని సమర్థిస్తున్నారు. గత వారం లోనే గడ్కరీని బిజెపి పార్లమెంటరీ బోర్డునుంచి తప్పించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి బిజెపి జాతీయ అధ్యక్షులుగా పనిచేసిన వారు ఈ శక్తివంతమైన బోర్డులో కొనసాగుతున్నారు. రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా వంటి వారు ఉన్న బోర్డులో గడ్కరీని తప్పించడం కొంత ఆయనకు నచ్చకపోయినప్పటికీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన బలమైన నాయకునిగా గుర్తింపు పొందిన గడ్కరీ ఇటీవలికాలంలో చేస్తున్న వ్యాఖ్యలు అధికార బిజెపికి చురకలు అంటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో నేటి రాజకీయాలు ఎక్కువగా పవర్‌ప్లేతో కూడుకుంటున్నాయని, కొన్ని సందర్భాల్లో రాజకీయాలనుంచి నిష్క్రమించాలన్న ఆలోచనలు కూడా వస్తుంటాయని అన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి దివంగత ప్రధాని వాజ్‌పేయి, ఎల్‌కె అధ్వాని, దీన్‌దయాల్ ఉపాధ్యయలే కారణమని వారి కృషివల్లనే నేడు దేశంలోను, కొన్ని రాష్ట్రాల్లోను బిజెపి అధికారంలోకి రాగలిగిందని చెప్పారు. 1980లో ముంబయిలో జరిగిన బిజెపి సదస్సులో వాజ్‌పేయి వ్యాఖ్యలను ప్రస్తావించారు. అంధకారం అదృశ్యం అవుతుందని, రవి ఉదయిస్తాడని, కమలం ప్రకాశిస్తుందని ఆరోజు వస్తుందని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఆసదస్సులో తాను కూడా ఉన్నానని, ప్రతి ఒక్కరు ఆ ప్రసంగం విన్నారని ఆరోజు అటల్‌జీ, అధ్వానిజీ, దీన్‌దయాల్‌జీ చేసిన కృషి కారణంగానే ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలోని కొన్ని రాష్ట్రాల్లోను, కేంద్రంలోను బిజెపి అధికారంలో ఉందన్నారు.



## హర్యానా బిజెపినేత సోనాలి ఫొగట్ గుండెపోటుతో మృతి

**ఛండీఘర్,ఆగస్టు 23:** హర్యానా రాష్ట్ర బిజెపి నాయకురాలు, నటి సోనాలి ఫొగట్ తీవ్ర గుండెపోటు కారణంగా సోమవారం రాత్రి పొద్దుపోయాక హఠాన్మరణం చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తన సిబ్బందితోకలిసి గోవాకువెళ్లిన సమయంలోనే ఈ విషాదంచోటుచేసుకుంది. బిగ్‌బాస్ 14 కంటెస్టెంట్‌గా ఆమెనుప్రేక్షకులు ఇప్పటికీ గుర్తుంచుకుంటారు. ఆ తర్వాత ఆమెకు ఎంతోప్రజాదరణ లభించింది. టిక్‌టాక్‌లోనూ ఆమె ఎంతో పాపులర్‌స్టార్. 2019 హర్యానా ఎన్నికల్లో అదంపూర్‌నుంచి బిజెపి టికెట్‌పై ఆమె రాష్ట్ర శాసనసభకు పోటీచేసి ఓటమి చెందారు. ఇటీవలే కాంగ్రెస్‌నుంచి బిజెపిలో చేరిన ఆమె కులదీప్ బిష్ణోయ్‌పై ఆమె అప్పట్లో పోటీచేసారు. ఏక్ మా జో లాఖన్‌కే లియే బనీ అమ్మ అనే టివిసీరియన్‌లో 2016లో మొట్టమొదటిసారి సోనాలి నటించింది. తర్వాతకూడా పలుచిత్రాల్లో కనిపించింది. 2016 డిసెంబరులో 42 ఏళ్ల భర్త సంజయ్ ఫొగట్‌ను కోల్పోయింది. వ్యవసాయ క్షేత్రంలో అనుమానాస్పద రీతిలో ఆయన మరణించారు. సోనాలికి ఒక కుమార్తె ఉంది. కాగా ఫొగట్ మృతిపై సోదరి సంచలన వ్యాఖ్యలు చేసారు. తన సోదరి మృతి అను మానాస్పదంగా ఉందని, ఫుడ్‌పాయిజన్‌వల్లే సోనాలి తీవ్ర అనారోగ్యానికి గురయ్యా రన్నారు.

## అధ్యక్ష పదవిపై రాహుల్‌ను ఒత్తిడిచేయకూడదు

### మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని రాహుల్ గాంధీపై ఒత్తిడి తీసుకురావడం మంచిది కాదని పార్టీ సీనియర్‌నేత మధ్యప్రదేశహ మాజీసిఎం దిగ్విజయ్‌సింగ్ పేర్కొన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ముందురోజే కాంగ్రెస్ అధ్యక్షబాధ్యతల స్వీకరణపై రాహుల్ తన మనసు మార్చుకోవాలని చేసిన విజ్ఞప్తిపై దిగ్విజయ్‌స్పందించారు. కాంగ్రెస్ అధ్యక్షబాధ్యతలు స్వీకరించేందుకు రాహుల్ గాంధీకి ఇష్టం లేకుంటే మనం ఒత్తిడి చేయకూడదని అన్నారు. అయితే రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. అయితే 2019 ఎన్నికల తర్వాత ఆయన కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు తిరస్కరించడంతో అప్పటినుంచి అధ్యక్షపదవిపై సందిగ్ధత అలుముకుంటూనే ఉంది. వచ్చే నెల 20వ తేదీలోపు కాంగ్రెస్ పార్టీ కొత్త చీఫ్‌ను ఎన్నుకోవాల్సి ఉండగా పార్టీశ్రేణులు మాత్రం రాహుల్ గాంధీయే మళ్లీ బాధ్యతలుచేపట్టాలన్న డిమాండ్ అత్యధికంగా వినిపిస్తోంది. రాహుల్‌గాంధీ బాధ్యతలుచేపట్టాలన్న అభ్యర్థన దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిందేనని అయితే ఆ నిర్ణయం రాహుల్‌గాంధీ వైఖరిపై ఆధారపడి ఉందని, ఎవ్వరినీ ఎలా ఒత్తిడచేయగలమని మేం అందరినీ ఇందుకు సంబంధించి సమాన ప్రాతినిధ్యం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. పార్టీ భవిష్యత్తు ప్రకాశించాలన్నదే మా అభిమతమని ఆయన అన్నారు. ముందురోజే అశోక్ గెహ్లోత్ రాహుల్‌ను పార్టీ అధ్యక్ష బాధ్యతలుచేపట్టాలని విజ్ఞప్తిచేసిన సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ పార్టీ అధ్యక్షుడుగా రానిపక్షంలో దేశంలోని కాంగ్రెస్ వాదులకు నిరాశేనని ఆయన అనేకమంది నేతలు, కార్యకర్తలు ఇళ్లకే పరిమితం అవుతారని, పార్టీపరంగా అందరూ బాధపడాల్సి ఉంటుందన్నారు.



తనంత తానుగానే రాహుల్ ఈ పదవికి అంగీకారం తెలపాలని దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్‌కార్యకర్తల సెంటిమెంట్‌ను పరిగణనలోనికి తీసుకుని రాహుల్ ముందడుగువేయాలని సూచించారు. గెహ్లోత్‌సైతం ఇదే భావన వ్యక్తంచేసారు. రాహుల్ పార్టీ అధ్యక్షుడు కావాలన్నదే ఏకాభిప్రాయమని మరో నిర్ణయానికి తావులేదని అన్నారు. అందువల్ల ఆయన అంగీకరించ ాల్సిందేనని అన్నారు. గాంధీ లేక గాంధీయేతర కుటుంబ వాదన ఇపుడు అనవసరమని పార్టీపరమైన బాధ్యతలకు ఈ భావన అవసరం లేదన్నారు. గాంధీయేతర కుటుంబాలనుంచి పార్టీ అధ్యక్షబాధ్యతలుచేపట్టాలన్న ప్రతిపాదనలపై రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్ పేరు కూడా ఇపుడు చక్కర్లు కొడుతోంది.

## భారత విద్యార్థులకు గుడ్‌న్యూస్..

### వీసాల జారీపై చైనా కీలక ప్రకటన

**బీజింగ్, ఆగస్టు 23:** కరోనా మహమ్మారి కారణంగా విధించిన లాక్‌డౌన్‌తో చైనా నుంచి వందల మంది భారత విద్యార్థులు స్వదేశానికి తిరిగి వచ్చారు. కొవిడ్ ఆంక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో దాదాపు రెండేళ్లుగా ఇక్కడే ఉండిపోయారు. తాజాగా వీసాలపై నిరీక్షణకు తెరదించుతూ భారత విద్యార్థులకు చైనా శుభవార్త అందించింది. దాదాపు రెండేళ్ల తర్వాత తిరిగి చైనాకు వెళ్లేందుకు వీసాలు జారీచేసే ప్రణాళిక చేస్తున్నట్లు ప్రకటించింది. స్టూడెంట్ వీసాలతో పాటు బిజినెస్ వంటి వివిధ కేటగిరీల వీసాలుకూడా జారీచేయనున్నట్లు చైనా విదేశాంగ శాఖ ట్వీట్‌చేసింది. 'భారత విద్యార్థులకు శుభాకాంక్షలు. మీ సహనం విలువైనదని రుజువైంది. నేను నిజంగా మీ ఉత్సాహాన్ని, సంతోషాన్ని పంచుకోగలను. తిరిగి చైనాకు వచ్చేందుకు స్వాగతం' అంటూ ట్వీట్ చేశారు చైనా విదేశాంగ శాఖ ఆసియా వ్యవహారాల కౌన్సెలర్ జి రోంగ్. భారత విద్యార్థులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలకు వర్కింగ్ వీసాల జారీపై న్యూఢిల్లీలోని చైనా ఎంబసీ వివరణాత్మక ప్రకటనను ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఈ ప్రకటన ప్రకారం చైనాలో ఉన్నత విద్య చదవాలనుకుంటున్న కొత్త విద్యార్థులు, చైనా నుంచి తిరిగి వచ్చిన విద్యార్థులకు ఎక్స్1 వీసాలు జారీచేయనున్నారు. కొత్తగా వెళ్లే విద్యార్థులు ఒరిజినల్ అడ్మిషన్ లెటర్‌ను అందించాల్సి ఉంటుంది. మిగిలిన వారు చైనా యూనివర్సిటీల నుంచి అనుమతి పత్రాలను అందించాలి. చైనాలో కరోనా ఆంక్షలతో స్వదేశానికి తిరిగి వచ్చి సుమారు 23వేల మంది విద్యార్థులు చిక్కుకుపోయారు. రెండేళ్లుగా తిరిగి వెళ్లేందుకు వీసాల కోసం నిరీక్షిస్తున్నారు. చైనాకు తిరిగి వచ్చే విద్యార్థుల వివరాలను అందించాలని ఇటీవల చైనా కోరింది. దీంతో వందల మంది విద్యార్థుల జాబితాను చైనాకు అందించింది భారత్. మరోవైపు ఇరు దేశాల మధ్య నేరుగా విమాన రాకపోకలు లేకపోవడం విద్యార్థులకు ఇబ్బంది కలిగించనుంది. కొద్ది వారాల క్రితం శ్రీలకం, పాకిస్థాన్, రష్యా సహా పలు దేశాలకు చెందిన విద్యార్థులు చార్టెడ్ ఫ్లైట్స్ ద్వారా చైనాకు చేరుకున్నారు.

# శ్రీలంకకు వస్తే రాజపక్షకు పూర్తి భద్రత కల్పించండి

## ప్రస్తుత అధ్యక్షుడికి మానవహక్కుల కమిషన్ లేఖ

**కొలంబో,ఆగస్టు 23:** శ్రీలంకలోని అత్యున్నత స్థాయి మానవహక్కుల సంస్థ పరారీలో ఉన్న గోటబయ రాజపక్షకు దేశంలోకి వస్తే పూర్తి భద్రత కల్పించాలని ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింగేకు విజ్ఞప్తిచేసింది. సంక్షోభంలో ఉన్న శ్రీలంకకకు విదేశాల్లో తలదాచుకుంటున్న మాజీ అధ్యక్షుడిని దేశంలోకి అనుమతించి ఆయనకు పూర్తిభద్రత కల్పించాలని విజ్ఞప్తిచేసింది. ఎలంక మానవహక్కులకమిషన్‌ఇందుకు సంబంధించి దేశ అధ్యక్షుడికి లేఖరాసింది. బెదిరింపులతో బలవంతంగా రాజపక్ష రాజీనామాచేయాల్సి వచ్చింది. ప్రభుత్వంకూడా ఆయనకు సరైన భద్రత కల్పించడంలో విఫలం అయినందువల్లనే ఆయన దేశం వీడాల్సి వచ్చిందని వివరించింది. ఇపుడు మాజీ అధ్యక్షుడు ఆయన కుటుంబం దేశానికి రావాలని భావిస్తున్నారని, అయితే దేశంలో నెలకొన్న పరిస్థితులవల్ల మాజీ అధ్యక్షుడు ఆయన కుటుంబం దేశానికి రాకపోవడమే మంచిదన్న సూచనలు కూడా ప్రభుత్వంనుంచి వెళ్లాయని మానవహక్కుల కమిషన్ వివరించింది. అయితే ఈ విధానం రాజ్యాంగంలో ప్రతి పౌరునికి ఉన్న ప్రాథమిక హక్కుల హామీని విస్మరించినట్లవు తుందని రాజ్యాంగంలోని 14వ అధికరణం (1)(ఐ) కింద ప్రతి పౌరుడికి శ్రీలంకకు తిరిగివచ్చే స్వేచ్ఛ ఉన్నదని వివరించింది. వారికి ప్రాణ హాని ఉన్నందువల్లనే రాజపక్ష కుటుంబం దేశానికి తిరిగి రాలేకపోతున్నదని, శ్రీలంక ప్రభుత్వం ఇందుకు సంబంధించి మాజీ అధ్యక్షుడి కుటుంబానికి పూర్తి భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. అయితే రాజపక్ష దేశానికి ఎప్పుడు తిరిగి వస్తారన్న అంశంపై స్పష్టత ఏదీ లేదు. ఆయన సోదరుడు ఉదయంగ వీరతుంగా గత వారంలో చెప్పినట్లు బుధవారం దేశానికి వస్తారన్న సమాచారం ప్రభుత్వానికి ఏదీ లేదని తేలింది. 73 ఏళ్ల రాజపక్ష దేశంనుంచి మాల్దీవులు ఆపై సింగపూర్ అటుగా ప్రస్తుతం బ్యాంకాక్‌లోని ఒక హోటల్‌లో నివసిస్తున్నారు. హోటల్ గదికే పరిమితం అయి ఉండటం అనేది నరకంగా ఉందని దేశానికి తిరిగివెళ్లాలని భావిస్తున్నట్లు రాజపక్ష వర్గీయులు చెపుతున్నారు. రాజపక్ష దేశంలోకి వచ్చే హక్కు కలిగి ఉన్నారని, అయితే ఆయన అధికార దుర్వినియోగంపై పూర్తిస్థాయి విచారణ ఎదుర్కోనాల్సి ఉంటుందని ప్రతిపక్షం ఎస్‌జెబి స్పష్టంచేసింది. మాజీ అధ్యక్షులకు ఉన్న హక్కులు వినియోగించుకోవచ్చని శ్రీలంక రాజ్యాంగం చెపుతోంది. వందకోట్ల డాలర్ల రుణసౌకర్యాన్ని కూడా రాజపక్ష ప్రభుత్వం దుర్వినియోగంచేసిందని ఎస్‌జెబి ఆరోపించింది.

## ఒక్కరోజులో 4.43 లక్షల కొత్త కేసులు

**జెనీవా, ఆగస్టు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లోనే 4.43 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,219 మందికి కరోనాసోకి వరాఇలో 831 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మంగళ వారం నాటి కి 61.19 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 64.74 లక్షలమంది చని పో యారు. మరో 43,756 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.89 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.96 లక్షలమంది చనిపోయారు. మరో 9337 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.32కోట్లకుపైగా నమోదు అయ్యాయి. మరో 49.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.17 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 10.67 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.63 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశా ల్లో మొ త్తం 18. 05 కోట్ల మందికి కరోనా సోకి 14.61 లక్షలమంది చనిపోయారు. 13,092 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.75 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నా రు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.33 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.23 లక్షలమంది చనిపోయారు. మరో 10,549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.12 కోట్లకుపైనే.

> ప్రపంచంలో **61.19** కోట్లకు పెరిగిన కరోనా కేసులు
>
> **64.74**కు చేరుకున్న మరణాలు



## మసీదుల్లో లౌడ్ స్పీకర్లను నిషేధించలేం

### కర్ణాటక హైకోర్టు కీలక తీర్పు

**బెంగళూరు, ఆగస్టు 23:** ముస్లింల మసీదుల్లో లౌడ్ స్పీకర్ల నుంచి వచ్చే శబ్దంపై యుపి, కర్ణాటకల్లో బిజెపి ప్రభుత్వాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం కర్ణాటక హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. లౌడ్ స్పీకర్ల వల్ల వచ్చే శబ్దకాల్యుష్యం, ఇతర మతాల ప్రాథమిక హక్కులకు భంగం వంటి విమర్శల నేపథ్యంలో హైకోర్టు తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది. మసీదులలో అజాన్, అందులో కంటెంట్‌పై అభ్యంతరాలు లేవనెత్తిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని కర్ణాటక హైకోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ఇది భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన మత స్వేచ్ఛ హక్కని పేర్కొంది. అయితే రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు అనుమతించదగిన డెసిబుల్ స్థాయిల కంటే ఎక్కువ లౌడ్‌స్పీకర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లను ఉపయోగితంచకూడదని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కర్ణాటకలోని మసీదుల్లో అభ్యంతరకర పదాలను ఉపయోగించారని, ప్రార్థనల కోసం ఉపయోగించే లౌడ్‌స్పీకర్‌లు, యాంప్లిఫైయర్లను స్వాధీనం చేసుకున్నారని పేర్కొంటూ మసీదుల్లో అజాన్‌ను నిలిపివేయాలని కోరుతూ బెంగళూరు పౌరుడు చంద్రశేఖర్ ఈ పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కర్ణాటక హైకోర్టు, కీలక ఆదేశాలు ఇచ్చింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 (1) వారి స్వంత మతన్ని స్వేచ్ఛగా ప్రకటించడానికి, ఆచరించడానికి, ప్రచారం చేయడానికి వ్యక్తులందరికీ ప్రాథమిక హక్కును అందిస్తుందని హైకోర్టు పేర్కొంది. అయితే పైన పేర్కొన్న హక్కు సంపూర్ణ హక్కు కాదు కానీ పబ్లిక్ ఆర్డర్, నైతికత, ఆరోగ్యం ఆధారంగా పరిమితులకు లోబడి ఉంటుందని తెలిపింది. అలాగే రాజ్యాంగంలోని పార్ట్111లోని ఇతర నిబంధనలకు లోబడి ఉంటుందని బెంచ్ పేర్కొంది. నిస్సందేహంగా, పిటిషనర్‌తో పాటు ఇతర విశ్వాసాల విశ్వాసులకు వారి మతాన్ని ఆచరించే హక్కు ఉందని పేర్కొంది. అజాన్ లేదా అధాన్ అనేది ప్రార్థనలు చేయడానికి పిలువు. అయితే అజాన్ లేదా అధాన్‌లోని అంశాలు పిటిషనర్‌తో పాటు ఇతర మతాలకు చెందిన వ్యక్తులకు హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయనే వాదనను అంగీకరించలేమని కోర్టు పేర్కొంది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే మరియు జస్టిస్ ఎస్ విశ్వజిత్ శెట్టితో కూడిన డివిజన్ బెంచ్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26 భారతీయ నాగరికత లక్షణమైన మత సహనం యొక్క సూత్రాన్ని కలిగి ఉందని గుర్తుచేసింది.

# తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు

**గుంతుకల్లు రైల్వే, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకునిరైల్వే శాఖ ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్- యశ్వంతపూర్- సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు : సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07193 ప్రత్యేకెక్స్‌ప్రెస్ రైలు ఈనెల 29 సోమవారం సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరి మంగళవారం తెల్లవారు జామున 4:00 యశ్వంత పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయా ణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07194 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30న మంగళవారం సాయంత్రం 5:20 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 6:45 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలోకాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాలా, కర్నూలు, ద్రోణాచలం (డోన్), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**ఎస్ఎంవిటి బెంగుళూరు-షాలిమార్-కలకత్త ప్రత్యేక రైలు సర్వీసులు :**
ఎస్ఎంవిటి బెంగుళూరు షాలిమార్ కలకత్తా వెళ్లే నెంబర్ 06597 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 24న బుధవారం ఎస్ఎంవిటి బెంగుళూరు నుంచి ఉదయం 10:15 గంటలకు బయల్దేరి, గురువారం సాయంత్రం 6:15 గటలకు షాలిమార్ కలకత్తా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షాలిమార్ కలకత్తా నుంచి ఎస్ఎంవిటి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06598 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26 శుక్రవారం మధ్యాహ్నం 12:40 గంటలకు షాలిమార్ కలకత్తా నుంచి బయల్దేరి, శనివారం రాత్రి 8:00 గంటలకు ఎస్ఎంవిటి బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లమార్గ మధ్యంలో కృష్ణరాజాపురం, కాట్పాడి, రేణిగుంట, రాజమండ్రి, విశాఖపట్నం, విజయగనరం, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్ధారోడ్, భువనేశ్వర, కటక్, భద్రక్, ఖరగ్ పూర్, శాంత్రగచ్చి రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**పలు రైళ్ల సర్వీసులు పొడిగింపు :**
.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే వివిధ ప్రాంతాలకు నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ ఆఖరు వరకు పొడిగిస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. హైదరాబాద్ డెక్కన్ నుంచి జైపూర్ వెళ్లే నెంబర్07115 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు, సెప్టెంబర్ 2, 8, 16, 23, 30 తేదీలలో ప్రతి శుక్రవారం రాత్రి 8:20 గంటలకు హైదరాబాద్ డెక్కన్ నుంచి బయల్దేరి, ఆదివారం తెల్లవారు జామున 5:25 గంటలకు జైపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో జైపూర్ నుంచి హైదరాబాద్ డెక్కన్ వెళ్లే నెంబర్ 07116 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సెప్టెంబర్ 04, 11, 18, 25 అక్టోబర్2 తేదీలలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:20 గంటలకు జైపూర్ నుంచి బయల్దేరి, హైదరాబాద్ డెక్కన్‌కు మంగళవారం తెల్లవారుజామున 3 : 00 గంటలక చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణా, బస్మత్, పింగోళి, డెక్కన్, వాశీం, అకోల, మల్కాపూర్, ఖండ్వా, ఇంటార్సి, భోపాల్, ఉజ్జయిన్, రత్లాం, మండోసర్, నిమచ్, చిత్తోడ్ ఘర్, భిల్వారా, విజయనగర్, అజ్మీర్, పులేరా రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## చిత్తూరు జిల్లాకు చెందిన ఇరువురు టిడిపి నేతలు మృతి

## మరొకరికి గాయాలు, ఆసుపత్రికి తరలింపు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** జాతీయ రహదారిపై కొండమంజులూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతిచెందారు. మరొకరికి తీవ్రగాయాలు



కాగ, 108 వాహనంలో వైద్య సేవల కొరకు ఆసుపత్రికి తరలించారు. అందిన వివరాలు ప్రకారం చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం చెందిన భాను ప్రకాష్‌రెడ్డి(బిన్ని) గంగపల్లి భాస్కర్, సోమశేఖరరెడ్డిలు, చిత్తూరు నుంచి విజయవాడవైపుకు వెళుతున్నారు. జె.పంగులూరు మండలం, కొండమంజులూరు వద్ద ముందుగా ఆగివున్న లారీని ప్రమాదవశాత్తు అదుపు తప్పి వీరు ప్రయాణిస్తున్నకారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో భానుప్రకాష్‌రెడ్డి అక్కడిక్కడే మృతిచెందగా, గంగపల్లి భాస్కర్ ఆసుపత్రికి తరలిస్తుండగా, మృతి చెందాడు. గాయాలు పాలైన సోమశేఖరరెడ్డిని వైద్యసేవలు నిమిత్తం 108 వాహనంలో వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన ఇరువురులో భానుప్రకాష్‌రెడ్డి, చంద్రగిరి మండలం, తెలుగు యువత అధ్యక్షులు, మరో మృతుడు గంగపల్లి భాస్కర్, చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశంపార్టీ కార్యనిర్వహాక కార్యదర్శి, గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోమశేఖరరెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ఐటిడిపి ఇన్‌చార్జిగా వున్నారు. ఈ సంఘటనపై జె.పంగులూరు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఇలా వుండగా, తెలుగుదేశంపార్టీ నేతల మృతి పట్ల, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తీవ్ర దిగ్ర్భాంతిని సంతాపాన్ని తెలియజేశారు. గాయపడిని సోమశేఖరరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# దేవాదాయ మంత్రిని ఘెరావ్ చేసిన నాయీ బ్రామ్మణ సంఘం నేతలు

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల్లో క్షురకులుగా పనిచేసే నాయీ బ్రాహ్మణులకు కనీస వేతన స్కేల్ ఇస్తూ గతంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ దేవాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆ కులవృత్తి సంఘం నేతలు ఘెరావ్ చేసారు. దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన మంత్రి కారుకు వారు అడ్డంగా నిలిచారు.ఆయన కారు దిగగానే ఎటుకదలకుండా నిలిపివేసారు. కార్యాలయం వద్ద బైఠాయింపు జరిపారు.గతంలో ఆ మేరకు మాజీ దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు జారీ చేసిన ఉత్తర్వును అమలు చేయాలని కోరారు.ఈ ఉత్తర్వుకు బదులుగా రూ.10వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారని,ఈ వేతనం తమకు వద్దని వేతన స్కేలు అమలు చేయాలని కోరారు.వారికి సర్దిచేప్పేందుకు మంత్రి ఇబ్బంది పడ్డారు.సంఘ నాయకులు భారీ ఎత్తున నినాదాలు చేసారు.తమవారి సమస్యను సానుకూలరీతిలో పరిష్కరిస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ వాగ్దానం చేయడంతో నాయీ బ్రహ్మణ సంఘం నేతలు ఆందోళన విరమించారు.





# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతానికి చర్యలు - కలెక్టర్ కెవిఎన్‌చక్రధర్‌బాబు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను ప్రారంభించేందుకై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈనెల 30న నెల్లూరు వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులందరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సూచించారు. మంగళవారం సాయంత్రం నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి నెల్లూరు బ్యారేజ్‌ను సందర్శించిన కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. బ్యారేజ్ వద్ద నీటినిల్వల గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన విద్యుత్‌శాఖకు సంబంధించిన పెండింగ్ పనులన్నీ బుధవారం సాయంత్రానికి పూర్తిచేయాలన్నారు. అనంతరం కోవూరు షుగర్‌ఫ్యాక్టరీలోని ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ హెలీప్యాడ్ ఏర్పాటుకు అనుకూలమా..లేదా అన్న విషయమై పోలీస్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ 2007లో దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా పురుడు పోసుకున్న నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను ఆయన కుమారుడైన జగన్మోహన్‌రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించుకోవడం దైవనిర్ణయమన్నారు. రాజశేఖర్‌రెడ్డి తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల బ్యారేజ్‌ల నిర్మాణం నత్తనడకన సాగిందన్న ఆయన జగన్మోహన్‌రెడ్డి క్యాబినెట్‌లో జలవనరులశాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత పనుల వేగం పెంచి బ్యారేజీల నిర్మాణం పూర్తయ్యేలా కృషిచేశానన్నారు. కోవూరు, సర్వేపల్లి, నెల్లూరురూరల్ పరిధిలోని రైతాంగానికి మేలు చేయడమే కాకుండా నగర ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూసేందుకే నెల్లూరు బ్యారేజ్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగర కమీషనర్ హరిత, ఏఎస్పీ హిమవతి, టీజీపీ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ విజయకుమార్‌రెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి, సర్వే-ల్యాండ్‌రికార్డ్సు ఏడి హనుమాన్‌ప్రసాద్, నెల్లూరు ఆర్‌డిఓ మలోలలు పాల్గొన్నారు.

# విష్ణు పంచాయతన క్షేత్ర జీర్ణోద్ధరణ నిధుల సేకరణకై

## 27న గుంటూరులో డాక్టర్ గజల్ శ్రీనివాస్ గానం

**గుంటూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి :** పల్నాడు జిల్లా చింతపల్లి గ్రామంలోని అతిపురాతన శ్రీ విష్ణు పంచాయతన క్షేత్ర జీర్ణోద్ధరణ నిధులు సేకరణకై గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ తన గళం విప్పబోతున్నారు.. సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ, మరియు టిఎంటి కార్యదర్శి పి.రామచంద్రరాజు ఆధ్వర్యంలో గజన్ శ్రీనివాస్ భక్తి సంగీత, తెలుగు గజల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 27న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సాయంత్రం 6 గంటలకు ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. ఈమేరకు నిర్వాహకులు పి.రామచంద్రరాజు, చింతపల్లి రమణ ప్రకటన విడుదలచేశారు. ముఖ్యఅతిథులుగా మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు, రాష్ట్ర ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతంరెడ్డి, మాజీమంత్రి కన్నాలక్ష్మీనారాయణ, కేంద్ర లేబరన బోర్డు చైర్మన్ వల్లూరి జయప్రకాష్ నారాయణ పాల్గొంటారని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అతి పురాతన దేవాలయ జీర్ణోద్ధరణకు సాయం అందించాలని కోరారు.

# తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 128.19 | 73,784 | 73,784 |
| నారాయణపూర్ | 37.64 | 35.36 | 73,818 | 68,884 |
| ఉజ్జయిని | 117.24 | 116.65 | 22,760 | 25,441 |
| జూరాల | 9.66 | 9.34 | 1,28,000 | 1,41,906 |
| తుంగభద్ర | 105.86 | 105.47 | 18,931 | 22,649 |
| శ్రీశైలం | 215.81 | 212.92 | 76,230 | 83,867 |
| నాగార్జునసాగర్ | 312.05 | 306.10 | 57,824 | 54,513 |
| మూసీ | 4.46 | 3.22 | 1,359 | 700 |
| పులిచింతల | 45.77 | 38.22 | 8,400 | 8.400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 100.18 | 15,054 | 5,292 |
| సింగూరు | 29.91 | 28.46 | 517 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.72 | 1,700 | 1,700 |
| శ్రీరామసాగర్ | 90.31 | 85.36 | 26,840 | 17.062 |
| మధ్యమానేరు | 27.50 | 20.41 | 7,659 | 7,659 |
| దిగువ మానేరు | 24.07 | 20.42 | 9,160 | 2,789 |
| కడెం | 7.60 | 6.47 | 793 | 793 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.74 | 42,423 | 21,395 |

## చెరకుకు అత్యధిక ఎఫ్ఆర్‌పి రూ.305కు ఆమోదం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** చెరకుకు అత్యధిక అత్యధిక న్యాయమైన, లాభదాయక ధర (ఎఫ్ఆర్‌పీ)కి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) ఆమోదం తెలిపింది. 2022-23 చక్కెర సీజనులో చెరకు ఉత్పత్తి ఖర్చు క్వింటాల్‌కు 162 రూపాయల ఉంటుందని గమనించిన మంత్రిత్వ శాఖ, ఉత్పత్తి వ్యయం కంటే 305 రూపాయల న్యాయమైన, లాభదాయకమైన ధర 88 శాతం ఎక్కువ పేర్కొంది. ప్రస్తుతం కొనసాగుతున్న 2021-22 చక్కెర సీజనులో ఎఫ్ఆర్‌పి క్వింటాలుకు 290 రూపాయలుగా ఉంది. చెరకు క్వింటాల్‌కు 10.25 శాతం చొప్పున 305 రూపాయల మేరకు రికవరీ రేటుకు క్యాబినెట్ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందరని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వల్ల దేశంలోని 50 మిలియన్ల చెరకు రైతులు, వారిపై ఆధారపడిన వారికి, చక్కెర మిల్లుల్లో పనిచేస్తున్న 5 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలియచేశాయి.





# సమాజగతిని మార్చే ఛాయాచిత్రాలు: గవర్నర్ బిశ్వభూషణ్

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజగతిని ఛాయా చిత్రాలు మారుస్తాయని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు.మీడియా ఛాయా చిత్రగ్రాహకులు సామాజికంశాలపై దృష్టి పెట్టాలని,వాటిలో మార్పు కీలక బాధ్యతను తీసుకోవాలన్నారు.అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏపీ ఫోటో జర్నలిస్టు అసోషియేషన్ రాష్ట్ర స్థాయి ఫోటీలను నిర్వహించింది.ఈ పోటీల్లో విజయభాస్కరరావు,ప్రసాద్, నవాజ్, ప్రసాద్‌కాశీ,సైదేష్, సుబ్రహ్మణ్యం, మోహన కృష్ణ,సతీష్, సింహచలం. వినయ్,మరిదయ్య, హుస్సేన్, నాయుడులు బహుమతులు పొందారు.వారికి నేడు రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ హరిచందన్ బహుమతులు అందజేసారు.ఫోటో జర్నలిస్టులు సామాజిక సేవారంగంలో నిర్వహిస్తున్న కీలక భూమికను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఏపీపీజెఏ అధ్యక్షుడు సాంబశివరావు, సీనియర్ ఫోటో గ్రాఫర్లు రూబేన్ బెసానియేల్, నారాయణ,దుర్గాప్రసాద్, మహేష్, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 18 పిహెచ్‌లకు చేరనున్న 150 రకాల మందులు

**రాజవొమ్మంగి, అగష్టు 23, ప్రభాతవార్త** ఈనెల 20 తేదీన వార్తలో ి పిహెచ్‌సిలకు చేరని మందులు- గిరిజనుల ఇబ్బందులు అల్లూరి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులకు మంధులను సరఫరా చేసే సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఎక్కడ " అంటూ వెలువడిన ప్రత్యేక కథనానికి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ ధనుంజయ్ గనోరే స్పందించారు. జిల్లాకలెక్టర్, పిఓ ఆదేశాలు ప్రకారం ఉమ్మడి జిల్లా కాకినాడ సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి మందులు సరఫరా కు ఏర్పాట్లు చేసారు. రంపచోడవరం డివిజన్‌లో జూలై, అగష్టు, సెప్టెంబరు నెలకు రావాల్సిన మందుల బడ్జెట్‌లో 150 రకాలు మందులను 18 పిహెచ్‌సిలకు చేర్చడం జరుగుతున్నట్లు రంపచోడవరం డివిజన్ అడిషినల్ డియంఅండ్ హెచ్ఓ అనూషను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా వివరించారు. ఉమ్మడి జిల్లా డ్రగ్ స్టోర్‌కు రెండు వాహనాలు ఉన్న నేపద్యంలో సీజనల్ వ్యాధులు రీత్యా పిహెచ్‌సిల అంబులెన్స్‌లు ద్వారా మందులను కాకినాడ నుండి తీసుకుని వస్తున్నారని అన్నారు.

గ్యాస్ట్రిక్, బి.పి., సుగర్, టైపాయిడ్ ఇలా అన్ని వ్యాధులు నివారణ కు అవసరమైన ఇంజక్షన్లు, సిరప్‌లు, మాత్రలు పిహెచ్‌సిలకు చేరుతున్నట్లు అనూష తెలిపారు.

ప్రతీ రోజూ 18 పిహెచ్‌సిల్లో ప్రతీ రోజూ 100 మందికి పైగా రోగులు వైద్యసేవలకు వస్తున్నారని ఆమె వివరించారు..



సింహ,గరుడ వాహానంపై

# వెంకన్న స్వామి

**వెంకటాచలం ఆగస్టు 23 ప్రభాతవార్త:** గోలగమూడి భగవాన్ వెంకయ్య స్వామి 40వ ఆరాధాన మహోత్సవాలు భాగంగా 6వ రోజు ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి.వేకువ జామ నుంచి గోపుజతో స్వామి వారిని నిత్య పూజలు,సుప్రభాతసేవ,అబిషేకం,పూజ,హారతి,ప్రసాద వినియోగం నిర్వహించారు.ఉదయం 10 గంటలకు వెంకయ్య స్వామిని సింహవాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవమును మేళా,తాళాలు,మహిళలు కోలాటాలు నడమ ఉత్సహామును నిర్వహించగా సింహ వాహనంపై గోలగమూడి వీదుల్లో విహరించారు..దారి పోడుపునా మహిళలు వెంకయ్య స్వామికి కోబ్బరి కాయలు కోట్టి పూజలు నిర్వహించారు.ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన టి.సునీల్‌రెడ్డి,భాస్కర్ శరణి వ్యవహరించారు. మద్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఉత్సవము మందు చిన్నార్లు,మహిళలు కోళాటాలు నృత్యాలు నిర్వహించారు. .మహిళలు కర్పూర నీరాజనాలు అందించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. రాత్రి 8గంటలకు అశ్రముముచే ఏర్పాటు చేయబడిన గంగవరప్రసాద్ నాటకతర్న,ఉప్పలూరు వారి ఆద్వర్యంలో కనకదుర్గా విజయసాయి,నాట్య మండల వారిచే మోహని భస్మాసుర,( పద్యనాటకం) సత్యహరిచంద్ర,గయోపాఖ్యాం (వార్‌సీను) నాటకం నిర్వహించారు.రాత్రి 9 గంటలకు వెంకయ్యస్వామిని గరుడ వాహన సేవపై భక్తులకు గ్రామంలో వైభవంగా వెంకయ్య స్వామి భక్తులకు దర్శినం విచ్చారు. రాత్రి సేవకు బి,వి,లక్ష్మి, హేమంత్‌రెడ్డి, భయకర్తలుగా,వ్యవహరించారు.

# శ్రీశైలం మల్లన్న సేవలో మధ్యప్రదేశ్ మంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు23,ప్రభాతవార్త** శ్రీశైలం మల్లన్న సన్నిదిలో మంగళవారంనాడు మధ్యప్రదేశ్ మైనింగ్ ఆండ్ లెబర్ శాఖ మంత్రివర్యులు బ్రిజేంద్ర ప్రతాప్‌సింగ్ సతి సమేతంగా శ్రీశైలంకు మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు.కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. తదుపరి వారు శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకార మండపంలో అర్చక స్వాములు, వేద పండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్ధప్రసా దాలును అందించారు. తదుపరి దేవస్థానం సహాయ కార్యనిర్వహాణాదికారి ఐఎన్‌వి .మొహన్ స్వామివార్ల శేషవస్త్రలతో సత్కరించి ప్రసాదాలు అందజేసారు.

## వైభవంగా స్వామి వారి తెపోత్సవం

ఆరాదాన ఉత్సవాలు నేడు రథోత్సవము,రాత్రికి తెప్ప మహోత్సవమును వైభవంగా నిర్వహించునున్నారు.చివరి రోజు కావడంతో భక్తులు అదీక సంఖ్యలో రానున్నారు,ఇప్పటి భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.రథోత్సవమునకు పచ్చా సురేష్‌నాయడు,వెంకటేశ్వర్లు నాయడు,రాదాకృష్టనాయడు,శ్రీనివాసులు నాయడు,సౌత్ అమలూరుకు చెందిన ఉభయకర్తలుగా వ్యవహారించునున్నారు.రాత్రి తెప్ప మహోత్సవమునకు అత్యంత వైబవంగా నిర్వహించనున్నారు.

**నేడు మంత్రి కాకాణి స్వామికి పట్టు వస్త్రములు సమర్పణ:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెంకయ్య స్వామి వారికి ఉదయం 8.30 గంటలకు పట్టు వస్త్రములు సమర్పరిస్తారు.

# శ్రీశైలం డ్యాం క్రస్ట్‌గేట్ల మూసివేత



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు23,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వయర్‌కు వచ్చిచేరుతున్న వరద నీరు తగ్గుముఖం పట్టడంతో డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లను పూర్తిగా జలశయం ఇంజనీర్లు మూసివేశారు.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 99,456 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 38,180 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 17,380 క్యూసేక్కుల నీరు, మొత్తం 1,55,016 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ మంగళవారం సాయంత్రం 3గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 212.4385 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,552 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

# సీనియర్ న్యాయవాది నాగండ్ల కన్నుమూత

**గుంటూరు లీగల్, ఆగష్టు 23, ప్రభాతవార్త :** గుంటూరు బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ న్యాయవాది, న్యాయకోవిదుడు, విద్యావేత్త, విభిన్న రంగాల్లో పేరు ప్రఖ్యాతలు గడించిన నాగండ్ల చలపతిరావు(87) మంగళవారం ఉదయం గుండెపోటుతో మరణించారు.ఆయన గత రెండేళ్ళుగా అనారోగ్యంతో చికిత్స పొందు తున్నారు. ఆయనకు ఒక కుమారుడు,ముగ్గురు కుమార్తెలు, గుంటూరు సమీపంలోని పెదకాకానిలో వ్యవసాయ కుటుంబంలో 1935లో జన్మించిన చలపతిరావు చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో కుటుంబ బాధ్యతలు స్వీకరించడంతోపాటు, ఉన్నత చదువులే లక్ష్యంగా పెట్టుకున్నారు.స్థానిక ఆంధ్రక్రైస్తవ కళాశాలలో డిగ్రీ పూర్తిచేసి, విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి, 1959నుంచి గుంటూరు జిల్లా కోర్టుల్లో న్యాయవాది వృత్తి ప్రారంభించారు. 24సంవత్సరాల చిరుప్రాయంలో న్యాయవాదిగా ఉన్నత ఆశయాలతో వృత్తి ప్రారంభించిన చలపతిరావు వేలాది కేసుల్లో ఘన విజయం సాధించిన రికార్డు ఉంది.63ఏళ్ళ వృత్తి నైపుణ్యంతో వందలాది జూనియర్లకు శిక్షణ ఇచ్చారు.ప్రస్తుత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావుతో సహా ఎందరో ఆయన వద్ద శిష్యరికం చేశారు.సివిల్ కేసుల్లో దిట్టగా పేరు సాధించిన చలపతిరావు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్,గవర్నమెంట్ ప్లీడర్‌గా సుదీర్ఘకాలం పాటు వ్యవహరించారు.నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ,ఏసి కళాశాల సహా పలు ప్రభుత్వ,ప్రైవేటు రంగ సంస్థలకు,బ్యాంకులకు న్యాయ సలహాదారుగా కొనసాగారు. ఆయన బుధవారం ఉదయం 10 గంటలకు అంతిమయాత్ర ప్రారంభమవుతుంది.

# రామ్‌దేవ్‌బాబాపై సుప్రీంకోర్టు అసహానం

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** అల్లోపతిలాంటి ఆదునిక వైద్యవిధానాలను విమర్శిస్తూ ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ బాబా అనుచిత వ్యాఖ్యలుచేయడంపై సుప్రీంకోర్టు అసహానం వ్యక్తంచేసింది. ఆయన అనుసరించే విధానాలు అన్నిరోగాలు నయంచేస్తాయన్న గ్యారంటీ ఏమైనా ఉందా అని ప్రశ్నించింది. అల్లోపతి వైద్యులు, ఔషధాలు, కొవిడ్ వ్యాక్సినేషన్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విస్తృత ప్రచారాలపై భారతీయ వైద్యమండలి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై విచారణచేసిన చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ నేతృత్వంలోని ధర్మాసనం అల్లోపతిపై రామ్‌దేవ్‌బాబా విమర్శలను ప్రస్తావిం చింది. అల్లోపతి వైద్యులపై రామ్‌దేవ్ ఎందుకు ఆరోపణలుచేస్తున్నారు. ఆయన యోగాకు ప్రాచుర్యం కల్పించారు మంచిదే కానీ ఇతర వ్యవస్థలను ఆయన విమర్శించకూడదు.

ఆయన అనుసరిస్తున్న విధానాలు అన్నింటినీ నయంచేస్తాయన్న గ్యారంటీ ఏంటీ అని జస్టిస్ ఎన్వీరమణ ప్రశ్నించారు. ఐఎంఎ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్రానికి నోటీసులు జారీచేసింది. కొవిడ్ రెండోదశ విజృంభణపై అల్లోపతి వైద్యంపై రామ్‌దేవ్‌బాబాచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీసాయి. అల్లోపతి పనికిమాలిన వైద్యం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో ఓ విడియో అప్పట్లో సోషల్‌మీడియాలో హాల్‌చల్‌చేసింది. దీనితో భారత వైద్యమండలితోపాటు అప్పటి కేంద్ర మంత్రి హార్షవర్ధన్‌కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో రామ్‌దేవ్‌బాబా ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నారు.



# ఆంధ్రకేసరి టంగుటూరి సేవలు మరవలేనవి

## ఘనంగా నివాళులర్పించిన మేయర్ గొలగాని, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ



విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజల్లో చిరస్మరణీయంగా ఎప్పటికీ నిలిచి వుంటారని, వారి సేవలు మరవరానివని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. మంగళవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా వారిరువురు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం జైల్‌రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన మిగతా11లో

## చంద్రబాబుకు పట్టిసీమపై ఉన్న శ్రద్ధ

# పోలవరంపై లేదని టీడీపీకి తెలుసు

**అధినేత చంద్రబాబు యువనేతను నేరుగా మంత్రిని చేశారే గాని - ప్రతిపక్షంలో ఉండగా ప్రజాస్వామ్య పోరాటం నేర్పడం లేదట ! సామాజిక మాద్యమాల వేదికగా రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి ట్వీట్లు**



ప్రభాతవార్త, విశాఖపట్నం

తెలుగుదేశం నేత నారా చంద్రబాబు నాయుడు చివరి సారిగా సీఎం అయిన ఏడాదికే 2015లో హడావుడిగా చేపట్టిన పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై ఉన్న శ్రద్ధ పోలవరంపై ఉండి ఉంటే నేడు ఇంత జాప్యం అయ్యేది కాదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన సామాజిక మాద్యమాల్లో పలు విషయాలపై స్పందిస్తూ కేంద్రంలో మిత్రపక్షం అధికారంలో ఉన్నాగాని ఆయనకు పోలవరం పూర్తి చేయాలనే పట్టుదల లేదన్నారు. కేవలం కాసులు పండించుకోవడానికే పట్టిసీమను రికార్డు సమయంలో బాబుగారి ప్రభుత్వం పూర్తి చేయించిందన్నారు. ఇప్పుడేమో పోలవరం జాప్యానికి వైయస్సార్‌సీపీ దే తప్పన్నట్టు టీడీపీ భజన బృందం చిందులు తొక్కుతోందన్నారు. 2015లో పట్టిసీమ ఎత్తిపోతల నిర్మాణం మొదలుపెట్టించి మరుసటి ఏడాదికే పూర్తి చేయించారు. దీని కోసం భారీ మొత్తంలో చంద్రబాబు ప్రభుత్వం పెట్టుబడులు పెట్టింది. అంతే మొత్తంలో లబ్ధి పొందింది. ఇంతటి ఘన చరిత్ర ఉన్న తెలుగుదేవ: పార్టీ ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యానికి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి నేతృత్వంలోని రాష్టట ప్రభుత్వాన్ని నిందించడం వింతగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం పేరుతోనైనా తెలుగుదేశం నేత ఎన్ చంద్రబాబు నాయుడు వీధుల్లోకి వచ్చి ప్రజా స్వామ్య పద్ధతిలో పోరాటానికి దిగే స్థితిలో మిగతా11లో

## విశాఖ సాగరతీరం..

### సీఎం చొరవతో పర్యాటకంగా విశాఖ అభివృద్ధి

# అందాల తిరంగా మారనుంది

**ప్రపంచపటంలో 28 కి.మీ. పొడవున సముద్రం ఉన్న ఏకైక నగరం సాగరతీరం - క్లీనింగ్ బాధ్యత పార్లే సంస్థకు - ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి**

ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ సాగర తీర ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలని పార్లే ఫర్ ఓసన్ సంస్థకు ఎంఓయు ప్రభుత్వం కుదుర్చుకోనుందని ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమన్వయక కర్త, తిరుమల తిరుపతి దేవస్థానాల చైర్మన్ వైవీ సుబ్బారారెడ్డి అన్నారు. మంగళవారం విశాఖ నగర పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సముద్రంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంపై ఎంఓయు జరగనుందని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇచ్చిన 7200 మందికి సర్టిఫికెట్లను సీఎం చేతుల మీదుగా అందించనున్నారని ఆయన తెలిపారు. ఈనెల 26న విశాఖలో సీఎం పర్యటిస్తున్న తెలిపారు. సీఎం పర్యటన విజయవంతంపై పార్టీ నాయకులతో చర్చించామన్నామన్నారు. అందుకు కావల్సిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్, శాసనసభ్యుడు అదీప్‌రాజ్, భాగ్యలక్ష్మి, సమన్వయ కర్తలు కెకె రాజు, అక్కరమాని విజయనిర్మల, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.





## వార్డు అభివృద్ధికి నిధులు మంజూరుకు సహకరించండి

### వైవీ సుబ్బారెడ్డిని కోరిన పోతు సత్యనారాయణ

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్సార్‌సీపీ ఇన్‌చార్జి, టీడీపీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మంగళవారం నగర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ సీనియర్ నాయకుడు పోతు సత్యనారాయణ. ఈ సందర్భంగా 26వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు, వార్డులోని ప్రధాన సమస యలను వివరించారు. వాటి పరిష్కారానికి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా సత్యనారాయణ సుబ్బారెడ్డిని కోరారు.

# గిన్నిస్ రికార్డ్ దిశగా ప్లాస్టిక్ నిషేధం

**28 కి.మీ. పరిధిలో 39 పాయింట్లు ద్వారా సేకరణ - 20వేల వాలంటీర్లతో ప్లాస్టిక్ సేకరణ - ముఖ్యమంత్రి సాక్షిగా మరో బృహత్తర కార్యక్రమం - ఏర్పాట్లను పరిశీలించిన వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి అమర్‌నాథ్**

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త

ప్లాస్టిక్ భూతాన్ని పారద్రోలేందుకు గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ చేపట్టిన చర్యలు విజయవంతం అవడమే కాకుండా గిన్నిస్ రికార్ ్డ దిశగా అడుగులు ముందుకు వేస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సాక్షిగా జరగబోతోంది. ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సాక్షిగా జరగబోతోంది. ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి 26న విశాఖకు రానున్నారు. ఆ రోజు ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్





సెంటర్ లో జరగనున్న ముఖ్యమంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితరులు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్లాస్టిక్ వ్యర్థాలని సేకరించి, వాటిని రీసైక్లిన్ చేసి వివిధ రకాల వస్తువలును తయారు చేసే ప్రక్రియను పార్లె స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై సంస్థ తో ఎమ్ ఓ యూ కుదుర్చుకుంది అని సుబ్బారెడ్డి అమర్‌నాథ్ తెలియజేశారు. విశాఖ ప్రజలంతా ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ సేకరణ జరిగేది ఇలా 26వ తేదీన విశాఖ తీరప్రాంతంలో వున్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఒక ఉద్యమంగా సేకరించనున్నారు. హార్బర్ నుంచి భీమిలి వరకు వున్న 28కి.మీ పరిధిలో వున్న ప్లాస్టిక్ వ్యర్థాలను 39పాయింట్ల నుంచి 20వేల మంది వాలంటీర్లు సేకరిస్తారు ఇలా సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను పార్లె సంస్థ ప్రతినిధులకు మిగతా11లో

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి

పద్మనాభం మండలం శేరిఖండం పంచాయితీలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎంఎల్ఎ ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం ఆయన శేరిఖండం, అంబేద్కర్ కాలనీ, పరదేశి వారి కల్లాలు, రెడ్డిపల్లి వారి కల్లాలు, సంగుపేట 249 ఇళ్లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడగగా జగన్మోహన్ రెడ్డి అందించే పథకాలు అన్ని సక్రమంగా అందుతున్నాయిని ప్రతీ ఒక్కరు సంతోషంతో చెప్పడం జరిగింది. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడగగా అంబేద్కర్ కాలనీ వాసులకు రచ్చబండ కావాలని, స్మశానం వెళ్లడానికి సరైన మార్గం చేయాలని, సంగుపేటలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని సమస్యలు విన్న ముత్తంశెట్టి శ్రీనివాస్ వెంటనే స్పందించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీపీలు జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా పదవుల్లో ఉన్న నాయకులు, కర్యకర్తలు, పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబు, సుంకర గిరిబాబు, సర్పంచులు, ఎంపీటీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, టీడీపీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మంగళవారం నగర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ సీనియర్ నాయకుడు రొంగలి జగన్నాధం, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు.

## గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్విరామ కొనసాగింపు



గాజువాక, ఆగస్టు 23, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని జీవీఎంసీ 64వ వార్డు కొంగపాలెం గ్రామాల్లో ప్రతీ గడపకు వెళ్ళి ఈ మూడేళ్ళ పాలనలో ప్రజలకు ఎంత లబ్దిచేకూర్చామో వివరిస్తూ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్క రించేలా అధికారులకు గౌరవ ఎమ్మెల్యే ఆదేశాలి మిగతా11లో

# సైబర్ వల...!!

**విశాఖలో పెరుగుతున్న సైబర్ మోసాలు**

**-ఫుల్ క్యాష్ ఉన్న ఖాతాలే టార్గెట్**

**-వాట్సప్ మెసేజ్‌లతో మాయ**

**-జిల్లా కలెక్టర్ పేరుతో డబ్బులు వేయాలంటూ సందేశాలు**

**-అమెజాన్ గిఫ్ట్ కార్డుల పేరిట ప్రైవేట్ ఉద్యోగికి బురిడీ**

**-రంగంలోకి సైబర్ క్రైం పోలీసులు**

**-గుజరాత్ కేంద్రంగా సైబర్‌మోసాలు...!**

సైబర్ నేరగాళ్ల ఆగడాలు పెరిగిపోతున్నాయి. ఆన్‌లైన్ వేదికగా అమాయకులను లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తున్నారు. మాయమాటలతో అకౌంట్‌లో డబ్బులు మాయం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రముఖుల పేరిట ఫేక్ అకౌంట్ సృష్టించి అత్యవసరమని చెప్పి డబ్బులు సాయం కోరుతున్నారు. ఆఫర్ల పేరుతో మెసేజ్‌లు పంపుతూ ఖాతాలో డబ్బు కొల్లగొడుతున్నారు. ఫుల్ క్యాష్ ఉన్న బ్యాంక్ ఖాతాలనే టార్గెట్ చేస్తున్నారు. వాట్సప్ మెసేజ్‌లతో బ్యాంక్ అధికారులను సైతం ఏమార్చి మాయం చేస్తున్నారు. తాజాగా సైబర్ నేరస్తులు విశాఖలో యూనియన్ బ్యాంకును బురిడి కొట్టించి 29.18 లక్షలను స్వాహా చేసిన సంఘటన వెలుగుచూసింది. అంతేకాకుండా అమెజాన్ గిఫ్ట్ కార్డు పేరిటవలపన్ని ఓ ప్రైవేటు ఉద్యోగిని మోసం చేశారు. వీటితో పాటుగా నేరగాళ్లు విశాఖ జిల్లా కలెక్టర్ పేరును వాడుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. కలెక్టర్‌డిపీ పెట్టుకుని అధికారులకు వల వేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.




## కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్స్ సమీక్ష



ప్రభాతవార్త, విశాఖపట్నం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైయస్ఆర్ హెల్త్ క్లినిక్, నాడు-నేడు పనులు, ఏఎంసియూ, బిఎంసియాల నిర్మాణం, వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ బిల్డింగ్స్, 90 రోజుల్లో ఇంటి పట్టాల పంపిణీ, ఏపి టిడ్కో ఇళ్ళు, జగనన్న భూహక్కు మరియు భూరక్ష (సర్వే), జాతీయ రహదారులు, స్పందన గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షా, డియమ్ అండ్ హెచ్ఓ, హౌసింగ్ పిడి, ఎడి సర్వే వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి






## సెప్టెంబర్ 17 వరకూ విశాఖ పోర్టు ఆధ్వర్యంలో స్వచ్ఛసాగర్ సురక్షిత్ సాగర్

ప్రభాతవార్త, విశాఖపట్నం




స్వచ్ఛ సాగర్ సురక్షిత్ సాగర్, క్లీన్ కోస్ట్ సేఫ్ సీ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 వరకూ తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న నినాదంతో ప్రచారాన్ని విశాఖ పోర్టు అథారిటీ చేపట్టిందని, ఇందులో భాగంగా ఒకపై ప్రతీ రోజు పలు ప్రాంతాల్లో పోర్టు అధికారులు, సిబ్బంది స్థానికులతో కలిసి సాగర తీర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పోర్టు చైర్మన్ కె. రామమోహనరావు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం పోర్టులోని వివిధ విభాగాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశంలోని అన్ని మేజర్ పోర్టుల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్న ఏకైక పోర్టు విశాఖ పోర్టు అని వివరించారు. మంగళవారం ఫిషింగ్ హార్బర్, రామకృష్ణ బీచ్, కాళీ మాతా మందిరం నుంచి ఉడా పార్క్ వరకూ బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సెప్టెంబర్ 17 వరకూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.



## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ అమ్మవారికి శ్రావణలక్ష్మీ ప్రత్యేక పూజలు శ్రీ అమ్మవారికి నిర్వహించారు. మంగళవారం సందర్భంగా ప్రతి మంగళవారం శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారికి ప్రతి మంగళవారం నిర్వహించు అష్టదళ పద్మారాధన (స్వర్ణపుష్పార్చాన) 108స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7గంటలనుంచి 8గంటలవరకు నిర్వహించారు. ఈ పూజలో 14మది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు.



## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పేడాడ

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మరియు టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా మంగళవారం వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి కలిసారు. వై వి సుబ్బారెడ్డిని పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

## శ్రీ ఆంజనేయస్వామికి సింధూర అర్చన

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర వ్యనగర్లో వేంచేసియున్న శ్రీ యోగ సిద్ధాంజ నేయస్వామి వారి ఆలయంలో స్వామి వారికి ప్రీతికరమైన మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు స్వామి వారిని సర్వాంగ సుందరంగా ఆలంకరించి శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు విశేష అర్చనలు సింధూర అర్చన చేశారు. శ్రీ స్వామివారి సన్నిధిలో భక్తులచే సామూహిక సుందరకాండ పారాయణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు,ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు.

## ఉత్తరాంధ్ర కరాటే క్రీడాకారులను సత్కరించిన వాసుపల్లి జానకీరామ్

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త



విశాఖ ఫిషింగ్ హార్బర్ ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసి యేషన్ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు వాసుపల్లి జానికిరామ్ ఆధ్వర్యంలో 4త్ జీఎస్‌కెడిఐ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సత్కరించిడం జరిగింది. ఈనెల 19 నుంచి 21 వరకు హైదరాబాద్ కోట్ల విజయబాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో ఉత్తరా ంధ్ర క్రీడాకారులు 45-50 కేజీలు విభాగంలో మేడ సంతోషిని స్విర్ మెడల్ 45-48, కేజీల విభాగంలో మైలపిల్లి అనూష, 52-53కేజీల విభాగంలో సూరాడ నరేష్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మత్స్యకార సామాజిక వర్గంలో పుట్టి క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించడం ఆనందకరంగా ఉందని క్రీడాకారులకు అసోసియేషన్ అండగా ఉంటుందని భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి అందరికీ ఆదర్శవంతంగా నిలవాలని విద్యార్థులకు జానకిరామ్ సూచించారు. క్రీడాకారులకు నిత్యం అండగా ఉంటూ వారు పతకాలు సాదించటానికి కృషి చేస్తున్న కోచ్ అర్జల్ల రామునికి ఈ సందర్భంగా అసోసియేషన్ పాలక వర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు కోశాధికారి మైలపల్లి నరసింహులు ఉపాధ్యక్షులు గుంటుదానయ్య, పుక్కళ్ళ ఈశ్వర్, గనగళ్ళ రాజేష్, వాసుపల్లి దాసు ఆకుల ఆజార్, బడే అప్పన్న, చీడిపిల్లి నూకరాజు, బడే ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై దశ-దిశ అవగాహన సదస్సు

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త




విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో తెలుగు విభాగం సమగ్ర గ్రామీణ ప్రజల సంక్షేమ సంఘం సహకారంతో వ్యక్తిత్వ వికాసంపై దశ-దిశ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వమించిన కళాశాల ప్రిన్సిపల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ డా.ఎస్ శోభారాణి పాల్గొని మాట్లాడుతూ కత్తి కంటే కలం గొప్పదని పాట ద్వారా వ్యక్తి ప్రవర్తనలో మార్పుతీసుకురావచ్చని వ్యక్తిత్వ వికాసం గురించి విద్యార్థులకు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధి గజల్ గాయకుడు వినోద్ పాటల ద్వారా వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థిల్లో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ గైడ్ ఆఫీసర్ డా.కె సుధ, తెలుగు విభాగాధిపతి ఎన్ వి పద్మకుమారి, అరుణపద్మ, బి రాధమ్మ పుష్పలత, కిరణ్మయి, అధ్యాపక సిబ్బంది, అధా ్యపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.



మండలంలోని ఒడ్డిమెట్ట వద్ద నాడు నేడు పనులకు శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు, అనంతరం ఘనంగా సత్కరించిన హెచ్‌ఎం గారా రాజబాబు, పలువురు ఉపాధ్యాయులు ఉన్న దృశ్యం (ప్రభాతవార్త - నక్కపల్లి)

## సంక్షేమం అభివృద్ధిని వివరిస్తూ ప్రజల వినతులు స్వీకరిస్తూ..

### 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు జై భారత్‌నగర్ సచివాలయం ఇందిరా నగర్ 1 ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు , 48వ వార్డు ఇంచార్జి నీలి రవి తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఒక అద్భుతమైన ఈకార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా ప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎన్నికల సమయంలోనే ప్రజా ప్రతినిధులు వార్డులో దర్శినమిచ్చే వారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన మూడేళ్లకే ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పైడి రమణ, కె పి రత్నాకర్, 48వ వార్డు నాయకులు కర్రి రామారెడ్డి, రుత్తల రాంబాబు, పి పద్మా, పి అప్పారావు, నరేష్, శ్రీరామ్, హేమంత్, జయ, భరత్, జాన్సన్, ప్రతాప్, శ్రీను, సింహాద్రి, సీనియర్ నాయకులు షేక్‌బాబ్జి, చిరంజీవి , వసంతల అప్పారావు, హరిపట్నాయక్ కె చిన్నా, సునీల్, పావని, చందురెడ్డి, అనిల్ దుర్గా, నాయుడు, సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఫిల్మ్‌మేకర్స్ చిత్ర టైటిల్ ఆవిష్కరణ

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త



సినిమా అంటే కొందరికి వ్యాపారం కావొచ్చు మరికొందరికి వినోదం కావొచ్చు కానీ మాకు మాత్రం ప్రాణం అనే కథాంశంతో ఫిల్ మ్ మేకర్స్ చిత్రం తీస్తున్నట్లు చిత్ర దర్శకుడు కుమారస్వామి చెప్పారు.ఎన్నేటి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై రూపొందుతున్న నూతన చిత్రం ఫిల్ మ్ మేకర్స్ టైటిల్ ఆవిష్కరణ మంగళవారం దాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ గతంలో వైవికెఎస్ బ్యానర్ పై హెచ్ 23, జగన్నాటకం చిత్రాలు రూపొందించాం అన్నారు. తమ నూతన బ్యానర్ ఎన్నేటి ఎంటర్టైన్మెంట్ నిర్మాతలు గా వ్యవహరించగా కొట్యాడ సత్యంనాయుడు, సహ నిర్మాతలుగా ఈ చిత్రం రూపొందుతోంది అన్నారు. వచ్చే నెల నుంచి రెగ్యులేర్ షూటింగ్ ప్రారంభం కానుంది త్వరలో నటీనటులు వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఈచిత్రం కు మ్యూజిక్ తరుణరాణా ప్రతాప్, సినామాటోగ్రాఫర్ ఇమంది శ్రీను, ఎడిటర్ గా ప్రసాద్ బొట్ట వ్యవహరిస్తున్నారు. అని చెప్పారు. ఈసందర్భంగా గతంలో ఉన్న వైవికెఎస్ బ్యానర్ ను ఎన్నేటి ఎంటర్టైన్మెంట్ గా నామకరణం చేసి లోగో విడుదల చేశారు. అలాగే ఇదే రోజు దర్శకుడు కుమారస్వామి పుట్టినరోజు వేడుకలు ఇక్కడ నిర్వహించారు. ఫిల్ మ్ మేకర్స్ చిత్రం టైటిల్ ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## కళాపురం చిత్ర యూనిట్ సందడి

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త



ఆరోగ్యవంతమైన హాస్యం తో కూడిన చిత్రం కళాపురం అని చిత్రం దర్శకుడు కరుణ కుమార్ అన్నారు. కళాపురం చిత్రం యూనిట్ ప్రమోషనల్ లో భాగంగా మంగళవారం నగరంలో సందడి చేశారు. ఈసందర్భంగా దాడాగార్డెన్స్ ఓ హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనేపధ్యంలో కరుణకుమార్ మాట్లాడుతూ పలాస, శ్రీదేవి షోడా సెంటర వంటి రెండు సీరియస్ సినిమాలు తర్వాత కళాపురం వినోదభరితమైన తీశామన్నారు. ఈ చిత్రం అందరూ కళాకారులు అనే టాగలైన్లో విడుదలవుతుందన్నారు. ఈ చిత్రం ఎంతో వినోదాత్మకంగా ఉంటుందని ఎవరిని కించపరచకుండా విమర్శించకుండా హాస్యంగా రూపొందించమన్నారు. ప్రతి సన్నివేశం హాజ్యంతోపాటు మన నిజజీవితంలో జరిగే సంఘటనలు పాత్రల్లో ప్రతిబింబిస్తాయి అన్నారు. ఈనెల 26న ఏపీ తెలంగాణా రాష్ట్రాల్లో విడుదల అవుతుందని ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. చిత్ర హీరో కమెడియన్ సత్యం రాజేష్ మాట్లాడుతూ కళాపురం, చిత్రం అత్యంత సరదాగా ఉంటుందన్నారు. చిత్ర హీరోయిన్‌లు సంచిత, కాశీమరఫి మాట్లాడుతూ ఈచిత్రంలో తమకు మంచి పాత్రలో నటించామని తగిన గుర్తింపు వస్తుంది అన్నారు. ఈకార్యక్రమంలో నిర్మాత రజనీ తాళ్ళూరి , చిత్రం శ్రీను, జనార్ధన్, ప్రవీణ్ యండమూరి , రవి, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సంస్థ మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### భారీగా సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త



పాతనగరంలో ఉన్న వివేకానంద సంస్థలో మంగళవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వీటితో పాటు భారీ సేవా కార ్యక్రమాలు చేపట్టారు. వివేకానంద సంస్థ సభ్యులతో పాటు యువతీ యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. అనాథలు, వలస కార్మికులు, నిరుపేదల కోసం మధ్యాహ్నం ఘనంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు స్కూలు బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి అందజేశారు. వివేకానంద అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు, దుప్పట్లు, వస్త్రాలు పంపిణీచేశారు. వివేకానంద సంస్థ మహిళా సభ్యులకు గృహోపకరణాలు అందజేశారు. ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడినప్పుడు సకాలంలో 'రక్తం' అందక ఎంతోమంది ప్రాణాలు విడుస్తున్నారని కంచర్ల రాంప్రసాద్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాదాల బారిన పడినపుడు రక్తం కోసం వారి కుటుంబ సభ్యులు బ్లడ్ బ్యాంకుల చుట్టూ, ఆస్పత్రుల చుట్టూ తీవ్రమైన ఆందోళనతో తీవ్రమైన ఒత్తిడితో తిరుగుతున్నారని విచారం వ్యక్తంచేశారు. అటువంటి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరు పైన వుందని ఆయన వ్యాఖ్యనించారు. దురదృష్టవశాత్తు రక్తదానంపై మన సమాజంలో అనేక అపోహలు అపార్థాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తిచేశారు. రక్తం దానం చేయడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు పేర్కొన్నారు. ఇప్పటివరకు 114 సార్లు రక్తదానం చేశానని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని స్పష్టంచేశారు.

## 28న బీచ్ రోడ్డులో ప్లాస్టిక్ ఫ్రీ నినాదంతో వీరుమామ మెగా సింగింగ్ ఈవెంట్

గాజువాక, ఆగస్టు 23, ప్రభాతవార్త



మనం పర్యావరణాన్ని కాపాడుకోకపోతే బావి తరాలకు చాలా కష్టాలు ఎదురౌతాయి అని అందుకే విశాఖ ను ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే మహాయజ్ఞం లో భాగంగా రాక్ సింగర్ మరియు కిడ్స్ రన్వే సో నిర్వమిస్తున్నామని , అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు జీవీఎంసీ ని కాలుపుకుని ముందుకు వెళ్ళడం ఆనందం అని మేయర్ హరివెంకటకుమారి అన్నారు. ఈకార్యక్రమంలో పోస్టర్ మరియు నో ప్లాస్టిక్ బ్యాగ్స్ ను విడుదల చేశారు.

## ఘనంగా రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర జన్మదిన వేడుకలు

### యువతకు ఆదర్శనీయుడు మళ్ళ సురేంద్ర-మూడు రోజులపాటు ఘనంగా జన్మదిన ఉత్సవాలు

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త



అనకాపల్లి మండల తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన ఉత్సవాలు నిర్వహించారు. మొదటిరోజు ఎన్టీఆర్ ఆసుపత్రిలో గర్భిణీలకు పండ్లు, రొట్టెలు, పంపిణీ చేశారు. ముఖ్య అతిధిలుగా టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి పొలారపు త్రినాధ్ రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ మండల నాయకులు పచ్చికుర రాములు ఈనెల 25వ తేదీన టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర జన్మదినం సందర్భంగా మళ్ళ సురేంద్ర యువసేనా అనకాపల్లి మండల తెలుగుయువత కమిటీ తలపెట్టిన జన్మదిన ఉత్సవాలు మొదటిరోజు ఘనంగా జరిగాయి. ఉత్సవాలులో భాగంగా మొదటి రోజు అనకాపల్లి లోని ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో గర్భిణీలకు, రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి పొలారపు త్రినాథ్‌రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, పచ్చికుర రాములు పాల్గొని మాట్లాడుతూ యువతకు ఆదర్శనీయుడు మళ్ళ సురేంద్ర అని అన్నారు. 30సంవత్సరాలుగా నిరంతర ప్రజాసేవలో ఉన్న వ్యక్తి అని వారి సేవలకు గుర్తుగా ఎన్నో అవార్డులు, సత్కారాలు పొందారని అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అని అన్నారు. అటువంటి నాయకుని జన్మదిన ఉత్సవాలుగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నందిని సునీల్ మండల తెలుగు యువత అధ్యక్షుడు నందిన సునీల్ మండల తెలుగు యువత అధ్యక్షుడు మరపురెడ్డి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి చందక నర్సింగ్‌రావు,సభ్యులు రాయి శ్రీను, సిరసపల్లి రమేష్, టీడీపీ నాయకులు ఆకుల నానాజీ, మారిశెట్టి బాలా బుద్ధ ఈశ్వరరావు, కర్రి ప్రసాద్,భాను, చంద్ర, అఖిల, శాంతరాం పాల్గొన్నారు.




## 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో 'పశ్చిమ'లో 'ఆడారి'కి బ్రహ్మారథం

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిర్వహిస్తున్న 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్య క్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. వాడ వాడలా ప్రజల చెంతకు వెళ్తున్న ఆడారికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ... కరపత్రాలను అందిస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్తున్న ఆడారికి హారతీలిచ్చి... స్వాగతం పలుకుతున్నారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ఆడారి ఆనంద్ కార్యకర్తలతో పాటు ప్రజలతో కూడా మమేకమవుతున్నారు. పలు ప్రాంతాల్లో వివిధ సమ స్యలను ఆడారి దృష్టికి ప్రజలు తీసుకొనివ స్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం అక్కడున్న అధికారులతో వెనువెంటనే మాట్లా తున్నారు. తక్షణం సమస్యలు పరిష్కారాం అయ్యేలా చూడాలంటూ అధికారులకు అడారి ఆనంద్ వివరిస్తున్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుకు ఏపీ టీచర్స్ యూనియన్ మద్దతు

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్‌కు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ తరపున మద్దతు ప్రకటించినట్టు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వై.దేముడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.దత్తాత్రేయ శర్మలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీతంరాజు సుధాకర్ విజ్ఞప్తి మేరకు... ఆయన విజయానికి కృషిచేయాలని యూనియన్ తరపున నిర్ణయించినట్టు వారు వివరించారు. విద్యావంతులు, సహనపరులు, మృధుస్వభావి, ఉపాధ్యాయ వృత్తిపై అపారమైన గౌరవంతో పాటు విద్యారంగం, విద్యావంతుల సమస్యలపై పరిపూర్ణమైన అవగాహన కలిగిన సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. అందరికీ సహయపడడం సుధాకర్ సహజగుణంగా తాము గుర్తించినట్టు వారు వివరించారు. అటువంటి వ్యక్తిని మేథావుల సభకు పంపినట్లయితే.. అన్ని వర్గా అభివృద్ధితో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలతో పాటు పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారనే విశ్వాసం వుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో డిగ్రీ అర్హత పొందిన వారందరూ ఈ ఏడాది అక్టోబర్ ఒకటి నుంచి నవంబర్ ఏడవ తేదీలోగా ఓటర్లగా నమోదు చేసుకొని, సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తిచేశారు.

## ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు

ప్రభాతవార్త, విశాఖపట్నం



ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో టంగుటూరి ఫోటోలకు పూల మాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుబద్ర టంగుటూరి ప్రకాశం పంతులు ఫోటోకు పూల మాల వేసి వందన సమర్పణ జరిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన ఉన్నతచదువులు చదివి ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. మంచి ఆదాయం వచ్చే బారిష్టర్ ప్రాక్టీస్‌ను వదిలి స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని తన వంతు కృషి చేశారని అన్నారు. మద్రాస్‌లో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి ఎదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందారని వివరించారు. జాతికి చేసిన సేవలకు గుర్తుగా 1972లో ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మెయిన్ బ్రాంచ్, విశాఖపట్నం, ఫోన్: 9581533116

**బంగారు నగల వేలము ప్రకటన**

ఈ దిగువన ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై బ్యాంకు నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ రిజిస్టర్ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున వారు బ్యాంకునకు తాకట్టు పెట్టిన బంగారు నగలు **తేది.26-08-2022 అనగా శుక్రవారం మధ్యాహ్నం గం.2-00 నుండి సాయంత్రం గం.4-00ల వరకు** బ్యాంకు నందు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వేలములో పాల్గొనదలచిన వారు **రూ.5000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు)** ధరావత్తు సొమ్మును **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా", మెయిన్ బ్రాంచి, విశాఖపట్నం** పేరున డి.డి/బ్యాంకర్స్ చెక్ ద్వారా బ్యాంకు పనిచేయు వేళలలో జమచేసి వేలములో పాల్గొనవలెను. వేలములో వస్తువులు పాడుకొనిన వారు మిగతా సొమ్మును **అదే రోజు సాయంత్రం గం.4-00 లోపు** బ్యాంకు నందు చెల్లించి వస్తువులను పొందవచ్చును. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి కలిగిన వ్యక్తులు సదరు బహిరంగ వేలములో బంగారు నగలు కొనుగోలు చేయవచ్చును. వేలమునకు సంబంధించిన వివరములు ఇతర విషయములు బ్యాంకు పనిచేయు వేళల యందు బ్యాంకు యొక్క కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరు.

ఎట్టి కారణములు చూపకుండా వేలము తేదీలలో మార్పులు చేయుటగాని, రద్దు చేయుటకు గాని, వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని బ్యాంకునకు సర్వహక్కులు కలిగియున్నవి.

| క్ర. సం | ఖాతా నెం. | ఋణగ్రస్తుని పేరు | నెట్ బరువు గ్రా.లలో |
|---|---|---|---|
| 1 | 40046026993 | శ్రీమతి సరోజిని గిరడ, డి.నెం.31-33-46/19, ఫ్లాట్ నెం.టి.ఎఫ్.డి. ఎంజిఎం స్కూల్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం, | 132 గ్రా |

తేదీ: 23-08-2022, ప్రదేశం: విశాఖపట్నం సం/- బ్రాంచ్ మేనేజర్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష

**యలమంచిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా యలమంచిలి ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం యలమంచిలి ట్రాఫిక్ పిఎస్ లిమిట్ పరిధిలో 12మందిని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని మంగళవారం వారిని కోర్టులో హాజరుపరచగా వారిలో 9మందికి జైలు శిక్ష విధించడం జరిగిందని మిగతా ముగ్గురికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వర రావు తెలిపారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలకు కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని అందువలన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా ప్రతీరోజు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వసతి గృహాల తనిఖీ

**యలమంచిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ బాలుర వసతి గృహాలను కమిటీ చైర్మన్ బోదుపు గోవింద్ ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. హాస్టల్లోనే రూములను, వసతి సౌకర్యాలను అక్కడ ఉన్న విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహాల్లోని విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్నం నాయుడు, హాస్టల్ వార్డుల్లో ఉన్నారు.

## సర్పంచ్‌లకు అవగాహన అవసరం

**పాడేరు, ఆగస్టు23, ప్రభాతవార్త**



రాష్ట్ర సర్పంచ్‌ల అవగాహన సదస్సులో భాగంగా మంగళవారం విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక గజపతి రాజు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ రాజ్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీల, సర్పంచ్ల ఆధీనంలోకి గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను తీసుకురావాలని, ప్రస్తుతం వారు స్వతంత్ర శాఖ ఉద్యోగులుగా గ్రామ పంచాయితీలకు, సర్పంచులకు సంబంధం లేకుండా సమాంతర వ్యవస్థగా, పోటీ వ్యవస్థగా పనిచేస్తున్నారని, ఇది సర్పంచుల ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని, గౌరవ-మర్యాదలను కాలరాచినట్లే అని, రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన సర్పంచులు కంటే తాత్కాలిక ఉద్యోగులయిన వాలంటీర్లకే ఎక్కువ అధికారాలు ఉండటం సిగ్గుచేటైన విషయం అని సర్పంచుల అధికారాలను సచివాలయాల కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లు సచివాలయ వ్యవస్థ హైజాక్ చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని ఇది రాజ్యాంగ విరుద్ధం అని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. అదేవిధంగా 73,74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243జి, 11వ షెడ్యూల్లో గ్రామ పంచాయితీలకు ఇచ్చిన 29 అంశాలకు చెందిన ప్రభుత్వ శాఖలపైన ఇచ్చిన అధికారాల ప్రకారం గ్రామ సచివాలయాలు, సచివాలయ సెక్రటరీలు, గ్రామ వాలంటీర్‌లను సర్పంచుల ఆధ్వర్యంలోనే పని చేయించాలని, ఆ 29 ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బందిని, నిధులను మరియు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే పర్యవేక్షణా ధికారాలను, లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారాలను గ్రామ పంచాయితీలకు, గ్రామ సభలకు, సర్పంచ్లకు ఇస్తూ, గ్రామ పంచాయితీ సిబ్బంది గానే వారిని మార్పు చేసి వారికి జీతాలు, సెలవులు ఇచ్చే అధికారం కూడా సర్పంచులకు ఇస్తూ, ఈ సమాంతర వ్యవస్థను, పోటీ వ్యవస్థను, సచివాలయ శాఖను గ్రామ పంచాయితీలలో విలీనం చేస్తూ తగిన స్పష్టమైన ఆదేశాలను, జీవోలను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఎంపిపిల సంఘం అధ్యక్షులు వై.వినోద్ రాజు, సర్పంచ్‌ల సంఘం నాయకులు ముల్లంగి రామకృష్ణ రెడ్డి, కె.మునిరెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్ చాంబర్ ఉపాధ్యక్షుడు బొర్రా నాగరాజు, ఆర్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా**

## వి.భాగ్యలక్ష్మి అధ్యక్షురాలుగా నాగమ్మ ఎన్నిక

**పాడేరు, ఆగస్టు23, ప్రభాతవార్త**





అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బి.నాగమ్మ, వి.భాగ్యలక్ష్మి అల్లూరి సీతారామరాజు జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రథమ మహాసభ జరిగింది. ఈ మహాసభలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.భాగ్యలక్ష్మి (పాడేరు) అధ్యక్షురాలుగా డి.నాగమ్మ(అరకువెలి) కోశాధికారిగా పాంగి వెంకమ్మ(డుంబ్రిగుడ) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కలావతి (అనంతగిరి) ఉపాధ్యక్షులుగా కొండమ్మ (డుంబ్రిగుడ) జానకి (పెదబయలు) మోదకొండమ్మ (జి.మాడుగుల) ముత్యా లమ్మ (కొయ్యూరు) విజయ (పాడేరు) కార్యదర్శులుగా అప్పల నర్స (జి.కె.వీధి) కొండమ్మ (ముంచంగిపుట్టు) త్రిఫ్ట్ సొసైటీ డైరెక్టర్‌గా చాయదేవి మరో 15 మందితో జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక జరిగింది. 11 ప్రాజెక్టుల నుండి సభ్యులు పాల్గొన్నారు. గౌరవాధ్యక్షులుగా ఈ ఉమామహేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు అమ్మ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. పదవి విరమణ చేసిన పాడేరు అంగన్వాడీ టీచర్లు భారతి, అంబలమ్మను సన్మానం చేశారు.

## లక్కవరంలో అటవీ హక్కు పట్టాల పంపిణీ

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 23 ప్రభాతవార్త**



మండలంలో దేవరపల్లి పంచాయితీ లక్కవారం గ్రామంలో పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న డెబ్బై మూడు మంది గిరిజనులకు మండల ఎంపిపి బోయిన కుమారి ఆధ్వర్యంలో మంగళవారం అటవీ హక్కు పట్టాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులకు అడవి అమ్మలాంటిదని గిరిజనుల బ్రతుకు అడవిపైనే ఆధారపడి ఉంటుందని అటవీ వనరులను వాడుకుంటూ పోడు భూములను సాగుచేసుకుంటున్న గిరిజనులకు అటవీ హక్కు చట్టం ద్వారా హక్కు పట్టాలు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. అటవీ హక్కు పట్టాలు పొందిన గిరిజనులకు రైతు భరోసా అందుతుందని, రైతు భరోసా డబ్బులను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో పోడు వ్యవసాయం చేసుకునే ప్రతీ గిరిజనులకు విడతల వారీగా పట్టాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఇంతవరకు అటవీ హక్కు పట్టాలు పొందని రైతులకు తొమ్మిదో విడత ద్వారా పట్టాలు మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాలపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపిటిసీ కృష్ణ మూర్తి, పాడి నూకరాజు, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ వసుపరి ప్రసాద్, దామనాపల్లి పంచాయితీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ, కంకిపాటి రామారావు, రెవెన్యూ అర్ఐ కామేశ్వరరావు, విఆర్ఓ చంద్రశేఖర్, విఆర్ఏ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు బంద్ విజయవంతం

**నర్సీపట్నం, ఆగస్టు 23 ప్రభాతవార్త**



నూతన విద్యా విధానం రద్దు చేయాలని, ఫీజు రీయంబర్స్‌మెంట్, విద్యాదీవెన అర్హులందరికి ఇవ్వాలని. పాఠశాలు వీలినం రద్దు చేయాలని, కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రణ చర్యలు తీసుకోవాలని మంగళవారం విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపు నివ్వడం నర్సీపట్నంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతమైనది. ప్రైవేటు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించగా ఎస్ఎఫ్ఐ నాయకులు బృందం తురక బడి, ఐదు రోడ్లు హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల) బంద్ చేస్తున్న నేపథ్యంలో నర్సీపట్నం పోలీసులు ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి.గీతాకృష్ణను అరెస్ట్ చేసి స్టేషన్‌కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా జి.గీతాకృష్ణ మాట్లాడుతూ విద్యారంగం పరిరక్షణకు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేయాలని, ఫీజు రీయంబర్స్‌మెంట్, విద్యాదీవెన ఇతర సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ బంద్ చేపట్టడం జరిగింది. విద్యార్థుల న్యాయమైన సమస్యను పరిష్కరం కొరకు జరుగుతున్న బంద్‌ను ప్రభుత్వం పోలీసులు అరెస్ట్ చేసి నిర్బంధించడాన్ని ఎస్ఎఫ్ఐ ఖండిస్తూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఫ్ఐ నాయకులు శేఖర్ సిద్ధార్థ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి జయంతి

**నర్సీపట్నం, ఆగస్టు 23 ప్రభాతవార్త**



ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా జరిగింది. ప్రకాశం పంతులు చిత్రపటానికి గ్రంథాలయాధికారి ఎన్. రాజబాబు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి గ్రంథాలయాధికారి జి.మురళీకృష్ణ, పాఠశాల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలలో మెడికల్ క్యాంప్

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 23 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి పీహెచ్‌సి పరిధిలో గల గ్రామాలైన చిన్న అగ్రహం, పెద్ద అగ్రహం, వాడ మామిడి, గ్రామాలలో డా.సందీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరిగింది. మొత్తం 90 మందికి వైద్య పరీక్షలు చేసి, ప్రస్తుతం ఎవరికి కూడా మలేరియా వంటి వ్యాధులు ప్రబలే లేదని చెప్పారు. రెండు వారాలకు పైగా దగ్గుతో బాధపడుతున్న వారికి ఉమ్మి పరీక్షలు చేసి 22మందికి కఫం పరీక్ష చేయడం జరిగిందని, వాతావరణ మార్పులు వలన జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, కాచి చల్లార్చి వడబోసిన నీరు మాత్రమే త్రాగాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమ తెరలు కచ్చితంగా వాడాలని ముఖ్యంగా వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఓ అశోక్, హెల్త్ అసిస్టెంట్ దేవి నాయుడు, సచివాలయం ఏఎన్ఎం పద్మ పాల్గొన్నారు.

## రక్తహీనత, క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

**అరకులోయ, ఆగస్టు 23, ప్రభాతవార్త**



అరకులోయ శారదానికేతన్ పాఠశాలలో మంగళవారం విశాఖకు చెందిన ఇన్నర్ వేల్ క్లబ్ విద్యా ర్థినీల సౌకర్యార్థం శానిటరీ నాప్కిన్ మిషన్, విద్యార్థుల పౌష్టికాహారంకు సంబంధించిన చక్కీలను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా అధ్యక్షులు సౌమ్య, కార్యదర్శి డా.బి. రజిని, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కోశాధికారి విభా అగర్వాల్, స్పీకర్ డా.అనుపమ, సభ్యులు షీలా మురళీధరన్, ఉష, రమ, భిన్న, ఐద్వా జిల్లా కార్యదర్శి వివి జయ, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కిల్లో సురేంద్రతో కలిసి శారదా నికేతన్ పాఠశాలకు చేరుకుని విద్యా ర్థులకు రక్తహీనత, క్యాన్సర్‌పై అవగాహన కల్పించి, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆడ పిల్లలు మహిళలు సౌకర్యార్థం 18004255438 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని సమస్యలు ఉంటే ఈ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి వి.వి జయ మాట్లాడుతూ ఆడపిల్లల ఆరోగ్యమే లక్ష్యంగా మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులకు ఐద్వా తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. శారదానికేతన్ పాఠశాల వైస్‌ప్రిన్సిపల్ ఎస్ చిరంజీవిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ విఆర్ఎకు ఘన నివాళి

**ముంచంగిపుట్టు, ఆగస్టు 23, ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం కించాయిపుట్టు పంచాయితీ కించాయిపుట్టు గ్రామంలో రిటైర్డ్ విఆర్ఎ ట్లోంగి సన్యాసి అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కించాయిపుట్టు గ్రామానికి చేరుకుని సన్యాసి పార్థివ దేహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. మండల అధ్యక్షుడు కిలో బలరాం, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ అడికటియ తిరుపతిరావు, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ ఐటీడిపి అద్యక్షుడు కూడ వెంకటరావు, టీడిపి సీనియర్ నాయకులు గడ్డంగి రామమూర్తి, శంకరరావు, మండలం టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పెలమాల చిరంజీవి టీడీపీ నాయకులు కిలో లైకోన్, కిల్లో సన్యసమ్మ నాగేశ్వరరావు, త్రినాథ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రుణాలు వసూలలో అలసత్వం వహిస్తే చర్యలు

**అనంతగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



రుణాలు రికవరిలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం వెలుగు సిబ్బందితో సమావేశమయ్యారు. మండలంలోని ఎన్ని సంఘాలు ఉన్నాయి. తీసుకొన్న రుణాలు చెల్లింపు తదితర వాటిపై అరా తీశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సుమారు 8 కోట్ల రూపాయల స్త్రీనిధి ఎస్ఐ సబ్‌ప్లాన్ రుణాల బకాయిలు ఉన్నట్లు గుర్తించామని, త్వరితగతిన రుణాలను వసూలు చేసి, కొత్త రుణాలు ఇచ్చేవిధంగా సిబ్బంది కృషి చేయాలని సీసీలకు ఆదేశించారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత వంటి పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా చర్యలు తీసుకోవాలని, ఏపీఎం సురేష్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**అనంతగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని జెడ్పీటిసి గంగరాజు అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం నాడు రాష్ట్ర విద్యాసంస్థల బంధు నేపథ్యంలోని అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గంగరాజు మాట్లాడుతూ పాటశాలలు, కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, టోకురు సర్పంచ్ కిల్లో మోస్య పాల్గొన్నారు.

## ఈ పంటను నమోదు చేయించుకోవాలి : జిల్లా వ్యవసాయ అధికారి

**మాడుగుల, ఆగస్టు 23 ప్రభాతవార్త**



ప్రభుత్వం నుంచి కావలసిన సహకారం పొందాలన్నా, పంటల బీమా పొందాలన్నా, పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలన్నా, ప్రతి రైతు తాము సాగు చేస్తున్న పంటలను విధిగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని అనకాపల్లి జిల్లా వ్యవసాయ అధికారి జిఎస్ఎస్ఎన్ లీలావతి చెప్పారు. మంగళవారం ఆమె మాటూరు మండలంలో ఎం.కోటపాడు వీర వల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీ లించి సిబ్బందికి సూచనలు చేశారు. ఆయా గ్రామాల్లో రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు తాము సాగు చేస్తున్న పంటను ఈ పంటలో నమోదు చేసుకోవడం ద్వారా వైఎస్సార్ పంటల బీమాకు అర్హత పొందవచ్చని, రైతు భరోసా పొంద వచ్చని, బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చని, పండిన పంటకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం గిడ్డంగి సౌకర్యం పొందవచ్చు అన్నారు. కాబట్టి రైతులందరూ ఈ నెల 31వ తేదీలోగా తమ పంటలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు డి.సత్యనారాయణ, బి.జగన్నాథ రావు ఆర్బికే సిబ్బంది రాజేశ్వరి, మేఘమాల పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ సందర్భంగా నాయకుల అరెస్టు

**ఎస్.రాయవరం ఆగస్టు 23 ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నేపథ్యంలో వామ పక్ష నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మంగళవారం ఉదయం సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఉదయం నుండి గృహ నిర్భంధం చేసి, అనంతరం ఎస్.రాయవరం పోలీసుస్టేషన్‌కి తరలించారు. విద్యార్థులు సమస్యలు, సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, పాఠశాలలు విలీనం రద్దు చేయాలని కోరుతూ మంగళవారం విద్యార్థి సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు మద్దతుగా పాల్గొంటారేమోనని ముందస్తు అరెస్టు చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలు పరిష్కరించడం చేతకాని ప్రభుత్వం సిపిఎం నాయకులను, విద్యార్థి సంఘాల నాయకులు అరెస్టు చేయడం అన్యాయమన్నారు. పోలీసులతో ఉద్యమాలను అణచివేయాలని చూడటం అవివేకమన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలు, సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఏఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు వి.అప్పలరాజులను 151 నోటీసుపై వ్యక్తి గత పూచీ కత్తులపై విడుదల చేశారు.

## మన ప్రభుత్వం సమస్యలుండకూడదు : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

**నక్కపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



ఇది ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని, ఏ ఒక్కరికి ఎటువంటి సమస్యలుండకూడదని, ఉంటే పరిష్కారానికి కృషి చేయడమే ప్రధాన లక్ష్యంతో మీ ముందుకు వచ్చానని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని రమణయ్యపేట, రేబాక, శివారు గ్రామాలైన తిరుపతిపాలెం, రేవళ్ల గ్రామాల్లో పర్యటించారు. మంగళవారం వారి గ్రామా లకు వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను సర్పంచ్ కర్రి శ్రీను, లక్ష్మి, ఎంపీటీసీ, పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ముందుగా రమణయ్యపేటలో పర్యటించిన ఎమ్మెల్యే వృద్ధు లను పలకరించి ఫించన్లు అందుతున్నాయా లేదా అని అడగ్గా ఒకరు తప్ప అందరూ అందు తున్నాయని, జగనన్న, మీరు చల్లగా ఉండాలని చెప్పడంతో సంతోషించారు. మురుగు నీరుతో ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. ప్రధానంగా ఇండ్లు మంజూరు చేయాలని మహిళలు ఆయన దృష్టికి తీసుకు రాగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఉపాధి పనులు జరగడం లేదని విఆర్పిని నియమించాలని కోరగా స్పందించిన ఆయన తక్షణ మే పనులు చేపట్టాలని ఎపీవో ఈశ్వరరావుకు ఆదేశించారు. రేబాక గడప గడపకు కార్యక్రమం లో సీతంపాలెం రేబాక రహదారి మంజూరు చేయాలని పోడు భూములకు పట్టాలివ్వాలని అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఆయన మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి ఏపివో ఈశ్వరరావు, ఇవో ఆర్డీ వెంకటనారాయణ, సింహాచలం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు, జనపరెడ్డి శేషారత్నం, సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు, ఎరిపల్లి నగేష్, నల్లల రామకృష్ణ, కరణం ఈశ్వరరావు, అల్లు రమణ, బొప్పా శ్రీను, సరిపల్లి ముసలయ్య, సూరకాసుల గోవిందు, దోని గోపి, కార్యదర్శి కిరణ్‌కుమార్, సచివాలయ సిబ్బందిలు ఉన్నారు.

## ఆ నవ్వులు... ఉత్తేజపర్చాయి...

**దేవవరంలో చోటు చేసుకున్న కలయిక**

**నక్కపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు ప్రక్కనే ఉన్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీని భుజం తట్టి ఆనందంలో పలకరించిన సందర్భం, వారి ఇరువురు నవ్వులు చుట్టు ఉన్న నాయకులను ఉత్తేజపర్చింది. మండలంలోని దేవవరంలో ఒక ప్రారంభోత్సవానికి వచ్చిన ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ట పాపారావులు హాజరయ్యారు. భవనంలో ఒక గదిని ప్రారంభించు అంటూ నానాజీని భుజం తట్టి ప్రోత్సహించిన సన్నివేశం చుట్టూ ఉన్న వారిని ఆనంద భరితులను చేసింది. నవ్వులు ఆపుకోలేకపోయారు. ఎప్పుడు ఇలా ఉంటే చాలు అంటూ చర్చించుకున్నారు.

## నాడు-నేడు పనులకు శంకుస్థాపన

**నక్కపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట యుపి పాఠశాలకు నాడు నేడు అదనపు తరగతి గదులు నిర్మాణానికి సంబంధించిన పనులకు మంగళవారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, నర్సింహమూర్తి, దండు బల రామరాజులు స్వాగతం పలికారు. ప్రతీ ఊరిలో ఒక మంచి పాఠశాల ఉండాలి, ప్రతీ పేదవాడు చదువుకోవాలి అదే ఈ ప్రభుత్వ లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమంలో పెట్ల పోతురాజు, పైల సత్తిబాబు, పైల అప్పలనాయుడుతో పాటు మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, వైకాపా నాయకులు, శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, అల్లు రమణ, నల్లల రామకృష్ణ, దండు బలరాంరాజు, గొర్ల బాబూరావు, ఎరిపల్లి నగేష్, బొప్పా శ్రీను, యలమంచిలి మధు, సూరిసత్తి, పైల అప్పలనాయుడు, సత్తిబాబు, చంటి రాజు, సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, నర్సింహమూర్తి, అంగరాజు రాము, ప్రధానోపాధ్యాయులు గారా రాజబాబు, ఇవో ఆర్డీ వెంకట నారాయణ, కార్యదర్శి సాయిలక్ష్మి, ఎం.శ్రీనులు ఉన్నారు.

## 25,26న కేంద్ర మంత్రి మురళీధరన్ పర్యటన

**భీమునిపట్నం, ఆగస్టు 23 ప్రభాతవార్త**



భీమిలి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం భీమిలి నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విశాఖ జిల్లా ప్రవాస్ యోజన సంయో జక్ (మంత్రులు జిల్లాలో పర్యటించే కార్యక్రమానికి ఇన్‌చార్జ్) ఎన్.విజయానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భీమిలి నియోజకవర్గంలో 25,26న జరగనున్న కేంద్ర మంత్రి మురళీ ధరన్ పర్యటన వివరాలను తెలియజేశారు. భీమిలి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీను బలోపేతం చేయడం కోసం తరచూ కేంద్ర మంత్రి పర్యటనలు వుంటాయని, వచ్చే 25న ఉదయం 11 గం.లకు పిఎంపాలెంలో వున్న సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజ్‌లో విద్యార్థులను కలవనున్నారు. తర్వాత మధ్యాహ్నం గం 12:30 నిలకు అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా పాండ్రంగిలో వున్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మస్థలాన్ని సందర్శించనున్నారు. తర్వాత మధ్యాహ్నం 1:30నిలకు పద్మనాభంలో వున్న మొదటి ప్రపంచ యుద్ధ అమరుల స్థూపాన్ని సందర్శించనున్నారు. తర్వాత మధ్యాహ్నం 2గం.కు బిజెపి కార్యకర్త ఇంటిలో మంత్రి భోజనం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ప్రవాసయోజన సంయోజక్ మత్స్యకార సెల్ జిల్లా కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, భీమిలి అర్బన్ మండల అధ్యక్షులు కంటుభుక్త సునీత, మధురవాడ మండల అధ్యక్షులు బండారు అనిల్ కుమార్, తగరపువలస మండల అధ్యక్షులు శీరపు రామలక్ష్మి, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు యండా అప్పారావు, కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర సోషల్ మీడియా కన్వీనర్ పివీవీ ప్రసాద్‌రావు పట్నాయక్, మండలాల ప్రధానకార్యదర్శులు సారిక సన్యాసిరావు, గొట్టిపల్లి అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శులు గొట్టిపల్లి అప్పారావు, జీఆర్ఎస్ఎన్ రాజు, భీమిలి అర్బన్ మండల ఉపాధ్యక్షులు పోలుబోతు విజయ, కోశాధికారి సూరాడ ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడికి సత్కారం

**పాడేరు, ఆగస్టు23, ప్రభాతవార్త**



నూతనంగా ఎన్నికైన అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అభినందనలు తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం విజయవాడలో నిర్వ హించి జిల్లా స్థాయి అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షులుగా పాడేరు మండలం, గొండెలి గ్రామ సచివాలయంలో సంక్షేమం విద్యాసహాయకుడుగా విధులు నిర్వహిస్తున్న లకే నాని పాత్రుడు ఎన్నికైన సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాపార్టీ అధ్యక్షులు, పాడేరు నియో జకవర్గం శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తలార్సింగిలో తన క్యాంపు కార్యాలయంలో దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.టి.నరసింగరావు, ఎంపీటీసీ గిడ్డి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువకుని అదృశ్యం

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**



ఇంటి నుండి బయటకు వెళ్ళిన కుమారుడు అదృశ్యం అయినట్టు ఓ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరిపాలెంలోని పార్వతి నగర్‌లో నివాసముంటున్న పి.సూర్య సాగర్(22) ఈనెల 19న సాయంత్రం 6 గంటలకు సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. అలా బయటకు వెళ్లిన సూర్య సాగర్ తిరిగి ఇంటికి చేరకపోవడంతో అతను కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్క ప్రాంతాల్లో బంధువుల వద్ద వెతికిన ఫలితం లేకపోవ డంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు. తండ్రి పి.శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీ సులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఎయిర్‌పోర్ట్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పారిశుధ్య పనితీరును మెరుగుపరచండి : మేయర్

**విశాఖపట్నం, ఆగస్టు23, ప్రభాతవార్త**



విశాఖ నగరంలో పారిశుధ్య పనితీరును మెరుగుపరచాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనర్ డా.జి.లక్ష్మీశతో కలసి ప్రజారోగ్యపు అధికారులతో పారిశుధ్య పనితీరుపై సమీక్ష జరిపారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనితీరుపై ఫిర్యాదులు అధికంగా అందుతున్నాయని, డయల్ యువర్ మేయర్, స్పందనలలో కూడా పారిశుధ్య పనులపై ప్రజల నుండి ఫిర్యాదులు విరివిగా వస్తున్నాయన్నారు. ఫిర్యాదులను నిర్ణీతకాలంలో పూర్తిచేసి పారిశుధ్యం మెరుగుపరచాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. అదనపు కమిషనర్ వై.శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్లు, ఎఎంఒహెచ్‌లు, శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## చవితి ఉత్సవాలకు నిబంధనలు తప్పనిసరి

**యలమంచిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అనకాపల్లి జిల్లా ఎస్పీ, పరవాడ డి.ఎస్.పి సూచనల ప్రకారం యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ తన కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ గఫూర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేవారు తప్పనిసరిగా నియమ నిబంధనలు, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ట్రాఫిక్కు అంతరాయం లేకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, సౌండ్ పొల్యూషన్ చేయరాదని కమిటీ వారు తప్పనిసరిగా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని రోజుకు వంద రూపాయలు కట్టవలెనని ఆ చలానాను పరవాడ డిఎస్పికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వినాయక చవితి పందిళ్ల ఏర్పాటుకు ఫైర్ ఎలక్ట్రికల్, మున్సిపల్ శాఖ అనుమతి పొందిన తర్వాత మాత్రమే పోలీస్‌శాఖ అనుమతి పొందాలని తెలిపారు. మండపాలు వద్ద శబ్ద కాలుష్య క్రమబద్ధీకరణ, నియంత్రణ నిబంధనలు ప్రకారం రెసిడెన్షియల్ ఏరియా నందు పగలు 55 రాత్రి 45 డెసిబుల్స్ మించకుండా ఉండేవిధంగా బాక్స్ టైపు స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం నుండి 6గం.ల నుండి రాత్రి 10గం.ల వరకే మాత్రమే ఉపయోగించాలి. లౌడ్ స్పీకర్లను సాయంత్రం 6 గం.ల నుండి రాత్రి పది గం.ల వరకు, రాత్రి 10 గం.ల నుండి ఉద యం 6 గం.ల వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని విగ్రహాల ఎత్తు బరువు ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం చేసే తేదీ సమయం నిమజ్జన మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని తెలిపారు. మండపాలలో దీపారాధన వలన అగ్నిపర్వతాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ వైర్లను, ప్రకాశంవంతమైన లైట్లు వినియోగంలో జాగ్రత్త వహించాలని ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరగ కుండా వైరింగ్ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండ పాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారు వారి ప్రతినిధులు కాపలా ఉండాలని మండపాలు వద్ద ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు నీరు ఇసుక ఏర్పాటు చేసుకొని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి పందిరి వద్ద నిర్వాహకులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, 24/7 సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వినా యక పందిళ్లు కానీ విగ్రహం పెట్టే ప్రదేశం కానీ రోడ్డుపై ఉండరాదని బ్యానర్లు కానీ ఫ్లెక్సీలు గాని రోడ్డుపై పెట్టరాదు వినాయక పందులు వలన ఎటువంటి ట్రాఫిక్ సిబ్బంది కలక్కుండా చూసుకోవాలని తెలిపారు. ఊరేగింపు సమయంలో ఇతర కులాల మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం రికార్డులు, బ్యానర్లు ప్రదర్శన చేయరాదని అలాగే ఊరేగింపు తో పాటు వెళ్లే మత నాయకులు వేరే మతాలకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇవ్వకుండా మతసామరస్యం పాటించాలని కోరారు. ఆయా పరిసర ప్రాంతాల్లో అనుమానిత కొత్త వ్యక్తుల సమాచారం గురించి గానీ వదిలి వేసిన వస్తువుల గురించి గానీ ఉత్సవ నిర్వహకులు వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆ విగ్రహ నిమర్జనం ఊరేగింపు సమయంలో రంగులు చల్లడం లౌడ్ స్పీకర్లను ఉపయోగించడం మందు గుండు సామాగ్రిని వినియోగించరాదని తెలిపారు. పందిళ్ళ వద్ద, ఊరేగింపు సమయాల్లో అనుచిత ప్రదర్శనలు అసభ్యనాట్య ప్రదర్శనలు జరగకుండా, మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాకులు బాధ్యత వహించాలని కోరారు. ఊరేగింపు సమయంలో భారీ వాహనాలు పెట్టరాదని లారీలపై గాని ర్యాలీలపై గాని ఆర్కెస్ట్రాలను వినియోగించరాదని ఊరేగింపు సమయాల్లో కర్రలు ఇతర ఆయుధములను ధరించి పాల్గొన రాదని నిమజ్జనం ఊరేగింపు అనుమతించిన సమయం రూటు కచ్చితంగా పాటించాలని కోరారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా రద్దీని నివారించేందుకు, భద్రత కొరకు తగినంత మందిని వాలంటీర్లను ఉత్సాహ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన అర్జీదారుడు, కార్యనిర్వహకులు బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. ఈకార్య క్రమంలో రూరల్ ఎస్సై సన్నీ బాబు టౌన్ ఎస్ఐ ఆమన్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ

**యలమంచిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్‌ను లక్ష్మీనారాయణ అనకాపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ క్రైమ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ టౌన్ పరిధిలో చోరీకురైన ప్రాపర్టీ, కేసులు వివరాలను పూర్తిగా పరిశీలించారు. చోరీలో ఇప్పటివరకు రికవరీ అయిన వాటిపై ఆరా తీశారు. ఆయనతోపాటు టౌన్ ఎస్ఐ అమన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.ఎఫ్.ఐ విద్యార్థుల అరెస్టును తీవ్రంగా ఖండించిన సిపిఎం

**పాడేరు, ఆగస్టు23, ప్రభాతవార్త**

న్యాయసమ్మతమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాపితంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ నాయకులను అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కమిటీ ఖండించింది. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. తరగతుల విలీనం నిలుపుదల చేయాలని, పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని తదితర సమస్యలపై పలు విద్యార్థి సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. సమస్యలు పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్బంధం ప్రయోగించి వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ముందస్తుగా పాడేరులో అరెస్టులు చేయడం గర్హనీయమన్నారు. ఈ సందర్భంగా పాడేరులో అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.పార్దు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.చిన్న రావు, జిల్లా నాయకులు పి.సింహాద్రి, పి.లోకేష్, డి.పాపారావు, పి.వరహాల బాబు జూనియర్ కాలేజి మైదానంలో అక్రమంగా అరెస్టు చేసి పాడేరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హుకుంపేట, పాడేరులో ర్యాలీ నిర్వహిస్తున్నా విద్యార్థులను భయపెట్టడం, అడ్డుకోవడం దారుణం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వనికి తగదు. పాడేరు పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేసిన విద్యార్థి నాయకుల ఫోన్ లాగేసుకుని నేలపై కుర్చుబెట్టడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా విద్యార్థి సంఘాలతో చర్చించి న్యాయసమ్మతమైన వారి సమస్యల్ని పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్ చేశారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి**

**పాడేరు,ఆగస్టు23, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి సమస్యలను అధిగమించేలా అడుగులు వేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను కోరారు. మంగళవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్స్, నాడు-నేడు కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ పథకాలకు నిధుల కొరత లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన పనులకు చెల్లింపులు కూడా జరిగాయని, బకాయిలు ఏమీ లేవని వివరించారు. ప్రభుత్వ ఆశయాలను సీరియస్‌గా తీసుకోవాలని, కాంట్రాక్టర్లను పిలిచి పనులు వేగంగా పూర్తి చేయించాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అల్లూరి సీతారామరాజు జిల్లా కొంత వెనుకబడి ఉందని కేవలం 87 శాతం మాత్రమె సాధించందని తెలిపిన ముఖ్యమంత్రి, ఇటీవల అనుకోని వరదలు సంభవించటం ఒక కారణం ఐనప్పటికీ కలెక్టర్ మరింత చొరవ తీసుకోవాలని సూచించారు. వేతనదారులకు సగటు వేతనం రూ.205లుగా ఉందని, దీనిని రూ.240లకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేసే బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని తెలిపారు. ఉపాధిహామీ ద్వారా చేపట్టే భవన నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 310 చోట్ల గ్రామ సచివాలయాలు గ్రౌండింగ్ కాలేదని, ఈ ప్రాంతాల్లో పనులు ప్రారంభించి డిసెంబర్ నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలపై కూడా కలెక్టర్లు దృష్టి సారించాలని, వెనుకంజలో ఉన్న జిల్లా కలెక్టర్లు మరింత ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 2వ విడతలో నాడు - నేడు క్రింద చేపట్టిన పాఠశాలలు పూర్తికావాలని, కలెక్టర్లు ఈ విషయమై ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి పాఠశాల, ఆసుపత్రిలో ఫిర్యాదుల నెంబర్‌ను ప్రకటించాలన్నారు. డిజిటల్ లైబ్రరీలపై సమీక్షిస్తూ డిసెంబర్ నాటికి 4500 గ్రామ పంచాయితీల్లో ఫైబర్ ఆప్టికల్ కేబుల్ వేయాలని, ఇందుకు తగిన విధంగా కలెక్టర్లు దృష్టి సారించాలని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపట్టి, ప్రారంభం కాని చోట్ల ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు. రీసర్వేను వీలైనంత త్వరగా పూర్తిచేసి, జగనన్నహక్కు పత్రాలను లబ్ధిదారులకు అందజేయాలని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే స్పందనలో కలెక్టర్లు, జేసీలు, రెవిన్యూ డివిజనల్, జిల్లా, మండల అధికారులు విధిగా హాజరుకావాలని అన్నారు. స్పందనకు వచ్చే అర్జీదారులకు తృప్తిపరిచేలా శాఖాధిపతులు ఇచ్చే సమాధానాలు ఉండాలని, నిర్ణీత గడువులోగా అర్జీదారులకు వివరాలు అందజేయాలని సూచించారు. ఈ నెల 25న నేతన్న నేస్తం, వచ్చే నెల 22న వై.ఎస్.ఆర్.చేయూత లబ్ధిదారులకు అందించనున్నామని, లబ్ధిదారుల వివరాలు అందరికీ తెలిసేలా ప్రదర్శించాలన్నారు. సచివాలయ సిబ్బంది సహకారంతో దిశా యాప్ ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, ఎస్పీ సతీష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సుజాత, పంచాయితీ రాజ్ శాఖ పర్యవేక్షక ఇంజినీర్ జవహర్, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు, గృహ నిర్మాణ సంస్థ పథక

## పథకం ప్రకారమే రోబరీ

**బంగారు పుస్తుల తాడుకు ఆశ పడి -దాడి చేసి రోబరీకి పాల్పడిన మహిళ అరెస్ట్ -52 గ్రాముల బంగారం స్వాధీనం**

**(విశాఖ క్రైమ్ /భీమిలి- ప్రభాతవార్త)**

పుణ్యానికి వెళ్తే పాపం ఎదురైందంట. ఎదురింటిలో తెలిసిన మహిళకు పెట్టుకోవడానికి బంగారు పుస్తుల తాడు ఇవ్వడమే పాపమైంది. బంగారు పుస్తుల తాడుకు ఆశ పడి సొంతం చేసుకోడానికి పథకం పన్ని సాయం చేసిన మహిళపై దాడిచేసి దొంగతనానికి పాల్పడింది. నేరస్తురాలిని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి నాగన్న తెలియజేశారు. భీమిలి, పాల మూల కొద్దు గ్రామంకి చెందిన కొయ్య ఈశ్వరమ్మ(68) స్థానికంగా సత్తెమ్మ తల్లి దేవాలయం దగ్గర ప్రతి బుధ వారం కొబ్బరికాయలు అరటి పళ్ళు అమ్ముకుని జీవనం సాగిస్తుంది. కొయ్య ఈశ్వరమ్మ భర్త పొలం పనులకు వెళుతుంటాడు. వీళ్లకు ముగ్గురు సంతానం పిల్లలు విజయవాడలో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో కొయ్య ఈశ్వరమ్మకు పరిచయస్తులు లైనా కొయ్య పద్మ ఎదురెదురుగా నివాసం ఉంటున్నారు. కొయ్య పద్మ శుభకార్యాలకు బయటకు వెళ్ళేటప్పుడు కొయ్య ఈశ్వరమ్మ దగ్గర ఉన్న బంగారం పుస్తెలతాడును అప్పుడప్పుడు అడుగుతూ ఉండేది. ఈశ్వరమ్మ పద్మకు ఇచ్చేది కొయ్య పద్మకు అదే గ్రామంలో సుమారు 15 లక్షల అప్పు ఉండడం వలన కొయ్య ఈశ్వరమ్మ బంగారపు పుస్తుల తాడుపై మనసుపడి తాడును ఈ నెల 22న స్వాధీనం చేసుకోవడానికి పథకం వేసింది. కొయ్య ఈశ్వరమ్మ వద్దకు ఉదయం సుమారు పది గంటలకు వెళ్లి బంగారపు తాడును శుభకార్యంకు వెళ్ళుటకు అడిగింది. దీంతో కొయ్య ఈశ్వరమ్మ ఇవ్వకపోవడం వలన తిరిగి పద్మ తన ఇంటికి వెళ్లిపోయి పథకం ప్రకారం తన ఇంటి నుండి చాకు పట్టుకొని వెళ్లి ఈశ్వరమ్మపై ఎవరు లేని సమయంలో సాయంత్రం సుమారు ఐదు గంటలకు విచక్షణారహితంగా నుదుటిపై తలపై చేతులపై గాయపరిచి బంగారపు తాడును తీసుకొని పరారయ్యింది. తర్వాత పద్మ తన ఇంటికి వెళ్లి బట్టలపై రక్తం మరకలు ఉండడం వలన వాటిని తీసి బకెట్లో నానబెట్టి దుస్తులను మేడపై పెట్టి బంగారు పుస్తుల తాడును తన ఇంటిలో దాయడం జరిగింది. స్పృహ కోల్పోయిన కొయ్య ఈశ్వరమ్మ కొంత సమయం తర్వాత బయటకు వచ్చి కేకలు వేయడంతో బంధువులు చుట్టుపక్కల వాళ్ళు వచ్చారు. స్థానికులు ఏం జరిగిందని అడుగగా కొయ్య పద్మ తనను గాయపరచి బంగారం పుస్తెలతాడు తీసుకుపోయిందని చెప్పింది. తర్వాత ఆమెను అనిల్ నీరుకొండ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం పంపించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు నిందితురాలు పద్మను అరెస్ట్ చేసి చోరి సొత్తు 52 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. కేసును ఛేదించిన నార్త్ క్రైమ్ ఏసీపీ రమేష్ బృందాన్ని డిసిపి అభినందించారు.

## సైబర్ వల..!!

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**

సైబర్ నేరగాళ్లు విసురుతున్న వలకు చిక్కుకుని ఎందరో విలవిల్లాడుతున్నారు. రోజుకో రకం చీటింగ్‌తో బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా సైబర్ నేరగాళ్లు విశాఖలో ఫుల్ క్యాష్ ఉన్న అకౌంట్స్‌ను టార్గెట్ చేశారు. వాట్సాప్ మేసేజ్‌లతో మాయ చేశారు. ఏకంగా బ్యాంకు ఉద్యోగులనే ఏమార్చారు. ఫైనల్‌గా వాళ్లు అనుకున్న విధంగా లక్షలు కొట్టేశారు. బాధితులకు అనుమానం వచ్చి అడిగితే కానీ, సైబర్ నేరగాళ్ల వ్యవహారం బయటపడలేదు.

**బ్యాంకు ఉద్యోగికి బురిడీ.. రూ. 29.18 లక్షల స్వాహా..**

యూనియాన్ బ్యాంక్‌లో వాట్సాప్ మెస్సేజ్‌తో 29.18లక్షలను సైబర్ ముఠా స్వాహా చేసినట్టు ఓ ఖాతాదారుడు బ్యాంక్ అధికారులకు చెబితే గాని మోసం తెలియలేదు. నగరంలోని ద్వారకానగర్ యూనియన్ బ్యాంకులో మహాలక్ష్మి ఆటో ఏజెన్సీకి బ్యాంక్ అకౌంట్ ఉంది. సోమవారం మధ్యాహ్నం బ్యాంకులోని ఓ ఉద్యోగికి ఒక వాట్సాప్ మెసేజ్, ఫోన్ కాల్ వచ్చింది. తన చెక్ బుక్ పత్రాలు అయిపోయాయని, వెంటనే ఓ అకౌంట్కు డబ్బులు జమ చేయాలని ఫోన్లో కోరారు. ఏ నంబరుకు డబ్బులు జమ చేయాలన్నది తాను ఓ లేఖ కూడా పంపుతున్నానని చెప్పారు. వెంటనే బ్యాంక్ ఉద్యోగి తనపై ఉద్యోగికి విషయాన్ని చెప్పారు. మహాలక్ష్మి ఆటో ఏజెన్సీస్ యజమాని వంశీకృష్ణ నేరుగా వచ్చి అడుగుతున్నారేమోనని ఆయన భావించారు. వంశీ చెప్పినట్లు చేయమన్నారు. ముందు రూ.3.90 లక్షలను ఆ వ్యక్తి సూచించిన అకౌంట్కు బదిలీ చేశారు. ఆ తర్వాత మరో మూడు అకౌంట్లకు రూ.8.72 లక్షలు, రూ.8.67లక్షలు, రూ.7.87 లక్షలు పంపాలని మరో వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఎలాగూ నగదును బదిలీ చేయమన్నారు కదా అన్న ఉద్దేశంతో రెండోసారి ఆ బ్యాంకు ఉద్యోగి తనపై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే డబ్బుల్ని బదిలీచేశారు. తమ అకౌంట్లో నుంచి డబ్బులు బదిలీ అయినట్లు వంశీకృష్ణ మొబైల్‌కు మెసేజ్ వెళ్లింది. తాము డ్రా చేయకుండా డబ్బులు ఎందుకు అకౌంట్ నుంచి మాయం అయ్యాయని వంశీ ఆశ్చర్యపోయారు. మొత్తంగా రూ.29.18లక్షలు బదిలీ కావడంతో బ్యాంకు మేనేజర్‌కు ఆయన ఫోన్ చేశారు. ఆయన నుంచి స్పందన లేకపోవడంతో వంశీకృష్ణ నేరుగా యూనియన్ బ్యాంకుకు వెళ్లారు. విషయాన్ని అక్కడి సిబ్బందికి వంశీకృష్ణ చెప్పడంతో వారంతా షాకయ్యారు. వెంటనే నగదు బదిలీ అయిన అకౌంట్‌ని బ్యాంకు అధికారులు ఫ్రీజ్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు.

**బాస్ పేరిట మెసేజ్.. అమెజాన్ గిఫ్ట్ కార్డు పేరిట మోసం..**

అమెజాన్ గిఫ్ట్ కార్డు పేరిట వలపన్ని ఓ ప్రయివేట్ ఉద్యోగిని మోసం చేసిన సంఘటన విశాఖలో మంగళవారం వెలుగుచూసింది. ప్రైవేటు ఉద్యోగులకు అమెజాన్ గిఫ్ట్ కార్డు కొనాలంటూ వాట్స్ యాప్‌లో వారి బాస్ పేరిట మెసేజ్ రావడంతో బాస్ చెప్పారని గిఫ్ట్ కార్డు కొని ఓ ప్రైవేటు ఉద్యోగి మోసపోయాడు.

**జిల్లా కలెక్టర్ పేరుతో డబ్బులు వేయాలంటూ సందేశాలు..**

సైబర్ నేరస్తులు ఆఖరికి విశాఖ జిల్లా కలెక్టర్‌ని కూడా వదలలేదు. సైబర్ నేరస్తులు జిల్లా కలెక్టర్ పేరుతో డబ్బులు వేయాలంటూ అధికారులకు సందేశాలు పంపారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పోలీసులకు ఫిర్యాదు చేయడం దర్యాప్తుకై రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించడం జరిగిపోయింది. ఆరు నెలల క్రితం జిల్లా ఆరోగ్యశాఖ అధికారులకు, సివిల్ సప్లై అధికారులకు, సూపరెంట్ ఇంజనీరింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్, వాట్సప్ డీపీ నుండి సందేశాలు వచ్చాయి. సమావేశంలో ఉన్నానని, అర్జెంటుగా డబ్బులు వేయాలని, ఆ సందేశం సారాంశం. దీంతో అప్రమత్తమైవారం తా కలెక్టర్ సీసీని కలిసి, డబ్బులు వేయాలంటూ జిల్లా కలెక్టర్ వాట్సాప్ డీపీ నుండి వచ్చిన మెసేజ్‌ల విషయం చెప్పారు. కలెక్టర్ ఆ విధంగా ఎవరికి మెసేజ్లు పంపలేదని, డబ్బులు వేయవద్దని సీసీ వారికి చెప్పి, ఈ విషయాన్ని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ మల్లికార్జున, సీపీ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు.

**గుజరాత్ కేంద్రంగా సైబర్ మోసాలు..!**

విశాఖలో వరుసగా జరుగుతున్న సైబర్ మోసాలపై దృష్టి సారించిన సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. గుజరాత్ నుండి సైబర్ మోసాలు చేస్తునట్టు ప్రాథమికంగా గుర్తించినట్టు తెలుస్తుంది. మంగళవారం సైబర్ క్రైమ్ పోలీసులు ద్వారకా నగర్ యూనియన్ బ్యాంక్ చేరుకొని వంశీకృష్ణ కాజేసిన నగదుపై దృష్టి సారించారు. సైబర్ నేరగాళ్ల వలలో యూనియన్ బ్యాంకు ఉద్యోగులు, జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు,ప్రైవేటు ఉద్యోగులు ఉన్నట్టు వారు గుర్తించారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నట్టు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.

## అవినీతి రహిత పాలన అందించిన ఏకైక ప్రభుత్వం

**ముంచంగిపుట్టు, ఆగస్టు 23 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అవినీతి లేని పాలన సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే సాధ్యమైందనీ వైఎస్సార్ సీపీ నాయకులు, జెడ్పీచైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర భర్త జల్లిపల్లి మూర్తి పేర్కొన్నారు. మంగళవారం ముంచంగిపుట్టు మండలం జోలాపుట్ గ్రామ సచివాలయం పరిథిలో జోలాపుట్ గ్రామంలో 115 గడపలు, దోంద్రు గుడలో 100 గడపలు, కొలబీరులో 32 గడపలు, జప్పర్లో 93 గడపల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయ కులు జల్లిపల్లి మూర్తి గడప గడపకూ వెళ్తూ ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభు త్వమే నేరుగా తలుపు తట్టి పథకాలు అందించడం చరిత్రలో ఇదే తొలిసారని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ మం డలాధ్యక్షులు మల్లికార్జున, ఎంపీటీసీ బాజంగి కమల, సర్పంచ్‌లు దొరనీలకంఠం, గంగాధరం, ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, సీనియర్ నాయకులు గాసీరావు, దామోదరం, యువనాయకులు పద్మారావు, ప్రసాద్, దాసు, రాజు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే

**ముంచంగిపుట్టు, ఆగస్టు 23 ప్రభాతవార్త**



సమాజంలో మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండలంలో గల జోలాపుట్టు పంచాయితీ కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలను మంగళవారం అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సంద ర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో పర్యావరణ పరి రక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే ఫాల్గు ణ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్‌లు నీలకంఠం, గంగాధర్, నరసింగరావు, ఎంపీటీసీలు కమల, కొండమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, ఎంపీడీవో ఏవివి కుమార్, తహశీల్దార్ నర్సమ్మ, ఏటిడబ్ల్యూవో స్వర్ణలత, వైసీపీ నేతలు, జగబంధు, గానిరావు, మూర్తి, తిరుపతి, పులిరాజు, దాసు, మణి,

## గడప గడపకు మన ప్రభుత్వం

**మాడుగుల, ఆగస్టు 23 ప్రభాతవార్త**



మంగళవారం చోడవరం మండలం గౌరీ పట్నం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్ ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం అ య్యే విధంగా అధికారులను ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియ జేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో 170 కిలోల గంజాయి పట్టివేత

**మాడుగుల ఆగస్టు 23 ప్రభాతవార్త**

విశాఖ ఏజెన్సీ నుంచి ఒక కారులో అక్రమంగా తరలిపోతున్న 170 కిలోల గంజాయిని మాడుగుల పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై దామోదర్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం, మంగళవారం ఉదయం ఘాట్ రోడ్ జంక్షన్‌లో వాహనాలు దానికి చేస్తుండగా విశాఖ ఏజెన్సీ నుంచి ఒక కారులో తరలిపోతున్న 170 కిలోలు గంజాయి గుర్తించి సీజ్ చేసామని చెప్పారు. నిందితుడు పరారైన కారును కూడా సీజ్ చేసామని ఆయన చెప్పారు.

## దుచ్చరపాలెంలో పొలంబడి కార్యక్రమం

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 23 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలం దుచ్చరపాలెం గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ జాహ్నవి మాట్లాడుతూ రైతులకు ఎరువులు, పురుగుల మందుల వాడకం తగ్గించి సేంద్రీయ సాగు పద్ధతుల ద్వారా పంటలు పండించాలని రైతులకు చెప్పడం జరిగింది. పత్తి రైతులు ఈ క్రాఫ్ నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ రైతులకు అందించే అన్నిటినీ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అందించే పథకాల గురించి వివరించారు. ఉద్యానశాఖ అధికారి బాలకర్ణ, స్థానిక విఆర్ఓ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ హాజరయ్యారు.

## అధిక ధరలపై కాంగ్రెస్ పోరుబాట

**చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 23 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలతో ప్రజలను ఇబ్బంది పడుతున్న సందర్భంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. పెంచిన డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలో మరిన్ని సీట్లు కేటయించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం, జీవో నెం.3ని అమలు చేయాలని, బిజెపి, వైసిపి ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో చేపడుతున్న హైడ్రోపవర్ ప్రాజెక్టును తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం చింతపల్లి తహశీల్దార్‌కు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు వినతి పత్రం అందజేశారు. జిల్లా జనరల్ సెక్రెటరీ కంకిపాటి వీరన్నపడాల్, మొట్టడం బాలరాజు, గురుమూర్తి, లకే వెంకటరమణ, వంతల గోపీనాథ్, కిల్లో చిరంజీవి, పాంగి శ్రీనుబాబు, వంతల సత్యనారాయణ, సాగిన కృష్ణం పడల్, శెట్టి ప్రసాద్, పెనుమల కాంతమ్మ, మర్రి ఝాన్సీ, సీదరి కామేశ్వరరావు, మర్రి జగ్గారవు, కొర్ర సుందరరావు, పాంగి మాస్, రీమాల రాజేష్, మువ్వల జోగిరాజు, కొర్ర మోహన్, కొర్ర లింగు బాబు, కొర్ర మోజేసు, గెమ్మెలి కృష్ణ, వంతల చిరంజీవి, వంతల గౌతం, మరి అప్పారావు, అగ్గి రాముడు, గెమ్మెలి ప్రసాద్, కొర్ర శంకర్ మాట్రిక్స్, గేమ్మెలి శంకర్రావు, వంతల సత్తిబాబు, మర్రి చిన్నారావు, మర్రి సత్యనారాయణ, కొర్ర చిన్నారావు, మర్రి దేవరాజు, మర్రి నవీన్, వంతల శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజవంతం

**నర్సీపట్నం, ఆగస్టు 23 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో నిర్వహించిన జాబ్ మేళా విజవంతమయ్యింది. స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ మేళాకు ప్రముఖ కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. చుట్టుపక్కలకు చెందిన 252 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు సేకరించి, వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు. వీరిలో మొత్తం 95 మందిని ఎంపిక చేసి అరబిందో ఫార్మ, అపోలో ఫార్మసీ, డెక్కన్ కెమికల్స్, జాన్సన్ లిఫ్ట్, క్వస్ కార్ప్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చాముండేశ్వరరావు ఆదేశాలతో ఈ ఉద్యోగ మేళా నిర్వహించినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు

**ఎస్.రాయవరం, ఆగస్టు 23 ప్రభాతవార్త**

మండల పరిధిలో 20 రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ జరుగుచున్నదని మండల వ్యవసాయాధికారి సౌజన్య తెలిపారు. మంగళవారం ఉదయం ఆమె మండల కేంద్రంలోని రైతుభరోసా కేంద్రంలో ఎరువుల అమ్మకాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 425 టన్నుల ఎరువులు ఆర్బీకేలకు సరఫరా కాగా 112 టన్నులు పంపిణీ జరిగిందన్నారు. ప్రస్తుతం 313 టన్నులు ఎరువులు ఆర్బీకేల వద్ద అందుబాటులో ఉన్నాయని, రైతు భరోసా కేంద్రం ద్వారా సరఫరా చేసే ఎరువులు ముందుగానే పరీక్ష చేయబడి, నాణ్యతా ప్రమాణాలు పాటించిన తరువాత మాత్రమే రైతులకు అందించబడుతున్నాయన్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి సేవలు మరవలేనవి

7వపేజీ తరువాయి

టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిరస్మరణీయంగా నిలిచి వుంటారని పేర్కొన్నారు. ఆయన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారని తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించారని తెలిపారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ కెదురుగా గుండెను చూపి ఆంధ్రకేసరి అని పేరు పొందారన్నారు. అనంతరం మహోన్నతమైన వ్యక్తిని మనం ఎప్పుడు గుర్తించుకోవాలన్నారు. ఆయన పాలనా దక్షత మనకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనంతరం నగర మేయర్ గొలగాని వెంకటకుమారి విశాఖ నగర పాలక సంస్థ ప్రథమ మేయర్ ఎన్ఎస్ఎన్ రెడ్డి 31వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎవి రమణి, ఎస్ఎస్ వర్మ, వై.శ్రీనివాసరావు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంపై లేదని టీడీపీకి తెలుసు

7వపేజీ తరువాయి

లేరన్నారు. మరి ఆయన ఆస్తిపాస్తులకే కాక రాజకీయాలకూ వారసుడిగా హఠాత్తుగా 8 ఏళ్ళ క్రితం ఊడిపడిన నారా లోకేష్‌పై ఆశలు పెట్టుకుంటున్నారు టిడిపి శ్రేణులు, చినబాబేమో ప్రభుత్వ వాహనాల్లో (పోలీసు) తిరుగుతూ వీధి పోరాటాలు చేస్తున్నాడు. మరి యువనేతలో సమరశీలత, చలనశీలత లేకపోవడం మాత్రం తెలుగు యువతలో కలవరం సృష్టిస్తోంది. మరో పక్క 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం ధైర్యంగా పోటీ చేయడానికి బలమైన మిత్రపక్షం ఏదీ ముందుకు రావడం లేదు. గతంలో టీడీపీకి బలమైన సామాజిక, రాజకీయ పునాదిగా ఉన్న వెనుకబడిన తరగతులు గత మూడేళ్ళ వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో వైయస్ఆర్ కాంగ్రెస్ వైపునకు దాదాపు పూర్తిగా వచ్చేయడం కూడా పచ్చ చొక్కాల పార్టీలో అలజడి సృష్టిస్తోందన్నారు. తెలుగుదేశం చివరిసారిగా అధికరంలోకి వచ్చాక మాత్రమే 2014లో పార్టీలో క్రీయాశీల పదవి పొందిన లోకేష్ బాబు మూడేళ్ళ తర్వాత ఎమ్మెల్సీ, ఆ వెంటనే నాయన కేబినెట్‌లో మంత్రి పదవి సంపాదించేశారని సెటైర్లు వేశారు. ఈ కారణాల వల్ల తన కుమారుడికి ప్రతిపక్షంలో ఉండగా 2004-2009 ప్రజాతంత్ర పోరాటం ఎలా చేయాలో చంద్రబాబు నేర్పించలేకపోయారని పచ్చచొక్కాలు వాపోతున్నాయన్నారు. కొడుకు గురించి బాబు కంగారు పడాల్సింది ఏమీ లేదనీ, సమరశీల ప్రతిపక్ష నాయకుడు కావడానికి తన పుత్రరత్నానికి తర్ఫీదు ఇవ్వడానికి ఇంకా రెండు దశాబ్దాలకు పైగా సమయం ఉందని కూడా రాజకీయ నిపుణులు టీడీపీకి సలహా ఇస్తున్నారట.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్విరామ కొనసాగింపు

7వపేజీ తరువాయి

స్తున్నారు. ఈకార్యక్రమంలో 64వ వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీను, శానిటరీ ఇనె స్పెక్టర్ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో పాటు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిన్నిస్ రికార్డ్ దిశగా ప్లాస్టిక్ నిషేధం

7వపేజీ తరువాయి

అందజేయనున్నారు. ఇది రికార్డు స్థాయిలో వుంటుంది. అని సుబ్బారెడ్డి తెలియజేశారు. ఒక్క చోటు నుంచి ఇంత పెద్ద ఎత్తున ప్లాస్టిక్ సేకరించడం గిన్నిస్ రికార్డ్ లోకి ఎక్క నుందిని అయన తెలియజేశారు. ఇలా సేకరించిన ప్లాస్టిక్ తో షూలు తయారు చేస్తారని చెప్పారు. ఈకార్యక్రమాన్ని విశాఖ ప్రజలు విజయవంతం చేయాలని అమర్‌నాథ్ కోరారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ హరివెంకటకుమారి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ఆదిప్‌రాజు,వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్‌రాజు, నగరపాలక సంస్థ కమిషనర్ లక్ష్మీశా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి ఘటనలో

## 26 మంది బిజెపి నేతలపై కేసు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత ఇంటిపై దాడికి సంబంధించిన ఘటనలో బిజెపి నేతలు, కార్యకర్తలపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మొత్తం 26 మందిపై ఐపిసి 341, 147, 148, 353, 332, 509రెడ్‌విత్ 149 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని ఎమ్మెల్సీ కవిత నివాసం వద్ద సోమవారం బిజెపి నేతలు ఆందోళన నిర్వహించారు. బిజెపి, బిజెవైఎం, మహిళామోర్చా కార్యకర్తలు ఎమ్మెల్సీ కవిత ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. అయితే అక్కడే ఉన్న టిఆర్ఎస్ కార్యకర్తలకు, బిజెపి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ ఘటనలో కొంతమందికి గాయాలయ్యాయి. పోలీసులు బిజెపి కార్యకర్తలను వ్యాన్‌లలో ఎక్కిం చుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో 41 సిఆర్‌పిసి కింద నోటీసులు జారీచేసి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపే అవకాశం ఉందని చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన పోలీస్ అధికారి తెలిపారు.

## ముగిసిన దోస్త్ ఫేజ్-2 దరఖాస్తు గడువు

రిజిస్ట్రేషన్ చేసుకున్న 27,264 మంది

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)లో ఫేజ్-2 రిజిస్ట్రేషన్ల గడువు సోమవారంతో ముగిసింది. ఫేజ్-2 ముగిసే సరికి 27,264 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో 26,848 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఫేజ్-2లో రాష్ట్ర వ్యాప్తంగా 52,670 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారని తెలిపారు. ఫేజ్-1 లో సీట్లు పొందిన విద్యార్థుల్లో గడువు ముగిసే సరికి 86,185 మంది ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారని తెలిపారు. ఫేజ్-2లో సీట్ల కేటాయింపును ఈ నెల 27న చేపట్టనున్నట్టు చెప్పారు. ఫేజ్-2లో సీటును పొందిన విద్యార్థులు ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 10 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఫేజ్-3 రిజిస్ట్రేషన్లకు ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 12 వరకు అవకాశం కల్పించినట్టు లింబాద్రి తెలిపారు.



గాయపడిన ప్రయాణికులను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

## అదుపుతప్పి ఆటో బోల్తా

20 మందికి గాయాలు

**యాచారం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సెకండ్‌హౌస్ హోటల్ ముందు ప్రయాణికులతో వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సుమారు 20 మంది ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. మేడిపల్లి గ్రామానికి చెందిన గౌర అంజయ్య తీవ్రంగా గాయపడడంతో కాలు, చేయి విరిగిపోయింది. ఆయనతో పాటు మరికొంత మంది కూడా తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన స్థానికులు, పోలీసులు బోల్తా పడిన ఆటోను పక్కకు జరిపి గాయపడిన ప్రయాణికులను 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను విస్మరించిన టిఆర్ఎస్

టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వచ్చే సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ బాధ్యతను టీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ విమర్శించారు. మంగళవారం విద్యార్థి జన సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ హాస్టల్ మొజంజాహి మార్కెట్‌ను కోదండరామ్ సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో చాలా రకాలుగా సమస్యలు ఉన్నాయనీ, మెస్ చార్జీలు ప్రభుత్వం చాలా తక్కువగా ఇవ్వడం వల్ల పౌష్టికాహారానికి దూరంగా ఉంటూ శారీరక సమస్యలతో మానసికంగా కుంగిపోయి చదువుకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే బియ్యం అస్సలు బాగోలేకపోవడంతో వంటానికి చాలా ఇబ్బంది అవుతున్నదని ఆరోపించారు. వెంటనే సంక్షేమ, గురుకుల హాస్టళ్లకు ఇచ్చే బియ్యాన్ని మార్చి మంచి బియ్యం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాబు మహాజన్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల సందర్శన కార్యక్రమంతో హాస్టళ్ల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి సినిమా షూటింగ్‌లకు క్లాప్

ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో షూటింగ్‌లకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఈ నెల 25వ తేదీ నుండి షూటింగ్‌లను తిరిగి ప్రారంభించనున్నట్లు ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం ఈ విషయాన్ని తెలిపింది. సినిమా షూటింగ్‌లను ప్రాధాన్యతా క్రమంలో అనుమతించనున్నట్లు వెల్లడించింది. కరోనా వైరస్ మహమ్మారి నేపధ్యంలో మారిన పరిస్థితులు, భారీగా పెరిగిన చిత్ర నిర్మాణ వ్యయం, హీరోలు, డైరక్టర్ల భారీ పారిదోషికాలతో సహా, కనీస వేతనాలు పెంచాలని టెక్నీషియన్స్, జూనియర్ ఆర్టిస్టులు సమ్మెకు దిగడం, మరోపక్క ప్రధానంగా భారీ బడ్జెట్ సినిమాలు సైతం థియోటర్లలో ప్రారంభమైన దరుణంలో ఓటీటీల్లో కూడా విడుదల కావడం వంటి పరిణామాల నేపధ్యంలో నిర్మాతలు ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి న పరిస్థితి ఏర్పడిందని ప్రొడ్యూసర్స్ గిల్డ్ భావించింది. సినీ నిర్మాణ వ్యయాన్ని నియంత్రించే విషయమ ఈ నెల 1వ తేదీ నుండి షూటింగ్‌లను నిలిపివేస్తూ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నిర్ణయానికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సైతం తన పూర్తి మద్దతు ప్రకటించింది. చిత్ర నిర్మాణ సమస్యలకు పరిష్కారం నిమిత్తం కమిటీలను ఏర్పాటు చేసింది. ఒక్కో సమస్య పరిష్కారానికి ఒక్కో కమిటీకి బాధ్యతలు అప్పగించ వాటితో చర్చలు జరిపారు. అలాగే కొందరు స్టార్ హీరోలతో సంప్రదింపులు జరిపి వారి పారితోషికాన్ని తగ్గించుకునేందుకు ఒప్పించారు. అలాగే సినిమా థియోటర్లలో విడుదలైన 8 వారాల తర్వాతే ఓటీటీలోకి తీసుకు రావాలని నిర్ణయించారు. అలాగే థియోటర్లు, మల్టీప్లెక్స్ లలో టికెట్ ధరలు, తిను బండారాల ధరలను ప్రేక్షకులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపధ్యంలో వీటన్నింటి నుండి వచ్చిన అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని ప్రొడ్యూసర్స్ గిల్డ్ సినిమా షూటింగ్‌లను పున:ప్రారంభించాలని నిర్ణయించింది.

## నల్ల చట్టాలు మీవి.. సంక్షేమ పథకాలు మావి!

కేంద్రమంత్రి అమిత్‌షా మాటలు హేయం: మంత్రి హరీశ్‌రావు




బీడీ కార్మికులకు పింఛన్ల మంజూరు పత్రాలు అందిస్తున్న మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తీరు సామాన్య ప్రజ లను ఇబ్బందులు పెట్టేలా ఉన్నాయని.. నల్ల చట్టాలు అమలు చేసిన ప్రభుత్వం బిజెపని..రైతు ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వామని..ప్రజలను తప్పుదారి పట్టించేలా చూస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ అలోచన చేయాలని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల మంగళవారం నిర్వహించిన కృతజ్ఞత సభలో అయన పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం డబ్బులు మంజూరు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఉపాధి హామీ పథకంలో అనేక అంక్షలు పెట్టి రూ.1.12 కోట్లు ఉపాధి కూలీలను ఇబ్బందులు చేసే విధంగా కేంద్రం కొత్త జీవో తెచ్చిందని అరోపించారు. బడా బడా వ్యాపారులపైన ఉన్న ప్రేమ ఉపాధి హామీ పథకం కూలీల మీద లేదని ఉపాధి హామీలో 10 వేల కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు ఉపాధి హామీ పథకం కింద పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. కోడి గుడ్లు మీద ఈకలుపీకే ప్రయత్నం కేంద్రం చేస్తుందన్నారు.

**బీడీ కార్మికులకు ఫించన్ల మంజూరు పత్రాల అందజేత**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రద్దు చేయాలని కేంద్రంలోన బిజెపి చెబుతుందని ఉచితాలు రద్దు కాదు బిజెపి పార్టీని మనం రద్దు చేయాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం 218 మంది బీడీ కార్మికులకు ఫించన్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. బీడీ కార్మికుల కోసం అలోచించిన నాయకుడు ఒక్క సిఎం కెసిఅర్ మాత్రమేనని రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మందికి బీడీ పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడ కూడా బీడీ కార్మికులకు పింఛన్ ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మరో 2,896 దేవాలయాల్లో ధూపదీప నైవేద్యం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలలో అమలు చేస్తున్న దూపదీప నైవేద్యం పథకం కింద కొత్తగా మరో 2896 దేవాలయాలు చేరనున్నాయి. ప్రస్తుతం ఈ పథకం కింద 3645 దేవాలయాలకు నిధులు అందుతుండగా, కొత్తగా ప్రతిపాదనలు అందిన దేవాలయాలతో కలిపి మొత్తంగా ఆ సంఖ్య 6541కి చేరనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేల సంఖ్యలో దేవాలయాలు ఉన్నాయి. అయితే, వాటిలో చాలా వరకు నిధుల కొరతతో ఎలాంటి పూజాదికాలు లేకపోవడంతో శిథిలా వస్థకు చేరుకున్నాయి. వివిధ బ్రాహ్మణ సంఘాల విజ్ఞప్తి మేరకు అప్పటి ప్రభుత్వాలు ధూప దీప నైవేద్యాల కోసం ప్రతీ దేవాలయానికి రూ.2500 కేటాయించేవి. 8 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంతో టీఆర్ఎస్ ప్రభుత్వం నిరాదరణకు గురైన దేవాలయాలపై దృష్టి సారించింది. ఎలాంటి కనీస వసతులు లేని దేవాలయాల్లో దూపదీప నైవేద్యాల కోసం ప్రభుత్వం ప్రతీ నెలా విడుదల చేస్తున్న రూ.2500ను భారీగా పెంచింది. ఈ మొత్తాన్ని రూ.6000 గా నిర్ణయించింది. అప్పటి నుంచీ ప్రతీ ఏడాది బడ్జెట్‌లో ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3645 దూపదీప నైవేద్యం పథకం అమలవుతుండగా, ప్రతీ నెలా ఒక్కో దేవాలయానికి రూ. 6000 విడుదల చేస్తున్నారు. ఇందుకు గాను ప్రభుత్వం ఏటా రూ.26.24 లక్షలను విడుదల చేస్తున్నది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల సంఖ్య పెరగడంతో ప్రస్తుత సంవత్సరం మరికొన్ని దేవాలయాలకు ఈ పథకాన్ని విస్తరింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆయా దేవాలయాల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, కొత్తగా 2896 దరఖాస్తులు దేవాదాయ శాఖకు అందాయి. వీటిలో జిహెచ్ఎంసి బయట నుంచి 1160 దరఖాస్తులు అందగా, జిహెచ్ఎంసి పరిధిలో 1736 దరఖాస్తులు దేవాదాయ శాఖకు అందాయి. ఈ దరఖాస్తులకు ప్రభుత్వం ఆమోదం తెలిపితే ఇకపై దూపదీప నైవేద్యం పథకం కింద మొత్తం 6541 దేవాలయాలకు నిధులు అందనున్నాయి. ఇందులో భాగంగా 47.09 కోట్లు ప్రభుత్వం వ్యయం చేయనుంది. కాగా, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి చొరవతో దేవాలయాలలో ధూపదీప నైవేద్యం పథకం కింద ప్రతీ ఏటా ప్రభుత్వం నిధులు విడుదల చేసే దేవాలయాల సంఖ్య పెరుగుతున్నది.

## నరేంద్రమోడీ పాలనలో ప్రజలకు కన్నీళ్లు, కష్టాలు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ పాలనలో ప్రజాస్వామ్యం లోటు, మతోన్మాదం, అవినీతి, అక్రమాలు, ఆర్థిక కష్టాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలివేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను కార్పోరేట్ శక్తులకు దోచి పెడుతున్నదని ధ్వజమెత్తారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా 23వ మహా సభలు మంగళవారం షాలీమార్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమైన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఉపాధి లేక నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో అసలే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతుంటే పట్టించుకోకుండా మోదీ ప్రభుత్వం వైవిధ్య భరితమైన సుసంపన్నమైన సంస్కృతి, సాంప్రదాయాలు కలిగిన భారత దేశాన్ని మతతత్వ దేశంగా మార్చే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. దేశంలో దళితులు, ముస్లింలు లక్ష్యంగా దాడులు పెరిగాయని మతోన్మాదుల అరాచకాలను అడ్డుకునే శక్తి ఒక్క ఎర్ర జెండాకు మాత్రమే ఉందన్నారు. ఈ సభకు సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇ.టి.నర్సింహ్మా అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనం నేని సాంబశివరావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, స్టాలిన్ పల్లా నరసింహారెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు మోటూరి కృష్ణప్రసాద్, నాయకులు ఎం.నర్సింహా, ఆర్.శంకర్ నాయక్, జి.చంద్ర మోహన్‌గౌడ్, చాయాదేవి, పడాల నళిని, ఆర్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వందలాది మంది కార్యకర్తలు ఎర్ర జెండాలను చేబూని, ఎర్ర టి షర్టులను ధరించి హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి షాలిమార్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.




సభలో ప్రసంగిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

## ఆలస్యానికి కారణం, విశ్లేషణ అవసరం

- సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది రతన్ కె సింగ్
- మధ్యవర్తిత్వం కేసులకు సంబంధించి పురపాలక శాఖ అధికారులకు అవగాహన

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** నిర్మాణ పనుల ఆలస్యానికి కారణమైన కారణాలను గుర్తించడానికి చట్టంపై అవగాహన, తగిన శ్రద్ధ, సరైన జావ్యం విశ్లేషణ కోసం నిపుణుల నియామకం అవసరం అని భారత సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది రతన్ కె సింగ్ అన్నారు. తెలంగాణ పురపాలక శాఖకు చెందిన వివిధ విభాగాలకు ఇంజనీరింగ్, ఎగ్జిక్యూటివ్ అధికారులకు సిడిఎంఎ కార్యాలయంలో సీనియర్ న్యాయవాది రతన్ కె సింగ్ మద్యవర్తిత్వ సమస్యలపై సెషన్ నిర్వహించారు. ప్రదానంగా నిర్మాణం, ఇంజనీరింగ్, మౌలికసదుపాయాలు, గనుల రంగంలో దేశీయ, అంతర్జాతీయ మద్యవర్తిత్వాలకు సంబంధించిన అంశాలను వివరించారు.

ఆలస్యం జరిగినప్పుడు బేస్‌లైన్ ప్రోగ్రామ్‌లను సిద్ధం చేయడం, నవీకరించడం, సంభావ్య వివాదాలపై తగ్గించడం కోసం సమకాలీన రికార్డు కీపింగ్, ఆలస్యం విశ్లేషణ ఆవశ్యతకతపై గురించి వివరించారు. యజమాని, కాంట్రాక్టర్ మధ్య ఒప్పందంలో ఒక నిబంధనగా అదేవిధంగా ఆలస్యం విశ్లేషణను అందించడానికి ఒక నిర్దిష్ట ఫార్మాట్‌లో బేస్‌లైన్ కార్యక్రమాల తయారీ, ఆవశ్యకత గురించి వివరించారు. ప్రోటోకాల్ ప్రకారం ఆలస్యం విశ్లేషణకు సంబంధించి ఆరు పద్ధతుల గురించి వివరించారు. ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్న అధికారులలో మార్పు, ఇతర వాటిని సరైన ఫార్మాట్‌లో డేటాను తయారు చేయాలన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం డాటాను ఎలక్ట్రానిక్‌గా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా అధికారులు హాజరు అయ్యారు. ప్రత్యేక ప్రధాన కార్యదిర్శ అరవింద్‌కుమార్, జలమండలి ఎండి దానకిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, సిడిఎంఎ డా.ఎన్.సత్యనారాయణ, ఎంఎయుడి సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి, హెచ్‌జిసిఎల్ ఎండది సంతోష్‌తో పాటు పురపాలకకు సంబంధించిన అధికారులు హాజరు అయ్యారు.



## మాజీ మేయర్‌పై ఘట్‌కేసర్‌లో కేసు

కోర్టు ఆదేశాలతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి సెక్షన్



మాజీ మేయర్ రామ్మోహన్

**ఘట్‌కేసర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** దళితుల భూముల్లో జోక్యం చేసుకొని బెదిరింపులకు పాల్పడిన హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌పై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని సర్వేనంబర్ 89లోని 11-28 ఎకరాల దళితులకు చెందిన భూములలో రాజకీయ పలుకుబడితో తల దూర్చి సెటిల్‌మెంట్ చేస్తూ భయపెట్టించి మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఈ భూమి వ్యవహారంలో భాదితుడు బోడుప్పల్‌కు చెందిన బొమ్మకు మురళీ తనను రామ్మోహన్ బెదిరించి మోసానికి పాల్పడ్డారంటూ ఎల్‌బినగర్ కోర్టును ఆశ్రయించారు. ఈమేరకు ఈనెల 20న రామ్మోహన్ (49)పై 120బి, 384, 406, 420 ఐపిసీ, 3(ఎఫ్)(జి)(యు)(జెడ్), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సిఆర్‌పిసి 156(3) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రామ్మోహన్‌తో పాటు ఈకేసులో సంబంధం ఉన్న మహాలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ ఎండి మరియాల తిరుమలరెడ్డిపై కూడా ఆయా సెక్షన్ కింద కేసు పెట్టారు. ఈమేరకు కోర్టు ఆదేశాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును మల్కాజ్‌గిరి ఏసీపీ గణేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.చంద్రబాబు తెలిపారు.

## మతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి

దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి: ఎంపి అసదుద్దీన్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టవద్దని, దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపి అస దుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. ముస్లింలను విమర్శిస్తూ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యల్ని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. ముస్లింలను విమర్శించడం బిజెపికి అలవాటుగా మారిందన్నారు. ఎర్రకోటపై నిల్చుని పెద్దపెద్ద ప్రసంగం ఇచ్చిన మోడీ.. చిత్తశుద్ధి ఉంటే ముస్లింలపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించాలని బిజెపి నేతలు చూస్తు న్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ అభివృద్ధిని బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్న ఓవైసి.. ఒక ఉపఎన్నిక కోసం ఇంతగా దిగజారుతారా అని ప్రశ్నించారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్ట్ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## రేపు ఫొటోగ్రఫీ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఫొటోగ్రఫీ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 25న అమీర్‌పేట గ్రీన్ పార్క్ హోటల్‌లో బహుమతులు, నగదు పురస్కారం అందజేయనున్నట్లు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ తెలిపారు. ఈనెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 5 కేటగిరీలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలచిన వారికి ఈనెల 25న అమీర్‌పేట గ్రీన్ ల్యాండ్స్ లోని గ్రీన్ పార్క్ హోటల్‌లో ఉదయం 9 గంటలకు బహుమతులు, నగదు పురస్కారాలు అందించనున్నట్లు అర్వింద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో మొత్తం 96 మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారనీ, పోటీలకు అందిన 1200 ఫొటోలను జ్యూరి సభ్యులు పరిశీలించి ప్రతీ కేటగిరి నుంచి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు, ఐదు కన్సోలేషన్ బహుమతులు చొప్పున మొత్తం 40 బహుమతులు ఇవ్వాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌లు ఫొటోగ్రఫీ పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరవుతారని చెప్పారు. అలాగే, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ కుర్మాచలం గౌరవ అతిధులుగా పాల్గొంటారని వెల్లడించారు. ఫొటోగ్రఫీ పోటీల బహుమతి గ్రహీతలందరికీ సమాచారం అందించినట్లు తెలిపారు. ఎంపిక అయిన ఫొటోగ్రాఫర్లు అందరూ నేరుగా ఈనెల 25న ఉదయం 9 గంటలకు అమీర్‌పేటలోని గ్రీన్ పార్క్ హోటల్‌కు రావాలని కోరారు. కాగా, ఈ బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు.



## అన్ని కులాలు, మతాల వారు స్వతంత్రం కోసం పోరాడారు: విహెచ్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** స్వతంత్ర్యం కోసం అన్ని కులాలు, మతాల వారు పోరాటాలు చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మట్లాడారు. బిజెపి అధికార ప్రతినిధి నుపుర్ శర్మ చేసిన వ్యాఖ్యలు అన్ని దేశాల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ముస్లిం సోదరులను రెచ్చగొట్టే మాటలు మాట్లాడటం సరికాదన్నారు. తమ మతాన్ని పాటిస్తూ ఇతర మతాల వారిని గౌరవించడం సెక్యురిలజం అన్నారు. ఈ అధికారం ఎవరు ఇచ్చారన్నారు. దేశంలో హిందువులు మాత్రమే ఉండాలని ఆర్ఎస్ఎస్ వాళ్ల అనుకుంటున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే షకీల్ కూడా మట్లాడారన్నారు. ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉండకూడదన్నారు. ఎవరు కూడా ఇతర మతాలకు వ్యతిరేకంగా మాట్లాడితే ఎమ్మెల్యే పదవి కూడా పోవాలన్నారు. కర్ఫ్యూ ఉంటే చిన్న చితక వ్యాపారులు పనిచేసుకునే వారు ఏం కావాలన్నారు. టిఆర్ఎస్ షకీల్ కూడా మాట్లాడటం సరైంది కాదన్నారు. గుజరాత్ ప్రభుత్వం రేప్ చేసిన నేరస్తుల విడుదల చేయటం అంటే బ్లాక్ డే అన్నారు. సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ పదవి విమరణకుముందు దీని మీద చట్టం తీసుకుని వచ్చి ఇలా మాట్లాడకుండా చూడానల్నారు. ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. రిటైర్డ్ జడ్జితో విచారణ చేపట్టాలన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓట్ల రాజకీయాలు చేయవద్దన్నారు.



ఎఆర్ డిఎస్పీ కార్యాలయంలో దాడులు నిర్వహిస్తున్న ఎసిబి అధికారులు

## వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో ఎసిబి దాడులు

- లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎఆర్ ఎఎస్ఐ ప్రేమ్‌సింగ్

**వికారాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఎసిబి వలకు జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు చిక్కారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలోని ఆర్మడ్ రిజర్వు క్వాటర్స్‌లో ఏసీబీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ కింద ప్లంబర్ గా పని చేసేందుకు పట్టణంలోని ఎన్నెపల్లికి చెందిన శ్రీకాంత్‌రెడ్డిని ఆర్మడ్ రిజర్వు అధికారులు ఉద్యోగంలో పెట్టుకున్నారు. ఉద్యోగంలో చేర్చుకునే ముందు ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ శ్రీకాంత్‌రెడ్డికి రూ.50 వేలు డిమాండ్ చేశారని, అందులో రూ.30 వేలు ఇచ్చినట్లు బాధితుడు తెలిపారు. మిగతా రూ.20 వేల కోసం శ్రీకాంత్‌రెడ్డిని తీవ్ర ఇబ్బందులు పెట్టగా..ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం శ్రీకాంత్‌రెడ్డి మిగతా డబ్బులు ఇస్తానని రూ.15 వేలు ఏఆర్ ఏఎస్ఐ ప్రేమ్‌సింగ్ కి ఇస్తుండగా ఇస్తుండగా, ఏసీబీ అధికారులు ఒక్కసారిగా దాడులు చేసి పట్టుకున్నారు. ఏఎస్ఐ ని విచారించగా..ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ చెబితేనే డబ్బులు తీసుకున్నానని ఏసీబీ అధికారులకు విన్నవించుకున్నాడు. దీంతో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ ను సైతం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ విషయమై ఏసీబీ డీఎస్పీ సూర్యనారాయణను మీడియా ప్రతినిధులు వివరాలు వెల్లడించాలని కోరగా, ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చేంత వరకు వివరాలు బయటపెట్టలేమని తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25

బుధవారం 24 ఆగస్టు 2022

## జనవరిలోగా టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త :** వచ్చే ఏడాది జనవరి లోగా టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని టిడ్కో ఇళ్ల రాష్ట్ర చైర్మన్ ప్రసన్నకుమార్ ఆదేశించారు. ఆయన ఇచ్ఛాపురంలో పర్యటించారు. ఎఎస్‌పేటలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి 15 రోజుల్లో మౌళిక వసతుల పనులు ప్రారంభించాలని ఆదేశించారు. టిడ్కోఇళ్ల లబ్ధిదారులు నగదును డీడీ రూపంలో జనవరి లోగా చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, సూపరింటెండెంట్ బి.నర్సింహమూర్తి, కమిషనర్ ఎన్.రమేష్, ఇఇ కె.ఎస్.ఆర్.మూర్తి, కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, పొన్నపువ్వుల తేజేశ్వరరావు, ఆదిరెడ్డి, చాట్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 17వ వార్డు సంతపేటలో 3 లక్షల రూపాయల 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న రోడ్డు పనులకు చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, కౌన్సిలర్ టెంక లక్ష్మి, బచ్చు జగన్, పిలక సంతు, టెంక లోకేష్, నీలాపు ఢిల్లీ, బొబ్బిలి నర్సింహులు, పృద్వీ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కౌన్సిల్ హాలులో సచివాలయం కార్యదర్శులతో నవరత్నాల హౌసింగ్‌పై హౌసింగ్ ఎఇ వెంకటరావు, టిపిఎస్ బాలరాజు కమిషనర్ రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. 10వ వార్డు ఆకులవీధిలో లక్షా 50వేల రూపాయల 14వ ఆర్థిక సంఘం నిధులతో జరుగుతున్న పనులను కమిషనర్ ఎన్.రమేష్ పర్యవేక్షించారు.

## అక్రమ నిర్భంధాలు ఆపాలి..విద్యారంగాన్ని కాపాడాలి



**– సిఐటియు జిల్లా కార్యదర్శి దావాల**

**పాలకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త :** అక్రమ నిర్భందాలు చేసి ఎన్నాళ్లు సమస్యలను దాచిపెడతారని, రోజురోజుకు పాడవుతున్న విద్యారంగాన్ని కాపాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దావాల రమణారావు పేర్కొన్నారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై తీవ్రంగా మండిపడ్డారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థి సంఘాలు, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్, విద్యార్థి సంఘ నాయకుల్ని పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పాలకొండలో ఉన్న పోస్టుమెట్రిక్ కళాశాల హాస్టలలకు సొంతభవనాలు, అదనపు భవనాలు నిర్మించాలని, పిజి సెంటర్ ఏర్పాటు చేయాలని, పెండింగులో ఉన్న విద్యాదీవెన, అమ్మఒడి వెంటనే విడుదల చేయాలన్నారు. పెంచిన బస్‌చార్జిలు తగ్గించాలని, నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలని, 3,4,5, తరగతులను హైస్కూళ్లలో విలీనం ఆపాలన్నారు. , ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, 25 వేల టీచరల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బైజూస్ ఒప్పందాలను రద్దు చేసి ప్రభుత్వం ఉచితంగా విద్యార్థులకు ట్యాబ్‌లు అందించాలన్నారు. విద్యారంగంపై తాము చేస్తున్న పోరాటం నిర్భందాలతో అరికట్టలేరని, ఈ ఉద్యమం మరింత తారాస్థాయికి చేరుకునే లోగా పరిష్కరించాలని దావాల కోరారు.

## సేవలోనే సంతృప్తి



**శ్రీకాకుళం ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం, ట్రస్టు చైర్మన్, ప్రజా సేవకుడు సూర శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మంగళవారం నగరంలో గుజరాతీపేట కోకోకోలా గోదాం వద్ద ఘనంగా నిర్వహించారు. సూర శ్రీనివాసరావు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కోవిడ్ సమయంలో పేదలకు ఆహారం, నిత్యావసరాలు పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్నారని అభినందించారు. ఉద్దానం కిడ్నీ బాధితులకు మెడికల్ కిట్లు, పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసారు. సూర శ్రీను అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథి మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించారు. అతిథులు, ప్రముఖులు సూర శ్రీనివాసరావు దంపతులను దుశ్శాలువాతో సత్కరించి,ట్రస్టు తరుపున జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, డా.కిల్లి కృపారాణి రామ్మోహనరావు దంపతులు, చౌదరి పురుషోత్తంనాయుడు, అంధవరపు సంతోష్, ప్రసాద్, సూర అభిమానులు, ట్రస్టు ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ పేద విద్యార్థినికి భరోసా శ్రీచింతామణి ట్రస్ట్



**కవిటి, ఆగస్టు23 ప్రభాతవార్త :** ఉత్తమ పేద విద్యార్థిని ఉత్తమ చదువులకుగాను శ్రీచింతామణిట్రస్ట్ హైదరాబాద్(కవిటి)వారు భరోసా కల్పించారు. ఈమేరకు మండలం కవిటి పంచాయితీ గొండ్యాలపుట్టుగ గ్రామానికి చెందిన బొర్ర ఝాన్సీ డిగ్రీ తృతయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి 50వేల రూపాయిల ఆర్థిక సహకారం కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్ చేతుల మీదుగా అందించే కార్యక్రమము మంగళవారం చేపట్టారు. అలానే భవిష్యత్తు చదువులకు ఆర్థిక సహకారం అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో పొల్లాయి ఉమామహేశ్వరరావు,బాలక శ్రీనివాస్‌రావు,బెందాళం మల్లేశ్వరరావులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో టంగుటూరి జయంతి వేడుకలు



**సంతబొమ్మాళి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండల కేంద్రం సంతబొమ్మాళిలోని శాఖ గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం టి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు తెలుగువారి మనస్సులో చిరస్మరణీయంగా నిలిచిన స్వతంత్ర్య సమరయోధుడు అని కొనియాడారు. కార్యక్రమంలో భవిత స్కూల్ టీచర్ భాస్కరరావు, లైబ్రేరియన్ రామకృష్ణ, పాఠకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆమదాలవలస వాసి మృతి



**ఆమదాలవలస, ఆగస్టు 23 ప్రభాతవార్త** భోగాపురం జాతీయ రహదారిపై రెడ్డి హోటల్ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమదాలవలసకు చెందిన చింతల అభిషేక్ (23) అనే యువకుడు అక్కడికక్కడే మరణించాడు. వి.గౌతమ్ (24) అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమదాలవలసకు చెందిన వీరిద్దరూ ద్విచక్ర వాహంపై విశాఖపట్నం వెళ్తుండగా వాహనంకు అడ్డంగా కుక్క రావడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసింది.

## ఘనంగా ముగిసిన పైడిమారమ్మ ప్రతిష్టా మహోత్సవం



**వీరఘట్టం, ఆగస్టు 23 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలోని విక్రమపురం గ్రామంలో గత రెండు రోజులుగా ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్. శర్మయాజీ ఆధ్వర్యంలో జరుగుతున్న పైడిమారమ్మ గ్రామదేవత అమ్మవారి ప్రతిష్టా మహోత్సవాలు మంగళవారంతో అత్యంత ఘనంగా ముగిసాయి.ఉద్దరణ, సమ్మార్జన, స్థాపన, గోపూజ, ప్రాణ ప్రతిష్ట, కూష్మాండ బలి, లఘు పూర్ణాహుతి, అవబృతం, సర్వదర్శనములు, మహాపూర్ణాహుతి, దీక్షా సంపూర్ణము, స్వస్తి, మంగళశాసనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు జరిపించారు. గ్రామ దేవతను కొలిచేందుకు గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి కుటుంబ సభ్యులంతా విచ్చేసి అంగరంగ వైభవంగా ప్రతిష్టా మహోత్సవాన్ని జరిపించారు. గ్రామ సర్పంచ్, వైకాపా సీనియర్ నాయకులు మాచర్ల మహేష్ అకుంఠిత దీక్షతో జరిపించిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ, మురళీ, గ్రామపెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆంధ్రకేసరి సేవలు వెలకట్టలేనివి



**పాతపట్నం, ఆగస్టు 23 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు వెలకట్టలేనివని తహాశీల్దార్ రవిచంద్ర అన్నారు. మంగళవారం టంగుటూరి ప్రకాశం పంతులు 150 జయంతిని తన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఉండగా ఓసారి గోదావరికి వరదలు వచ్చాయని, ముఖ్యమంత్రి హోదాలో ఆయన పర్యటనకు వచ్చినప్పుడు వరద బాధితుల పరిస్థితి చూసి చలించిపోయారన్నారు. బాధితులకు న్యాయం చేయడానికి అప్పటికప్పుడు ఆయన కొన్ని ఆదేశాలు జారీ చేస్తే రూల్స్ ఒప్పుకోవు అంటూ ఓ కలెక్టర్ అడ్డు చెప్పారని రూల్స్ ఉన్నదే ప్రజల కోసం, ప్రజలకే ఆ రూల్స్ అడ్డు వస్తే ఆ రూల్స్ మనకు అక్కర్లేదు వాటిని ప్రజలకు అనుకూలంగా మార్చండంటూ దగ్గరుండి వరద బాధితులకు న్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో డీటీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూసర్వే వేగవంతం చేయాలి



**సంతకవిటి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండలంలో మామిడిపల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మార్వో సులోచనరాణి పర్యటించడం జరిగింది. భూసర్వే వేగవంతం చేయమని చెప్పడం జరిగింది. అదే గ్రామంలో ఎంపియుపి స్కూల్‌ను తనిఖీ చేశారు. అక్కడ మధ్యాహ్న భోజనం ఎలా ఉందో చూశారు. భోజనం అందరికీ సరిపోతుందో లేదో విద్యార్థులను అడగడం జరిగింది. భోజనం రుచి చూశారు. గుడ్లు బాగా ఉడకబెట్టారో లేదో చూడడం జరిగింది. ఆ గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. భూసర్వేకు రైతులు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## సిఐ సూర్యచంద్రమౌళి సేవలు మరువరానివి



**కొత్తూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** కొత్తూరు సర్కిల్ కార్యాలయంలో సిఐ ఎస్.సూర్యచంద్రమౌళి సేవలు మరువ రానివని కొత్తూరు ప్రెస్‌క్లబ్ సభ్యులు కొనియాడారు. ఇటీవల పోలీస్ ఉన్నతాధికారుల నుంచి వెలువడిన ఉత్తర్వుల్లో భాగంగా కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.సూర్యచంద్రమౌళి బదిలీపై టెక్కలి సర్కిల్ కార్యాలయానికి వెళ్తున్న సంగతి తెల్సిందే. ఈ మేరకు స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు మంగళవారం కొత్తూరు స్టేషన్ ఆవరణలో వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. వీడ్కోలు సభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎస్ చంద్రమౌళి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్‌మెంట్ మీడియా మధ్య చక్కని సమన్వయ వాతావరణాన్ని కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. ఈ సమన్వయంతోనే ఆయన సర్కిల్ పరిధిలో మంచి ఫలితాలు సాధించి లా అండ్ ఆర్డర్‌ను అదుపులో ఉంచారన్నారు. కార్యక్రమంలో కొత్తూరు ఎస్సై మురపాక గోవింద, మన్యసీమ ఎడిటర్ జి.హరనాథరావు, సీనియర్ జర్నలిస్ట్ టి.సీతారాం కృష్ణచంద్ర పట్నాయక్, సిహెచ్ సత్యం, జెసతీష్, సి.హెచ్.కొండలరావు, జి.భాస్కరరావు, యల్,ఆనందరావు, ఆర్.రామకృష్ణ, కె.పోలినాయుడు, వై.రవికుమార్, రాంబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర ప్రాతిపదికన అభివృద్ధి పనులు : కమిషనర్



**పాలకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీ వార్డుల్లో అత్యవసర ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్టు నగరపంచాయతీ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. మంగళవారం నీలమ్మకాలనీలో నిర్మితమవుతున్న సిసిరోడ్డు, డ్రైయిన్ పనులను ఆయన పరిశీలించారు. సాధారణ పంచాయతీ నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. పాలకొండ పట్టణంలో ఇంతవరకు ప్రతిపాదించిన వర్కులను అత్యవసరముగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించామన్నారు. అలాగే జగనన్న లేఅవుట్‌లో కూడా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటర్నల్ రోడ్లు శాశ్వత ప్రాతిపదికన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దీనివల్ల గృహనిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ సరఫరాకు ఇబ్బంది లేకుండా వుంటుందని, తద్వారా ఇళ్ల నిర్మాణాల ప్రక్రియ వేగవంతమవుతాయన్నారు. ఈమేకు 3 బ్రాంచ్‌లుగా టెండర్లు విడదీసి వేసినట్టు, టెక్నికల్ శాంక్షన్ పూర్తయిందని టెండర్లు కూడా పిలవడం జరిగిందన్నారు. అలాగే పట్టణంలో కూడా అత్యవసరంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఆయన స్పష్టం చేశారు.

## ఈదుపురంలో రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండలం ఈదుపురం గ్రామంలో వేణుగోపాల కాలనీలో 150 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 7లక్షల రూపాయలతో పనులు చేపడుతున్నారు. సర్పంచ్ నర్తు వర ప్రసాద్ ఆదేశాలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నర్తు ప్రేమ్‌కుమార్ పనులు ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పనులు చేస్తున్నట్లు చెప్పారు. రెండు చెరువులు సుందరీకరణ చేపడతామని, జగనన్నకాలనీలో 70 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, దుక్క నీలాద్రిరెడ్డి, ఉప్పాడ నాగమ్మ, కొయ్య గోపాల్, పురుషోత్తంరెడ్డి, దల్లి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పండగ కానుకగా టిడ్కో ఇళ్లు



**పలాస, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఎపి టిడ్కో హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఈ రోజు పలాసలోని టిడ్కో హౌసింగ్ కాలనీలో పర్యటించి పనులను పరిశీలించారు. పునఃనిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఇళ్ల పంపిణీ పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును మర్యాదపూర్వకంగా కలిసి టిడ్కో హౌసింగ్ వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పలాసలో మొత్తంగా 912 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఇందులో 300 చదరపు గజాలు విస్తీర్ణం గల మూడు విభాగాల ఇళ్లు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్, వైసిపి సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.వి.సతీష్, బల్ల శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు వేగవంతం చేయండి

**– డీఈఈ శ్రీరామ్మూర్తి**



**సంతబొమ్మాళి, ఆగస్టు 23 ప్రభాతవార్త** మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ డీఈఈ ఎస్.శ్రీరామ్మూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా సచివాలయంల పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిస్థితిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయం భవనాలు 20కి రెండే ప్రారంభం కాగా మిగిలిన భవనాలు ఎందుకు పూర్తి కాలేదని డిఇ ప్రశ్నించారు. అలాగే నరసాపురంలో రైతు భరోసా కేంద్రం ఇంకా ప్రారంభం కాలేదని అక్కడి సిబ్బందికి అడిగారు. ఈ నెలాఖరికి మండలంలో 40శాతం భవనాలు పూర్తి కావాలని, అలాగే అక్టోబర్ 31 నాటికి భవన నిర్మాణాలన్నీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని చెప్పారు. ఈ మేరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో తిరిగి పూర్తి చేయాలని ఆదేశించారు. దీనితో పాటు జగనన్న గృహ లేఅవుట్‌లలో సిమెంట్ రోడ్లుకు అంచనాలు వేయాలని డిఇ సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో జెఇ సత్యన్నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు వినియోగించుకోవాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 23 ప్రభాతవార్త** గొర్రెలు, మేకలు పెంపకందారులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలని జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు కోరారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 506 గొర్రెలకు 283 మేకలకు ఈ నట్టల నివారణ మందులు వేశారు. సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం మాట్లాడుతూ నట్టల నివారణ మందులు తగు సమయంలో వాడకం వలన ఆరోగ్యంగా, ధృడంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందమ్మ, ఎంపిటిసి సభ్యులు పంకు లక్ష్మి, రాము, పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## జనసైనికునికి ఆర్థిక సహాయం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త :** కమలాయిపుట్టుగ గ్రామానికి చెందిన జనసైనికుడు పండి రాజశేఖర్ కంటికి గాయమైంది. గ్రామసైనికులు 8500 రూపాయలు విరాళాలు పోగు చేసి లొద్దపుట్టిలో ఉన్న అతని భార్యకు అందజేశారు. జనసేన నాయకులు దాసరి రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, రోకళ్ల భాస్కర్, తిప్పన సురేష్‌లు వీటిని అందజేశారు.

## పట్టణ తెలుగు యువత అధ్యక్షునికి పితృవియోగం



**వీరఘట్టం, ఆగస్టు 23 ప్రభాతవార్త :** వీరఘట్టం పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పప్పల మహేష్ తండ్రి సీనియర్ టిడిపి కార్యకర్త పప్పల త్రినాద్ (56) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఈయన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తగా మంచి గుర్తింపు ఉంది. ఈ విషాద వార్త తెలుసుకున్న పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆయన పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు.

## ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఐజీ



**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 23 ప్రభాతవార్త :** వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖ పట్నం రేంజ్ డిఐజీ ఎస్.హరికృష్ణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో పలు ముఖ్యమైన రికార్డులు, కేసులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ట్రాఫిక్ విధులు పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పలు ముఖ్యమైన అంశాలపై ట్రాఫిక్ డిఎస్పీ సిహెచ్ జీవి ప్రసాదరావు కి దిశా నిర్ధేశాలు చేసారు.

## ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలకు గెస్ట్‌టీచర్ ఇంటర్వ్యూలు

**సీతంపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** సీతంపేట ఐటిడిఎ పరిథిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలైన భామిని, మెళియాపుట్టి పాఠశాలలకు గెస్ట్ టీచర్ల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు పిఒ బి.నవ్య మంగళవారం తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరానికి గాను గెస్ట్ టీచర్ ప్రాతిపదికన పిజిటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టిజిటిలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ, గణితం, సైన్సు, సాంఘిక శాస్త్రం నందు పనిచేయుటకు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 26, 27 తేదీల్లో వైటిసి సీతంపేటలో జరుగు సర్టిఫికేట్ల పరిశీలనకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు గెజిటెడ్ అధికారి వారి అటెస్టెండ్ సర్టిఫికేట్లతో హాజరుకావాలని కోరారు.

# సూపర్‌స్టార్‌చే ట్రైలర్ రిలీజ్‌కు సన్నాహాలు



టాలీవుడ్ 'కింగ్' అక్కినేని నాగార్జున తాజా చిత్రం ' దిఘోస్ట్'. ప్రవీణ్ సత్తారు ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం తెరకెక్కుతోంది.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌కు, మోషన్ పోస్టర్, టీజర్ మూవీపై అందరిలో బాగా అంచ నాలు ఏర్పరచగా, ఆగస్టు 25న ఈచిత్రం ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతున్నారు.ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు చేతులమీదుగా విడుదల చేయబోతున్నట్టు యూనిట్ మంగళవారం సాయంత్రం ప్రకటించింది.. నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ వెంకటేశ్వర సిని మాస్ ఎల్‌ఎల్‌పి సంస్థలపై ఈచిత్రంలో సోనాల్ చౌహాన్ హీరో యిన్‌గా నటిస్తోంది.. గుల్ పనాగ్,రవివర్మ, మనీష్ చౌదరి, శ్రీకాంత్ అయ్యంగార్, అనేక సురేంద్రన్ ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.అక్టోబర్ 5న దసరా పండుగ కానుకగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# ఆ ముగ్గురు స్టార్లకు స్పెషల్ థాంక్స్

యంగ్ హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ నటించిన తాజా చిత్రం 'కార్తికేయ2'.. సూపర్ హిట్‌గా నిలిచి బాక్సాఫీసువద్ద భారీ వసూళ్లు అందుకుంటోంది.. ఈసినిమా సక్సెస్‌తో యూనిట్ సంతోషం వ్యక్తం చేసింది.. తాజాగా రెండు సందర్భాల్లో హీరో నిఖిల్ పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, స్టార్‌హీరో ప్రభాస్‌లకు స్పెషల్ థాంక్స్ చెప్పారు. పవన్‌స్టార్ మా సినిమా ఇండియా మొత్తం దుమ్ము దులిపేస్తుందని చెప్పటం, స్పెషల్‌గా నా పేరు కూడ మెన్షన్ ఏయటం నమ్మలేని విధంగా ఈసినిమా విషయంతో తనకు వచ్చిన బెస్ట్‌కాంప్లిమెంట్‌గా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈచిత్రం హిందీలో ఇంత పెద్ద సక్సెస్ కావటానికి కారణం రాజమౌళి, ప్రభాస్ భయ్యాలే కారణమనిచెబుతూ, అలాగే అల్లు అర్జున్ పుష్ప వీరి వల్లే తెలుగు సినిమాలు ఇతర భాషల్లో కూడ మంచిగా సక్సెస్‌ను కొనసాగిస్తున్నాయని నిఖిల్ పేర్కొన్నారు.



# 'గాడ్‌ఫాదర్' పై అప్‌డేట్



లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న చిత్రాల్లో 'గాడ్ ఫాదర్' ఒకటి.. ఈచిత్రం టీజర్ అంచనాలకు మించి కట్ ఏయటంతో అందరిలో కూడ ఒక ఆసక్తి నెలకొంది. కాగా ఈచిత్రం నుంచి ఈ ఆగస్టులో రెండు ట్రీట్‌లు ఉంటాయని ఇటీవల సంగీత దర్శకుడు తమన్ చెప్పిన సంగతి తెలిసిందే..అయితే తాజాగా టీజర్ విడుదలైన విషయం విదితమే.. కాగా ఫస్ట్ సింగిల్‌పై కూడ తమన్ తాజాగా క్లారిటీ ఇచ్చారు.. అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రం మొదటి సాంగ్ అతి త్వరలోనే రాబో తోందని, ప్రస్తుతం ప్రముఖ సింగ్ శ్రీయ ఘోషల్ ఓ సాంగ్‌ను స్టార్ట్ చేసినట్టుగా మరో అప్‌డేట్‌ను ఆయన అందించారు. కాగా ఫస్ట్ సింగిల్ విడుదలకు వెయిట్ చేయాల్సిందే మరి.. కాగా ఈచిత్రం లేడీసూపర్‌స్టార్ నయనతార, సల్మాన్‌ఖాన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. దసరా కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..




# తేజ సజ్జా బర్త్‌డే స్పెషల్

కెరీర్ ప్రారంభం నుంచి కథల ఎంపికలో సర్‌ప్రైజ్ చేస్తున్న ప్రామిసింగ్ యంగ్ హీరో తేజ సజ్జా మంగళవారం తన పుట్టినరోజువేడుకను జరుపుకున్నారు.. ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంతన వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తన పాన్ ఇండియా సూపర్ హీరో మూవీ హను-మాన్ విడుదల కోసం ఎదురుచూస్తున్నారు.. పుట్టినరోజు స్పెషల్‌గా తేజ సజ్జా బ్రాండ్ న్యూస్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లో తేజ సజ్జా సంప్రదాయ వస్త్రధారణలో తలపాగ



చుట్టుకుని , ఎడ్లబండిని నడుపుతూ చాలా ఉల్లాసంగా కన్పిస్తున్నారు.. ప్రత్యేక శక్తులతో సూపం హీరోగా కన్పించనున్న ఈ చిత్రంలో తేజ పొడవాటి జట్టు, గడ్డంతో కన్పించనున్నారు.. అమృత అయ్యర్ హీరోగా నటిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈచిత్రాన్ని భారీస్థాయిలోనిర్మిస్తోంది.. బిగ్‌స్టార్స్, టాప్‌గ్రేడ్ టెక్నీషియన్లు ఈచిత్రానికి పనిచేస్తున్నారు.. ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు.కె.నిరంజన్‌రెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి అస్రిన్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, వెంకట్ కుమార్ జెట్టి లైన్ ప్రొడ్యూసర్, కుశాల్ రెడ్డి అసోసియేట్ ప్రొడ్యూసర్. దాశరధి శివేంద్ర సినిమా టోగ్రఫీ అందిస్తున్నారు.. నలుగురు టాలెంటెడ్ సంగీత దర్శకులు అనుదీప్ దేవ్, హరి గౌరా, జైక్రిష్, కృష్ణసౌరభ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# డాక్టర్ రాజశేఖర్ 'మాన్‌స్టర్'

యాంగ్రీ హీరో రాజశేఖర్ హీరోగా, యంగ్ అండ్ స్కిల్‌ఫుల్ డైరెక్టర్ పవన్ సాదినేని దర్శకత్వంలో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ నిర్మించనున్న ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు మాన్‌స్టర్ అనే డైనమిక్ టైటిల్‌ను ఖరారుచేశారు. ఈ టైటిల్ కథానా యకుడి పవర్‌ఫుల్ పాత్రను ఎస్టాబ్లిష్ చేసింది.. పవన్ సాదినేని ఈసినిమా కోసం పవర్‌ఫుల్ స్క్రిప్టును రెడీ చేశారు.. తన లక్ష్యానిన నెరవేర్చుకోవటానికి ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులు,



గ్యాంగ్‌స్టర్ల మధ్య ఇరుక్కున్న మాన్‌స్టర్ కథ ఇది. మంగళవారం ముహూర్తం కార్య క్రమంతో ప్రారంబమైన ఈసినిమాలో రాజశేఖర్ ఓ మాన్‌స్టర్ పాత్రలో కన్పించనున్నారు.. హీరో రాజశేఖర్, బెక్కం వేణుగోపాల్, శివకుమార్‌లతో కలిసి దర్శకుడికి స్క్రిప్టును అందించారు. దామో దర్‌ప్రసాద్, ప్రసన్నకుమార్‌కలిసి కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రవీణ్ సత్తారు క్లాప్‌బోర్డును కొట్టారు. ప్రశాంత్ వర్మ ఫస్ట్‌ల షాట్‌కు దర్శకత్వం వహించారు.. ఈచిత్రం కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఎం.జిబ్రాన్ సంగీతం అందించగా, వివేక్ కాలేపు సినిమాటోగ్రఫీ అందిస్తు న్నారు. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు,సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'నా వెంట పడుతున్న చిన్నాడెవడమ్మా'

జివిఆర్ ఫిల్మ్ మేకర్స్ సమర్పణలో రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై తేజ్ కూరపాటి, అఖిల జంటగా నటిస్తున్న చిత్రం'నా వెంటపడుతున్న చిన్నవాడెవడమ్మా'..వెంకట్ వందెల దర్శకత్వం వహిస్తున్నారు. ముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణ సారధ్యంలో ముల్లేలి కమలాక్షి, గుబ్బల వెంకటే శ్వరరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ విడుదల చేశారు. కార్యక్రమంలో దర్శకుడు సాగర్, ప్రస్నకుమార్, ఎంఆర్‌సి వడ్లపాటి చౌదరి, పద్మిని నాగులపల్లి,



సంగీత దర్శకుడు శశిప్రీతమ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.. ట్రైలర్ విడుదల అనంతరం ముఖ్యఅతిథి బి.గోపాల్ మాట్లాడారు. ఈసినిమా టైటిల్,సాంగ్స్, ట్రైలర్ అన్నీబాగున్నాయని అన్నారు. ఈసినిమాకు నటీనటులు, టెక్నీషియన్లు అందరూ హార్డ్‌వర్క్ చేశారని అన్నారు. ఈ కథపై ఉన్న నమ్మకంతో దర్శకుడు వెంకట్ చాలా కాన్ఫిడెంట్‌గా తీశారన్నారు. అలాగే ఈసినిమా కథను, దర్శకుడిని నమ్మి తీసిన నిర్మాతలకు ఈసినిమా బిగ్‌హిట్‌అవ్వాలి అని అన్నారు. కార్యక్ర మంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, ఎంఆర్‌సి వడ్లపాటి చౌదరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు, చిత్ర నిర్మాత ముల్లేటి కమలాక్షి, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల, చిత్ర హీరోయిన్ అఖిల, హీరోతేజ్ కూరపాటి, పద్మిని నాగులపల్లి, సంగీత దర్శకుడు శశిప్రీతమ్ మాట్లాడారు.

# వాస్తవ చరిత్రకు దగ్గరగా 'కాశీనగర్' 1947'



ఆర్‌ఆర్ మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై శ్రీమతి రాయదుర్గం రమాదేవి రెడ్డి నిర్మాగా, కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం చిత్తజల్లు ప్రసాద్ నిర్వహిస్తున్న చిత్రం 'కాశీనగర్' 1947' వాస్తవ చరిత్రకు దగ్గరగా కీలకమైన కథతో తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. ఈచిత్రంలో విలక్షణ నటుడు కెవిఎల్ నరసింహారావు నటిస్తున్నారు. జెన్నీ పొట్టి చిట్టిబాబు, సుమన్‌శెట్టి, జబర్దస్త్ అప్పారావు, హీరోయిన్‌గా నందినీ శ్రీనివాస్, హీరోగా వర్ధమాన నటుడు, విలన్‌గా చెన్నకేశవనాయుడు, డాక్టర్ కృష్ణమూర్తి, మారంరెడ్డి కొండారెడ్డి, డాన్సర్‌గా అరవిందా, కరుణాకర్, భీమరాజ్ ఇరిగే రమేష్, ప్రశాంత్, విష్ణు, స్వర్ణలత, అనురాధ యాదవ్ తదితరులు నటిస్తున్నారు.

# 'కీడా కోలా' ప్రారంభం

యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ .. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ సినిమాలను తీయటంలో ఆయనకో ప్రత్యేకత ఉంది.. ఈసారి సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా' ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కబోతున్న ఈచిత్రం



మంగళవారం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. ఈ కార్యక్రామనికి ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు, హీరోలు సిద్ధార్థ్, తేజ సజ్జా, నందు, పలువురు యువదర్శకులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది.. శ్రీపాద్ నందిరాజ్, సాయికృష్ణ గద్వాల్, ఉపేంద్ర వర్మ, వివేక్ సుదాంషు, కౌశిక్ నండూరి నిర్మిస్తున్న ఈచిత్రం వచ్చే ఏడాదిలో పాన్‌ఇండియా థియేట్రికల్ రిలీజ్ కానుంది.. ఈచిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# 'ఆకాశ వీధుల్లో' ట్రైలర్ విడుదల



గౌతమ్ కృష్ణ, పూజితా పొన్నాడ జంటగా నటించిన చిత్రం ఆకాశ వీధుల్లో. గౌతమ్ కృష్ణ దర్శకు డిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని మనోజ్ జేడీ, డాక్టర్ డీజె మణికంఠ నిర్మిస్తున్నారు. ఈచిత్రం లోని శిలగా ఇలా నేనే మిగిలా నుగా.. జతగా నువ్వులేని ఏకాకి గా.. అనే పాటలను విడుదల విడుదల చేశారు.. ఈపాటకు చైతన్య ప్రసాద్ లిరిక్స్ అందిం చారు. కాలభైరవ ఆలపించారు. జూడా శాండీ ఈసినిమాకు సంగీతం అందిస్తున్నారు.. మంగళ వారం ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం చిత్ర నిర్మాత మనోజ్ మాట్లా డుతూ, సెప్టెంబర్ 2న సినిమా విడుదల కానుందని తెలిపారు. మా అబ్బాయే హీరోగా పరిచయం చేశామని, అందరూ ఆదరించాలని కోరారు.. కార్యక్రమంలో కథా రచయిత, హీరో, దర్శకుడు గౌతమ్ కృష్ణ, నటుడు అక్షయ్, మరో నటుడు ఆనంద్, రచయిత పరశురామ్, సంగీత దర్శకుడు జూడా శాండీ తదితరులు మాట్లాడారు.

# ఓటిటిలోకి రాబోతున్న కొత్త చిత్రం



హాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మార్వెల్స్ నుంచి ఈఏడాది భారీగా విడుదలైన చిత్రం 'థోర్'.. లవ్ అండ్ థండర్ ..వరల్డ్ వైడ్‌గా మంచి పాపులారిటీ ఉన్న సూపర్‌హీరో మూవీ ఇది.. భారీ అంచనాల మధ్య ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. అంతే కాదు బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు కొల్లగొట్టిం ది.. కాగా మనదేశంలో కూడ మంచి వసూళ్లను సాధించి మార్వెల్స్ సినిమాల్లో బెస్ట్ వసూళ్లు చేసిన సినిమాగా పేరొందింది.. ఇపుడు ఈచిత్రానికి అన్ని భాషల్లో ఓటిటి స్ట్రీమింగ్ డేట్‌ను ఫిక్స్‌చేశారు.. ఈచిత్రాన్ని ప్రపంచ ఓటిటి దిగ్గజ సంస్థ డిస్నీప్లస్ హాట్‌స్టార్ ఈ ఏడాది సెప్టెంబర్8 నుంచి వరల్డ్ ప్రీమియర్‌గా తీసురాబోతున్నట్టు అధికారికంగా మార్వెల్ స్టూడియోస్ ప్రకటించింది.. దీంతో ఈసినిమా స్ట్రీమింగ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'శాకిని డాకిని' టీజర్ రిలీజ్

సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిలిమ్స్, క్రాస్ పిక్చర్స్ బ్యానర్లపై సౌత్‌కొరియా యాక్షన్ కామెడీ చిత్రం'మిడ్‌నైట్ రన్నర్స్'కు అధికారిక రీమేక్‌గా నిర్మాతలు డి.సురేష్‌బాబు, సునత తాటి, హ్యున్వూ థామస్ కిమ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం శాకిని డాకిని.. విడుదలకు సిద్ధమవుతుంది.. రెజీనా కసాండ్రా, నివేదాథామస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈచిత్రాన్ని టాలెంటెడ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. రెజీనా, నివేదాలను పోలీసు అకాడమీలో ట్రైనీలుగా పరిచయం చేస్తూ



శాకిని డాకిని టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. నివేద భోజన ప్రియు రాలు కాగా, రెజీనా ఓసీడి సమస్య ఉంది.. అలాగే ట్రైనింగ్‌లో వీరిద్దరూ వెనుకబడ్డారు.. పైగా అనవసరమైన గొడవల జోలికి వెళ్తున్నారు.. టీజర్‌లో ఒక క్రిమినల్ అమ్మాయి తలపై రాడ్డుతో కొట్టటం, తర్వాత రెజీనా నివేద చేసిన కొన్నియాక్షన్ స్టంట్స్ అసలు కథపై ఆసక్తిని పెంచాయి.. టీజర్‌ను బట్టి చూస్తే శాకిని డాకిని ఎంటర్‌టైన్‌మెంట్ , యాక్షన్ , బలమైన కథ, డ్రామా కూడిన సినిమా అని అర్థమవుతుంది.. రెజీనా, నివేదా పాత్రలు బ్రిలియంట్‌గా ఉన్నాయి.కొన్ని సన్నివేశాల్లో డేర్ డెవిల్స్‌గా కన్పించటం ఆకట్టుకుంది.. థ్రిల్లర్‌లను హ్యాండిల్ చేయటంలో దిట్ట అయిన దర్శకుడు సుధీర్‌వర్మ, ఈసబ్జెక్టును డీల్ చేయటంలో తనదైన మార్క్ చూపించారు. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 16న థియేటర్లలో విడుదల చేయనున్నారు..

# 'రంగ రంగ వైభవంగా'

యంగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం ఎల్ ఎల్‌పి బ్యానర్‌పై బాపినీడు.బి సమర్పణలో డైరెక్టర్ గిరీశాయ దర్శకుడిగా ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం రంగ రంగ వైభవంగా... కేతికాశర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమాను సెప్టెంబర్ 2న విడుదల చేయబోతున్నారు. మంగళ వారం ఈచిత్రం ట్రైలర్‌ను యూని ట్ విడుదల చేసింది.. నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ మాట్లాడు తూ, వైష్ణవ్‌తేజ్ , కేతికాశర్మ పెయిర్ చక్కగా ఉందన్నారు. సినిమా చాలా పెద్ద హిట్ అవుతుందని భావిస్తున్నానని అన్నారు. వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ, ట్రైలర్ ఎంత రంగరంగ వైభవంగా ఉందో రేపు సెప్టెంబర్ 2న థియేటర్లలో సినిమా కూడ అంతే వైభవంగా ఉంటుందన్నారు.. నిర్మాత వల్లే ఓ మంచి టీం కలిసి మంచి సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు.



# గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది



పాచిపెంట, ఆగస్టు 23 ప్రభాతవార్త : రాష్ట్రంలో గిరిజన అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం హయాంలో పెద్దపీట వేసిందని డిప్యూటీ సిఎం, రాష్ట్ర గిరిజనశాఖమంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. మండలంలో గడపగడప కార్యక్రమంలో భాగంగా మంగళవారం గొట్టూరు పంచాయతీలో గల కన్నయ్యవలస కుడుమూరు, దిగువగొట్టూరు తదితర గ్రామాల్లో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనశాఖ మంత్రి రాజన్నదొర సర్పంచ్ సింహాచలం, జడ్పీ వైస్‌చైర్మన్ కొర్రిజన్ని సింహాచలం పలువురు ప్రజాప్రతినిధులు, మండలస్థాయి ఉద్యోగులు ప్రజలు సమస్యలు అడిగితెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ ఫలాలు అందని వారు ఎవరైనా ఉంటే తెలియజేయాలని గిరిజనశాఖ మంత్రి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా అరుకు రోడ్డు నిర్మాణం కోసం శతాబి సర్పంచ్ రామయ్య డిప్యూటీ సిఎం వద్ద ప్రస్తావించారు. గిరిజన గ్రామాల్లో పక్క రహదారులు నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా గిరిజన సాగు చేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిప్యూటీ సిఎంకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో అనేక గిరిజనుల గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం గతంలో ప్రతిపాదనలు పంపించిన మేరకు అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి రాజన్నదొర కృషి వివిధ గ్రామాల్లో పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టగలిగామని ఆయన అన్నారు. అరుకు రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు అప్పట్లో నేనే ప్రతిపాదించానని అన్నారు. జగన్మోన్‌రెడ్డి హయాంలో బడుగు బలహీన వర్గాలకు అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు. పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా సంక్షేమ ఫలాలు వలంటీర్ ద్వారా అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. సిఎం ప్రభుత్వానికి అందరూ ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో బారీ మెజారిటీతో గెలిపిస్తారని ప్రజలను కోరారు. ఈయన వెంట ఎంపిపి ప్రతినిధి చినబాబు, మండల వైఎస్సార్ పార్టీ అద్యక్షులు ముత్యాలనాయుడు, మండల మాజీ ఉపాధ్యక్షుడు టి.గౌరీశ్వరరావు, వ్యవసాయ కమిటీ సలహా కన్వీనర్లు ఎం.మధుసూదనరావు, ఎంపిడిఒ ఉమామహేశ్వరి, ఐటిడిఎ ఎ.ఇ సత్యనారాయణ, వివిధశాఖలకు చెందిన అధికారులు పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం



కొత్తవలస, ఆగస్టు 23 ప్రభాతవార్త : కొత్తవలస మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ జయప్రదమైంది. ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు వందశాతం స్వచ్ఛందంగా పాల్గొన్నాయి. 90శాతం వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థి సంఘ నాయకులు చేత బంద్ చేయబడింది. ప్రభుత్వం బంద్‌ని అడ్డుకోవాలని యోచనతో చేసిన నిర్బందం మండలంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇద్దరు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వి.నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించమని కోరితే అక్రమ అరెస్టు చేయడం ఏమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే నూతన జాతీయ విద్యా విదానం 2020 రద్దు చేయాలని 3,4,5 తరగతులు హైస్కూల్లో విలీనాన్ని ఆపాలని జివో నెంబర్ 117, 128, 47,48ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇవేకాకుండా పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన విడుదల చేయాలని జివో నెంబర్ 77ను రద్దు చేసి పి.జి విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్‌కి సొంత భవనాలు మంజూరు చేయాలని మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, మెగా డిఎస్సీ విడుదల చేసి 28వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని బైజ్యూస్ ఒప్పందానిన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. అరెస్టయిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం



పార్వతీపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త : ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం చేసి ఉద్యోగభద్రత కల్పించాలని సిఐటియు నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం సంఘ నాయకులు హరినాథ్ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై.మన్మధరావు, జి.సన్యాసి, రెడ్డి వేణు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామంలో వ్యవసాయ కార్మికులకు గ్రామ ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారిదిగా ఉంటూ ఉపాధి పనులు కల్పిస్తూ సేవ చేస్తున్నారు కానీ ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రం జీతాలు పెంచడం లేదు ఉద్యోగభద్రత లేదు, బదిలీలు లేవు, రిటైర్మెంట్ బెనిఫిట్ లేదు, ఇఎస్ఐ, పిఎఫ్ లేదు, ఇన్సూరెన్స్ సౌకర్యం లేదు, ఏ విధంగా చూసినా ఫీల్డ్ అసిస్టెంట్లుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయమే చేశాయి తప్ప న్యాయం చేయలేదని అన్నారు. కాబట్టి ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కారం చేయాలని ఆగస్టు 25వ తేదీన పాతబస్టాండ్ నుంచి ర్యాలీ కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే నిరసన దర్నా కార్యక్రమాన్ని జిల్లాలో ఉన్న 15 మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా టంగుటూరి జయంతి : కమిషనర్



సాలూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త : సుప్రసిద్ధ స్వతంత్ర సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ హెచ్.శంకరరావు, సిబ్బంది వారి చిత్రపటానికి పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదువుకుని ఏపి ఫస్ట్ సిఎం అయ్యారన్నారు. అతేకాకుండా 1940 నుంచి 50 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా ఎలుగొందిన వ్యక్తుల్లో టంగుటూరి ప్రకాశం పంతులు ఒకరని కొనియాడారు. మేనేజర్ శాస్త్రి, ఆర్.ఒ రమేష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# వినాయకచవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



గరుగుబిల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త : వినాయకచవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి అని ఎస్.ఐ ఎం.రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఉత్సవాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. మండపాలతో పాటు విద్యుత్, మైకుసెట్స్‌కు విధిగా మీసేవలో దరఖాస్తు చేసుకుని పూర్తి వివరాలను అందించాలన్నారు. అలాగే భారీ శబ్దాలతో కూడిన బిజెలకు అనుమతులు లేవని చెప్పారు. నిబంధనలు దిక్కరించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో నాటుసారా అమ్మకాలతో పాటు తయారీకి సహకరించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు మండపానికి మండల తహశీల్దార్, విద్యుత్ ఎఇ, మైకుసెట్‌కు డిఎస్పీ అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు.

# జరజాపుపేటలో రెండు డెంగ్యూ కేసులు నమోదు

## – గ్రామంలో పర్యటించిన జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ తులసి



నెల్లిమర్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త : నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఆరు వారాల పాటు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టాలని జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ ఎం.తులసి ఆదేశించారు. ఆ గ్రామంలో 9,10 సంవత్సరాల వయసు గల ఇద్దరు చిన్నారులకు డెంగీ జ్వరం సోకిన నేపథ్యంలో సిబ్బందితో కలిసి ఆమె మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. ప్రధానంగా డెంగీ జ్వర పీడితులు ఉన్న ఇంటి పరిసరాలను పరిశీలించారు.కొత్తగా నిర్మిస్తున్న సెప్టిక్ ట్యాంక్‌లో నీటి నిల్వలు గుర్తించి దోమల మందు పిచికారీ చేయించారు. నీటి తొట్టెలను బోర్లించి దోమ లార్వాలను చూపంచి అవగాహన కల్పించారు. కుటుంబీకులతో మాట్లాడారు. వారికి డెంగీ సోకడానికి గల కారణాలను విశ్లేషంచారు. బాధితుల్లో ఒక చిన్నారికి విశాఖలోని జ్వరం వచ్చినట్లు , మరో చిన్నారికి ఈ గ్రామంలోనే జ్వరం బారినపడినట్లు గుర్తించారు. నగర పంచాయితీ కమీషనర్ బాలాజీ ప్రసాద్‌తోనూ, స్థానిక వైద్య సిబ్బందితోనూ మాట్లాడారు. జరజాపుపేట డెంగీ హాట్ స్పాట్‌గా మారకుండా ఉండేందుకు ఆరోగ్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది తక్షణమే కార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేయాలని ఆమె ఆదేశించారు. బుధవారం నుంచి డెంగీ ప్రభావిత ప్రాంతాల్లో ఆరు వారాలు స్పెషల్ శానిటరీ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఆమె ప్రకటించారు. అలాగే జరజాపుపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసి వెంట జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి ఎన్.వి.రమణ, సబ్ యూనిట్ అధికారి నరసింహమూర్తి, ఎంపిహెచ్ఎస్ రామునాయుడు, ఎంపిహెచ్ఎ ఆరిపాక బాబూవిశ్వేశ్వరరావు, ఎంపిహెచ్‌డబ్ల్యు (ఎఫ్) గౌరీ , ఆశ వర్కర్లు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా : పల్లవిరాజు




కురుపాం, ఆగస్టు 23 ప్రభాతవార్త : ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ తన పోరాటం చేస్తానని తెలుగుదేశంపార్టీ కురుపాం నియోజక వర్గ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశావహులు పల్లవి రాజు అన్నారు. మంగళవారం తోటపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు సమస్యలపై సీమనాయుడువలస కూడదలి వద్ద నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్వాసితుల గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్నానని వారి సమస్యల పరిష్కారానికి ఈ దీక్ష చేపట్టానన్నారు. విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాదానంగా ఆమె మాట్లాడుతూ ఈ దీక్షకు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకులు ఎమ్మెల్సీ విజయరామరాజుగాని, ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి, తెలుగుదేశం సీనియర్ నాయకులకు సమాచారం లేదా అని ప్రశ్నించగా తాను ఎవ్వరికీ పిలువలేదని నిర్వాసితుల సమస్యపై పోరాటం చేస్తానన్నారు. నియోజవర్గంలో ప్రజల సమస్యలపై వైఎస్సార్ ప్రభుత్వం అనుమతి ఇస్తే త్వరలో ఇంటింటికి వెళ్లే కార్యక్రమం చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చందన రామకృష్ణ, అజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టంగుటూరి జయంతి



బాడంగి, ఆగస్టు 23 ప్రభాతవార్త : జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో హెచ్.ఎం త్రినాథరావు ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతిని నిర్వహించారు. ముందుగా టంగుటూరి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం మాట్లాడుతూ దేశంలో నేతలు ఎంతో మంది ఉన్నప్పటికీ ప్రజల అభిమానాన్ని చూరగొని ప్రజా హృదయ విజేతలుగా పేరుపొందేవారు కొందరే ఉంటారు. అలాంటి విశిష్ట వ్యక్తిత్వ కలిగిన రాజకీయ నాయకులలో ప్రజానేతలలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అగ్రగణ్యులు అంతటి మహానీయుని జయంతి జరుపుకోవడం అవశ్యకం టంగుటూరి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సంఘటనలు ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా అతను చేసిన సేవలను రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని నేటి తరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, దుర్గాప్రసాద్, రవి పాల్గొన్నారు.

# ఈ-పంట నమోదుపై అవగాహన



బొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త : మండలంలోని వెదురువాడ, మరువాడ, కొత్తవలస, కొత్తపాలెం గ్రామాలలో మంగళవారం ఈ -పంట నమోదు, జాయింట్ అజమాయిషీపై మండల వ్యవసాయాధికారి పి.వి.మలి కార్జునరావు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసయాధికారి సి.వి మల్లి కార్జునరావు పాల్గొని ప్రసంగించారు. గ్రామసచివాలయం/రైతుభరోసా కేంద్రాల్లో ఈ పంట జాయింట్ ఆజమాయిషీ, పంట నమోదు అంశాలపై ఆయా గ్రామ వలంటీర్లు, ప్రజాప్రతినిదులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులకు అవగాహన కోసం సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ముందునూరు నారాయణమూర్తిరాజు, కర్రోతు శ్రీనివాసరావు, బోడ్డు సత్యవతి, ఎంపిటిసి మోపాడ సరస్వతి, కర్రోతు లక్ష్మి, నారాయణమ్మ, వలంటీర్లు పాల్గొన్నారు.

# చిన్నమ్మతల్లి ఆశీస్సులు పొందుదాం!



రామభద్రపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త : చిన్నమ్మతల్లి ఆలయ అభివృద్ధికై పంచాయతీ వైస్ చైర్మన్ చింతల రామ కృష్ణ అద్యక్షతన సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తు లందరీ ఆశీస్సులతో చిన్నమ్మతల్లి అభివృద్ధి చేద్దామన్నారు. గత కొన్ని సంత్సరాల నుంచి భక్తులకు కనీససౌకర్యాలు లేవని, గ్రామ పెద్దలు వాపోయారన్నారు. అందుకు మనమందరం తల్లి ఆలయానికి విరాళాలు ఇవ్వాలన్నారు ఈ సందర్భంగా కొంతమంది విరాళాలు అక్కడే ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీని నియమించాలన్నారు.

# ఆత్మీయ కలియిక!



బొబ్బిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త : బొబ్బిలి కోటలో బాడంగి మండలం కోడూరు గ్రామస్తులు ఆత్మీయ కలియక మంగళవారం జరిగింది. బొబ్బిలి నియోజకవర్గం తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) మర్యాదపూర్వకంగా కలిసారు. కోడూరు గ్రామానికి చెందిన పెద్దకొల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో కొన్ని కుటుంబాలు ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరాయి. బేబినాయన హయాంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి చిన్నం నాయుడు, వంగపండుశ్రీను, సత్యారావు, పెదపోలు బలరాం, వెంకటి తదిరులు పాల్గొన్నారు.


విజయనగరం వార్త 25
బుధవారం, 24 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం


# పంచాయతీరాజ్ చట్టాలకు తూట్లు



విజయనగరం (పభాత వార్త) : పంచాయతీరాజ్ వ్యవస్థకు నిర్వీర్యం చేసి, సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు ఎలమంచిలి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల విధులు, బాధ్యతలు, హక్కులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లోనూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీకాకుళం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక పాలనపై అంతా చైతన్యవంతం కావాలన్నారు. గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను పంచాయతీల్లో విలీనం చేసి సర్పంచ్ ఆధీనంలో వీరంతా పనిచేయాలని, ఆ దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 14, 15 ఆర్థిక సంఘం ద్వారా విడుదల చేసిన రూ.7,660 కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దారి మళ్లించారని, తిరిగి ఆ నిధులను గ్రామ పంచాయతీ ఖాతాలకు బదలాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, గ్రామ పంచాయతీలో సర్పంచ్‌కు ఒకటే అధికారాలు ఉంటాయన్నారు. విధులు, బాధ్యతలు నిర్వీర్యం చేసే అధికారం ముఖ్యమంత్రికి లేదన్నారు. సాక్ష్యాత్తు హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినా ఈ ప్రభుత్వంలో మార్పు రాలేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సైతం రూ.350కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకుందని, పంచాయతీలకు చెందాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం వాడకుండా టిఎస్ఎం ఖాతాల్లో జమ చేయాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చిందని రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించేందుకు చూస్తోందని, 40 శాతం కరెంట్ బిల్లులు, వివిధ ఛార్జీలు బాసటగా గ్రామ పంచాయతీల నుంచి సొమ్మును రికవరీ చేసే కుట్రలకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ విధానాన్ని అడ్డుకోవాలని సర్పంచ్‌లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్ గజపతిరాజు, గుమ్మడి సంధ్యారాణి, కిమిడి నాగార్జున, ఐవిపి రాజు, కరణం శివరామకృష్ణ, పలువురు టీడీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నాయకులపై పోలీసులు నిర్బంధం



విజయనగరం (ప్రభాత వార్త) : రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టిన రాష్ట్ర విద్యా సంస్థల బంద్‌నను భగ్నం చేయడానికి రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి ప్రభుత్వం అక్రమ అరెస్టులకు దిగింది. మంగళవారం వేకువజాము నుంచి ఎస్ఎఫ్ఐ నాయకులు ఉండేవారి కార్యాలయం, రూములకు వెళ్లి అరెస్టులకు పోలీసులు ప్రయత్నం చేసి అరెస్టులకు పాల్పడ్డారు. ఇప్పటికే విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటిస్తూ సెలవులు ప్రకటించాయి. ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.వెంకటేష్, పి.రామ్మోహన్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు చెప్పు కోవడానికి కూడా అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తన దుర్మార్గమైన వైఖరి కొనసాగి స్తుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనట్టుగా విద్యా సంస్థల బంద్ జరుగుతున్నప్పుడు కూడా ముందస్తు అరెస్టులకు దిగడం, విద్యార్థి నాయకుల ఇళ్లల్లోకి వెళ్లి విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. అరెస్టు చేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష ఉన్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు రావలసిన విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబరు 77 రద్దు చేయాలని, జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేసి స్కూల్స్ మెర్జింగ్ ఆపాలని, జూనియర్, డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలు కేటాయించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు బంద్‌కి పిలుపునిస్తే ఆ సమస్యలను పట్టించుకోవడం మానేసి సమస్యలను అడిగిన నాయకులను ఇలా నిర్బంధించి ప్రశ్నించే గొంతును నొక్కడం అరచేయుని అడ్డుపెట్టి సూర్యునికి కాంతిని ఆపుతున్నామనుకునే అంత పనికి మాలిన చర్య అని విమర్శించారు. తక్షణమే అరెస్టు చేసిన జిల్లా నాయకులను విడుదల చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# రాష్ట్ర పోటీలకు పెదమేడపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు



మెంటాడ, ఆగస్టు 23 ప్రభాతవార్త : మండలంలోని పెదమేడపల్లి మోడల్ స్కూల్ మోడల్ విద్యార్థులు అథ్లెటిక్స్‌లో మరోసారి ప్రతిభను కనబరిచారు. గత నెల జూలై 31వ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్ళే జిల్లా జట్ల ఎంపికలో మొదటి, రెండోస్థానాలు సాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ జి.సుమంత్ తెలిపారు. విజయం సాదించటం పట్ల వ్యాయామ పాఠశాల ఉపాద్యాయుడు సి.హెచ్.రాజేష్‌కు, విద్యార్థులకు గ్రామస్తులు అబినందనలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా



గజపతినగరం, ఆగస్టు 23 ప్రభాతవార్త : పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా రంగ సమస్యలపై శాంతియుతంగా బంద్ చేస్తే విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తాతినాయుడు అన్నారు. ఆయన మంగళవారం ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ కు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి విద్యా సంస్థ, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని అన్నారు. అక్రమంగా అరెస్టులు చేయడం సమంజసం కాదని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సిఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి సైతం పిలుపునివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ మెంటాడ మండల కార్యదర్శి దిలీప్ , మండల నాయకులు రమేష్, గజపతినగరంలో తనను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారని ఆయన వివరించారు. బంద్ కార్యక్రమంలో గజపతినగరం మండల అధ్యక్షుడు, కార్యదర్శి వి.సాయి, భాను ప్రసాద్, గణేష్, లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

